ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ fb.com/vaartha


Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-10-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 256 పేజీలు: 12 వెల: 6.50

కమలా హ్యారిస్ ఆరోగ్యం భేష్
మాజీ మంత్రి, ఎన్సీపి నేత సిద్దిఖి హత్య
9లో

# కృత్రిమ కొరత సృష్టిస్తే కొరడా

## నిత్యావసర వస్తువులను నల్ల బజారులో విక్రయించేవారిపై కఠిన చర్యలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యవసర వస్తువుల కృతిమ కొరతను సృష్టించి, నల్లబజారులో వాటిని విక్రయించేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబుఆదేశించారు. పప్పులు, నూనెలు, ఉల్లి, టమోటా, కూరగాయల ధరలను నియంత్రించాలన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా సాధ్యమైనంత వరకు ప్రజలపై నిత్యావసరాల భారం పడకుండా చూడాలన్నారు.డిమాండ్, సప్లై మధ్య వ్యత్యాసానికిగల కారణాలనువిశ్లేషించి తగు చర్యలు చేపట్టాలని స్పష్టం చేసారు.నిత్యావసర వస్తువులు ధరల భారం ప్రజలపై పడకుండా పౌరసరఫరాల శాఖ తీసుకుంటున్న చర్యలపై చంద్రబాబు తన నివాస గృహంనుంచి అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో సహా వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ధరలు పెరిగిన తరువాత తగ్గించే ప్రయత్నం చేయడం, రాయితీలు ఇవ్వడం కంటే, మూడు శాఖలు నిరంతర పర్యవేక్షణ ద్వారా ధరలు పెరుగుదలను ముందుగానే గ్రహించి చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ విషయంలో పౌరసరఫరాలు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. నిత్యావసర వస్తువుల ధరల భారం తగ్గించేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను అధికారులు ముఖ్య మంత్రి చంద్రబాబుకు వివరించారు.ధరల నియంత్రణ, తాత్కాలికంగా,దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సిఎం చంద్రబాబు పలు సూచనలు అందజేసారు.ప్రస్తుతం రైతు బజార్లలో కౌంటర్ల ద్వారా చేపట్టిన అమ్మకాలపై సిఎం చంద్రబాబు సమీక్షించారు.రైతు బజార్లలో పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్, కందిపప్పు, టమాటా, ఉల్లిపాయల విక్రయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. వ్యాపారులు కూడా సహకరించేలా చూడాలి అధికారులు ఆదేశించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద ఎత్తున గిడ్డంగులను అందుబాటులోకి తేవడం ద్వారా రైతులకు, వినియోగదారులకు న్యాయం చేయవచ్చని సిఎం >>2

## నేటినుంచి 'పల్లె పండుగ'

### కంకిపాడు కార్యక్రమంలో పాల్గొననున్న డి. సిఎం పవన్



**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాపంగా ఈ నెల 14 పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహించాలని పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. రాష్ట్రంలోని 13,324 గ్రామాల్లో ఒకే సారి పల్లెపండుగ వారోత్సవాలు ప్రారంభించనున్నారు. కృష్ణా జిల్లా కంకిపాడులో నిర్వహించే వారోత్సవాల్లో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు.పల్లెపండుగలో భాగంగా దాదాపు రూ.4500కోట్లుతో 30వేల పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది.మొత్తం 3వేల కిలో మీటర్ల మేర సీసీరోడ్లు, 500కిలో మీటర్ల తారురోడ్డు, వ్యవసాయ కుంటలు, పశువులశాలలు,ఇంకుడు గుంతలు నిర్మాణంవంటి పనుల్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. ఇక రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. గ్రామాల్లో మంచిరోడ్లు,విద్యుత్తు సదుపాయాలు,ఆధునిక సాంకేతికత, అంతర్జాలం వంటి కీలక సదుపాయాలుంటాయన్నారు. ప్రతి గ్రామంలో పట్టణాలకు దీటైన సదుపాయాలుంటాయన్నారు. ఈ నెల 14వ తేదీ నుంచి రాష్ట్రంలోని పంచాయతీల్లో నిర్వహించే పల్లెపండుగ కార్యక్రమంపై కీలక సూచనలను చేశారు. కాగా ప్రతిగ్రామంలో అభివృద్ధి పనులు సత్వరమే మొదలుపెట్టాలని కూటమి పాలన మొదలుపెట్టాక పంచాయతీలకు నిధుల సమస్య లేకుండా చేశామని ఇప్పటికే పవన్ కల్యాణ్ స్పష్టం చేసిన విషయం విదితమే. పాలన మొదలైన తొలి వందరోజుల్లోనే 15వ ఆర్థికసంఘం నుంచి రూ.1987 కోట్లు, ఎన్ఆర్ఈజీఎస్. ద్వారా రూ.4500 కోట్లు నిధులు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించినందున నిధుల సమస్య >>2

# భారీ వర్షాలపై అప్రమత్తం

## హోంమంత్రి అనిత



ఆదివారం టెలికాన్ఫరెన్స్‌లో హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అన్ని స్థాయిల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం,ప్రకృతి విపత్తుల నియంత్రణశాఖ మంత్రి అనిత వంగలపూడి హెచ్చరించారు.ఆమె ఆదివారం పోలీసు,రెవెన్యూ, ప్రకృతి విపత్తుల అధికారులతో టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతున్న నేపథ్యంలో 14,15,16 తేదిల్లో విస్తారంగా వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. తుఫాను వల్ల ముప్పు వాటిల్లకుండా చర్యలుతీసుకోవాలని మంత్రి అనిత అధికారులను అలెర్ట్ చేసారు.పోలీసు వ్యవస్థ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు 24గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్‌లు ఏర్పాటు చేసి,అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. దక్షిణకోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లా ప్రాంతాలలో వర్షాలు కురవకున్నా గండ్లు పడే అవకాశాలు ఉన్న కాల్వలను గుర్తించి పర్యవేక్షించాలని >>2



## ఉద్యమకారుడు, విద్యావేత్త ప్రొ.జిఎన్ సాయిబాబా కన్నుమూత

### నేడు మృతదేహం ఆస్పత్రికి అప్పగింత

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 13 ప్రభాతవార్త :** ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్, ఉద్యమకారుడు, విద్యావేత్త, రచయిత >>10

## అత్త,కోడలిపై భర్తల ముందే గ్యాంగ్ రేప్

దసరా రోజున నల్లబొమ్మనపల్లిలో దారుణం
సిఎం, హోం మంత్రి సీరియస్
పోలీసుల అదుపులో నిందితులు

**హిందూపురం, అక్టోబరు 13 ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు మండలంలోని నల్లబొమ్మనపల్లిలో అత్తాకోడలిపై సామూహిక అత్యాచారం సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోంమంత్రి అనిత వెంటనే స్పందిస్తూ నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని రాయలసీమ రేంజ్ డిఐజి, ఎస్పిలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పి రత్న నేతృత్వంలో నాలుగు స్పెషల్ టీంలు రంగంలోకి దిగాయి. సంఘటనా స్థలంలో సిసి పుటేజి ఆధారంగా నేరం జరిగిన >>2








శనివారం దసరా సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన రావణ దహనం వేడుకల్లో బాణాలు వదులుతున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# కృత్రిమ కొరత సృష్టిస్తే కొరడా

>> చంద్రబాబు అన్నారు. ధరల నియంత్రణ విషయంలో ఊరట కల్పించేలా ప్రభుత్వం చర్యలు ఉంటేనే ప్రజలు హర్షిస్తారని, ఆ స్థాయిలో అధికారులు ప్రణాళికలు అమలు చేయాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశానికి అనుసరణగా జరిగిన మరో సమావేశంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 70లక్షల టన్నుల మెట్రిక్ సామర్థ్యం కలిగిన 108 ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ రీచ్‌ల ద్వారా 80,000 మెట్రిక్ టన్నులు రోజు వారికి సరఫరాకు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రస్తుతమైతే అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి రోజుకు 30వేల టన్నులు ఇసుక అందుబాటులో ఉందన్నారు.దీనిని మరో 50వేల టన్నులకు పెంచే దిశలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మెరుగైన ఇసుక బుకింగ్ సౌలభ్యానికి ఆన్‌లైన్ పోర్టల్‌తో పాటు రీచ్‌ల వద్ద నేరుగా రీచ్‌ల వద్ద నేరుగా బుకింగ్‌కు చేసేకునే అవకాశాలు కల్పించాలని అధికారులను కోరారు. తద్వారా ఆన్‌లైన్ పోర్టల్ నుంచి బుక్ చేసుకోలేని వారు నేరుగా ఇసుక రీచ్‌కు వెళ్లవచ్చునని ముఖ్యమంత్రి తెలిపారు.ఇసుక రీచ్‌లను డిస్ట్రిక్ లెవల్ శాండ్ కమిటీ ఎంపిక చేసిన ప్రైవేట్ ఏజెన్సీలు నిర్వహిస్తాని అధికారులు వివరించారు. ఈ ఏజెన్సీలను డిస్టిక్ లెవల్‌శాండ్ కమిటీ టెండర్ల ప్రక్రియ ద్వారా ఎంపిక చేస్తుందని అధికారులు తెలిపారు.

ర్యాంప్‌లఏర్పాటు రీచ్‌ల నిర్వహణ వీరు చూస్తారని సమావేశంలో అధికారులు సిఎం చంద్ర బాబుకు వివరించారు. ఇసుక రీచ్‌లోని ఇసుక స్టాక్ పాయింట్‌ను 24 గంటలు ఆపరేట్ చేయడా నికి వారిని అనుమతిస్తామని తద్వారా నిరంతర సరఫరాను కొనసాగించ వచ్చునన్నారు.అయితే రీచ్ పాయింట్ వద్ద ఇసుక సరఫరా రేటు డీఎల్ఎస్‌సీ నిర్ణయించడానికి ఉండాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఇసుకను అక్రమంగా తరలించి,బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు ఉండాలన్నారు.

# 17న రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రామాయణ ఇతిహాస రచయిత వాల్మీకి మహాశయుని జయంతిని ఈ నెల 17వ తేదిన రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది, వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 17నుంచి అన్ని జిల్లాల్లో అధికారికంగా వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టం చేసింది.అదే రోజున అనంతపురంలో రాష్ట్ర స్థాయి వాల్మీకి జయంతి వేడుకను నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమానికి సిఎం చంద్రబాబు. బిసి సంక్షేమ శాఖా మంత్రి సవిత హాజరయ్యే అవకాశం ఉంది.

# 'పల్లె పండుగ'

>> ఉత్పన్నం కాదన్నారు. అక్టోబర్ 14వ తేదీ నుంచి ప్రతిపంచాయతీలో అభివృద్ధి పనులను మొదలుపెట్టాలని అధికారులను గతంలోనే ఆదేశించారు. గ్రామ సభలలో ఆమోదించిన పనులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే పనుల ప్రారంభం గురించి ఈ సమావేశంలో చర్చించారు. 13326 పంచాయతీల్లోనూ ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారని, ఆ మేరకు చేపట్టే పనులు పని దినాల వివరాలను అధికారులు తెలిపారు.

ఇక ఈ నెల 14వ తేదీ నుంచి వారం రోజులపాటు పనుల ప్రారంభాన్ని ఒక పండగలా చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. 20వ తేదీ వరకూ పంచాయతీల్లో పనుల ప్రారంభానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేసారు. ఫార్మ్‌పాండ్లు, గోకులాలు ఏర్పాటుకు అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తం

>> ఆదేశించారు. ఏలూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి,పల్నాడు, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లు కూడా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు.పిడుగులు పడి,వాగులు పొంగే అవకాశమున్నప్రాంతాల్లో, గొర్రెల కాపరులు, మత్స్యకారులు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు.

రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, ఎస్టీఆర్ఎఫ్ శాఖలన్ని సమన్వయంతో ఎప్పటికప్పుడు ప్రాణ ఆస్తి నష్టాలు కలుగకుండా నియంత్రించే చర్యలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రాంగాన్ని విపత్తుల నిర్వహణ సంస్థ అత్యవసర సహాయక చర్యలు కోసం అప్రమత్తం చేసింది. కంట్రోల్ రూమ్‌లోని టోల్‌ఫ్రీ నంబర్లు 1070,112, 1800-425-0101ను సంప్రదించాలని సూచించింది.

హోంమంత్రి ఆదేశాలకు అనుగుణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. పొంగి పోర్లే వాగులు,కాలువలు, రోడ్లు, కల్వర్టులు, మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని హోంమంత్రి అనిత వెల్లడించారు.



పశ్చిమ బెంగాల్ లోని సుక్నా మిలటరీ స్టేషన్‌లో దసరా సందర్భంగా ఆయుధ పూజలో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# భర్తల ముందే గ్యాంగ్ రేప్

>> 24 గంటల్లోపే ఐదుగురు నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారి నగరానికి చెందిన కౌలుబజార్ నుండి కొన్ని నెలల క్రితం చిలమత్తూరు మండలంలో నిర్మాణంలో వున్న ఫ్యాక్టరీలో వాచ్‌మెన్‌గా పొట్టకూటి కోసం వలస వచ్చి చేరారు. ఈ నేపథ్యంలో హిందూపురం పట్టణానికి చెందిన నేర చరిత్ర కలిగిన దుండగులు, ముగ్గురు మైనర్లు ద్విచక్రవాహనాల్లో ఫ్యాక్టరీ ప్రాంతానికి వెళ్లి అత్తాకోడలిపై అత్యాచారానికి పాల్పడ్డారు. తండ్రి, కొడుకుని చితకబాది చంపుతామని ఇద్దరు వ్యక్తులు బెదిరిస్తుండగా నలుగురు నిందితులు అత్తాకోడలిపై అత్యాచారం జరిపారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పోలీసు ఉన్నతాధికారులకు ఫోన్లు చేసి నేరస్తులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆదేశాలిచ్చారు. సమాచారం అందుకున్న ఎస్‌పి రత్న హుటావుటిన సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఆరుగురు నిందితులు ఘటనలో పాల్గొనగా ఐదుగురు పోలీసుల అదుపులో వున్నారు. మరొక నిందితుని కోసం గాలిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. సోమవారం హిందూపురంలో జిల్లా ఎస్‌పి మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితులను అరెస్ట్ వివరాలు వెల్లడించనున్నట్లు తెలిసింది. కాగా టిడిపి, వైసిపి మధ్య గ్యాంగ్‌రేప్ ఘటన విమర్శలు, ప్రతి విమర్శలకు దారి తీసింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్‌డిఎ కూటమి హయాంలో ఆడవాళ్లకు రక్షణ లేదని గ్యాంగ్‌రేప్‌లు, హత్యలు పెచ్చరిల్లి పోయాయని జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షురాలు ఉషాశ్రీ, నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక వేణురెడ్డిలు విమర్శించారు. దీనికి కౌంటర్‌గా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వాకం వల్లే నేరాలు ఇప్పటికీ జరుగుతున్నాయని ఘాటుగా విమర్శించారు. కాగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించేందుకు వైఎస్సార్సీ నాయకులకు పోలీసులు ఎంట్రీ ఇవ్వలేదు. మంత్రి సవితమ్మ, ఎంపి పార్థసారధి, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్పలు మాత్రమే పరామర్శించారు. మహిళలైన తమకు బాధితుల పరామర్శకు ఎందుకు అనుమతి ఇవ్వడంలేదని వైఎస్సార్సీ అధ్యక్షురాలు ఉషశ్రీ, దీపిక వేణురెడ్డిలు డిఎస్‌పి మహేష్‌తో వాగ్వివాదానికి దిగారు. తదుపరి మీడియాతో మాట్లాడి వెళ్లిపోయారు.

# 16న కేబినెట్ భేటీ

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మంత్రిమండలి ఈ నెల 16న సమావేశం జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. వెలగపూడ రాష్ట్ర సచివాలయంలో 16వ తేదీ ఉదయం 11 గంటలకు కేబినెట్ భేటీ జరగనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు 14వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు కేబినెట్ చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలు సమర్పించాలని తెలియజేశారు. రతన్ టాటా మృతితో ఈ నెల 10వ తేదీన జరిగిన మంత్రిమండలి భేటీలో అజెండా వాయిదా పడింది. దీంతో కేబినెట్ నిర్వహణ తేదీని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మరో సారి ఖరారు చేశారు. ఈ భేటీలో చెత్తపన్ను రద్దు పీ-4 విధానం అమలు, ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ వంటి అంశాలపై చర్చించనున్నారు. అంతే కాకుండా స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు దేవాలయ పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులకు తప్పనిసరిగా చోటు కల్పించడం తదితర అంశాలపై క్యాబినెట్ చర్చించి ఆమోదం తెలపనున్నట్లుతెలుస్తోంది. అలానే రాజధాని అమరావతి నిర్మాణాలు, పోలవరం ప్రాజెక్టు పైనా క్యాబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 14-10-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
అశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
ఏకాదశి ఉ.6.42, ద్వాదశి రా.3.42
శతభిష రా.12.42
వర్జ్యం : ఉ.9.24-10.52
దు.మ.12.25-1.12
(2) మ.2.46-3.33
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. రుణబాధలు ఎక్కువై చికాకుపెడతాయి.

**మిథునం:** అనవసర వివాదాలు పోతాయి. శత్రువులు సమస్యలు సృష్టించినా అధిగమిస్తారు.

**కర్కాటకం:**సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకొంటారు.

**సింహం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. మంచికి వెళితే చెడు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

**కన్య :** బంధువుల నుండి ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలకు స్వల్పధనలాభం పొందుతారు.

**తుల :** కొన్ని అపవాదులు భరించాల్సి వుంటుంది. ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** శత్రువులు సైతం మిత్రులుగా మారుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఎదురైన ఆత్మస్థైర్యంతో అధిగమిస్తారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**మకరం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**కుంభం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**మీనం :** మాటకు విలువ పెరుగుతుంది. కొత్త విద్యలపట్ల ఆసక్తి చూపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 13/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 974410
2nd Prize Rs.7000/- 22044
3rd Prize Rs.3500/-
01199 11218 23087 25014 38674
49903 73820 85447 95384 97109
4th Prize Rs.200/-
0439 0578 1037 2578 2648
2714 3057 4031 4177 5542
5th Prize Rs.100/-
1463 1943 3913 5407 5571
6259 6826 7329 7811 9506
6th Prize Rs.50/-
0037 2724 4002 5732 7472 8917
0387 2838 4038 6168 7644 9038
0639 2916 4078 6263 7684 9371
0773 2929 4105 6271 7823 9402
0836 3079 4197 6331 7842 9428
1239 3111 4314 6446 7983 9456
1375 3116 4321 6517 8211 9480
1486 3289 4358 6537 8322 9501
1570 3373 4427 6611 8337 9588
1584 3467 4439 6616 8353 9608
1781 3476 4569 6664 8415 9653
1816 3500 4720 6689 8421 9677
2126 3528 4734 6842 8451 9743
2265 3606 4774 6844 8585 9802
2321 3816 4838 6946 8758 9986
2417 3906 5046 7203 8806
2469 3977 5426 7291 8902

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 770410
2nd Prize Rs.7000/- 22313
3rd Prize Rs.3500/-
16560 23016 30209 34759 36043
40444 46175 71211 91094 94788
4th Prize Rs.200/-
0359 3109 4240 4826 4867
5812 6003 7240 9348 9521
5th Prize Rs.100/-
0184 0747 1152 2645 3957
5379 5390 5573 6022 8648
6th Prize Rs.50/-
0134 2073 3598 5006 6543 8637
0152 2141 3642 5026 6967 8759
0586 2302 3649 5124 6971 8772
0673 2309 3657 5158 7051 8903
0905 2338 3722 5159 7243 9127
0990 2470 3772 5257 7297 9253
1035 2849 3782 5273 7367 9255
1341 2890 3856 5290 7524 9400
1371 3003 4224 5480 7821 9452
1494 3012 4289 5582 7843 9662
1546 3103 4358 5792 7896 9720
1570 3227 4360 6045 8080 9787
1644 3249 4520 6110 8154 9831
1841 3366 4536 6122 8204 9879
1892 3418 4854 6249 8296 9970
1929 3524 4858 6257 8321
2007 3573 4973 6323 8492

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 369389
2nd Prize Rs.7000/- 22171
3rd Prize Rs.3500/-
03455 24075 25920 37308 48350
48370 49120 81267 83891 90233
4th Prize Rs.200/-
0143 0185 2381 3297 4711
5761 6179 6243 7714 8372
5th Prize Rs.100/-
1989 2080 3151 4796 4930
6333 6787 7113 7886 9877
6th Prize Rs.50/-
0210 1483 2548 4837 6287 8056
0416 1524 2798 5118 6335 8078
0453 1569 2817 5256 6359 8292
0495 1570 2823 5258 6372 8438
0526 1717 2849 5332 6758 8526
0567 1867 2883 5340 6832 8607
0697 1877 3089 5401 6963 8719
0712 1895 3118 5416 7005 8780
0754 2009 3289 5577 7240 9160
0899 2024 3601 5689 7244 9194
1146 2041 3720 5794 7281 9293
1207 2048 3807 5800 7374 9397
1222 2103 4114 5845 7509 9511
1277 2246 4204 5847 7549 9578
1402 2311 4528 5984 7805 9811
1468 2523 4732 6022 7922
1478 2530 4799 6134 8054

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 236945
2nd Prize Rs.7000/- 34970
3rd Prize Rs.3500/-
02654 03489 20373 20801 29073
30180 54165 58357 68446 94113
4th Prize Rs.200/-
0256 0452 0466 1369 6181
8194 8214 8283 8652 9113
5th Prize Rs.100/-
0004 0348 0963 3783 4293
6100 8677 8773 9567 9923
6th Prize Rs.50/-
0014 1242 3052 5091 6911 8444
0094 1283 3168 5133 6950 8472
0152 1321 3181 5177 6982 8531
0153 1597 3321 5225 6994 8550
0189 1652 3367 5442 7029 8569
0273 1728 3481 5454 7118 8687
0286 1731 3553 5477 7252 8712
0292 1998 3581 5490 7253 8788
0334 2007 3701 5729 7294 9088
0391 2171 4041 5852 7355 9180
0410 2277 4220 6072 7774 9375
0488 2313 4275 6469 7894 9669
0726 2383 4623 6532 8138 9704
0841 2614 4748 6595 8142 9860
0998 2729 4788 6613 8318 9975
1067 2846 4826 6788 8395
1108 3014 5007 6826 8422

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 492583
2nd Prize Rs.7000/- 42867
3rd Prize Rs.3500/-
09700 19546 19853 20093 23601
63204 66384 68597 91895 98304
4th Prize Rs.200/-
0313 0799 0858 1318 1373
3354 3514 4767 6206 8217
5th Prize Rs.100/-
3451 4091 4146 4327 4566
5509 6294 7304 7759 8220
6th Prize Rs.50/-
0241 1742 3561 4872 6600 8361
0392 1796 3613 4930 6702 8673
0519 1802 3637 5075 6703 8842
0661 1806 3838 5117 6732 8889
0676 1868 3944 5375 6971 9008
0828 1960 3952 5390 7297 9012
0880 2110 3953 5505 7374 9017
0951 2159 3954 5694 7489 9293
0997 2222 3985 5795 7569 9299
1109 2236 4049 5913 7630 9467
1206 2554 4089 5952 7683 9547
1263 2838 4153 6016 7702 9721
1290 2953 4266 6030 7824 9724
1351 3038 4464 6051 8050 9746
1540 3159 4516 6386 8313 9982
1593 3337 4705 6463 8323
1599 3375 4756 6577 8340

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 165299
2nd Prize Rs.7000/- 45508
3rd Prize Rs.3500/-
16500 37783 39121 46527 65042
67549 75843 76311 80190 93854
4th Prize Rs.200/-
1196 1889 2808 3426 4247
6720 8069 8597 9907 9943
5th Prize Rs.100/-
0242 0944 1878 2662 3952
4344 4762 8491 9007 9862
6th Prize Rs.50/-
0126 2341 3529 5289 7185 8979
0172 2346 3536 5864 7245 8994
0235 2417 3790 5917 7274 8997
0371 2458 3947 5998 7322 9109
0435 2545 4124 6147 7365 9166
0544 2606 4145 6275 7428 9205
0789 2678 4246 6295 7512 9266
0841 2682 4457 6366 7768 9610
0967 2780 4471 6394 7865 9669
0989 2794 4472 6426 7933 9754
1148 2813 4524 6448 7963 9768
1278 2855 4551 6492 8081 9871
1323 2998 4592 6562 8083 9926
1363 3242 4673 6593 8256 9939
1378 3364 4715 6719 8663 9952
1398 3376 5206 7076 8747
1812 3450 5242 7114 8908

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 556266
2nd Prize Rs.7000/- 92054
3rd Prize Rs.3500/-
05936 27303 34044 37741 44275
47539 70130 81493 92558 94760
4th Prize Rs.200/-
1347 3389 3929 5420 6188
7185 8214 8872 9583 9825
5th Prize Rs.100/-
0716 1088 3467 5318 6916
7450 7753 8480 9308 9360
6th Prize Rs.50/-
0099 1392 3141 5671 7397 8628
0110 1411 3397 5820 7518 8780
0166 1446 3442 5985 7572 8799
0639 1469 3901 6043 7586 9175
0671 1645 3934 6096 7907 9220
0687 1949 4418 6177 7993 9251
0843 2004 4455 6315 8097 9333
0844 2028 4477 6339 8137 9351
0905 2085 4729 6438 8215 9523
0996 2445 4830 6459 8223 9644
1000 2539 4999 6485 8249 9682
1024 2566 5086 6629 8309 9858
1028 2623 5256 6764 8401 9915
1054 2718 5294 6796 8463 9928
1089 2861 5565 6800 8559 9946
1103 2879 5575 7193 8576
1229 2886 5644 7320 8589

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 945612
2nd Prize Rs.7000/- 13459
3rd Prize Rs.3500/-
05773 23415 58088 62745 65163
72298 74925 84308 90810 95452
4th Prize Rs.200/-
0587 0991 2185 3609 3664
5146 5236 5988 7392 9487
5th Prize Rs.100/-
0094 0164 1499 2339 5257
5614 6108 8336 9261 9970
6th Prize Rs.50/-
0016 1728 3465 5456 6617 8089
0082 1821 3640 5457 6671 8249
0199 1823 3690 5469 6789 8380
0462 1916 3781 5898 6870 8544
0659 2021 3831 5931 6933 8737
0813 2053 3836 5986 6972 8894
0901 2069 3925 6022 7241 8983
0929 2196 3959 6089 7467 9004
0995 2353 4745 6134 7496 9156
1028 2468 4853 6193 7515 9211
1117 2491 4939 6197 7614 9297
1209 2616 4941 6201 7708 9422
1296 2673 5133 6328 7713 9631
1300 2797 5164 6346 7733 9731
1341 2904 5334 6354 7854 9738
1578 3046 5353 6401 7871
1724 3066 5354 6545 7916

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 825430
2nd Prize Rs.7000/- 36099
3rd Prize Rs.3500/-
09879 21951 30964 31711 53525
63101 66520 70140 70725 71697
4th Prize Rs.200/-
0544 1279 1873 2022 2266
3156 3334 4730 6964 8965
5th Prize Rs.100/-
0264 1250 1446 4816 6494
6888 7119 7858 8041 9197
6th Prize Rs.50/-
0333 1938 3915 5037 6666 8368
0488 2090 3972 5307 6789 8379
0497 2177 4099 5320 6823 8400
0648 2294 4204 5463 6917 8902
0756 2459 4321 5528 6929 8923
0787 2485 4358 5585 7063 9162
0957 2563 4409 5614 7113 9224
1028 2578 4417 5668 7182 9233
1056 2583 4478 5709 7375 9349
1071 2951 4482 5751 7387 9353
1299 2972 4661 5988 7581 9637
1431 3096 4701 6032 7624 9689
1510 3339 4750 6282 7668 9785
1520 3344 4752 6368 7669 9929
1616 3529 4757 6382 8070 9976
1653 3540 4848 6553 8120
1796 3660 4907 6611 8262

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 356427
2nd Prize Rs.7000/- 85443
3rd Prize Rs.3500/-
00434 04441 23292 25824 34114
40309 48395 59601 76824 92446
4th Prize Rs.200/-
0560 2994 3126 4089 4197
5794 7727 7999 9007 9680
5th Prize Rs.100/-
0677 1154 1298 2950 5911
6597 7058 7370 9385 9908
6th Prize Rs.50/-
0033 2202 3912 5384 7109 8572
0085 2218 4150 5450 7321 8623
0118 2253 4177 5465 7490 8892
0152 2545 4195 5766 7515 9017
0180 2634 4250 5888 7601 9100
0264 2683 4368 5938 7664 9178
0410 2729 4468 6220 7723 9182
0562 2787 4541 6222 7777 9226
0570 3131 4770 6323 7791 9366
0885 3272 4790 6340 7836 9480
0956 3288 4816 6413 8015 9532
1093 3329 4924 6462 8219 9590
1270 3433 5024 6623 8322 9715
1400 3529 5151 6747 8402 9736
1840 3672 5227 6952 8412 9792
2112 3717 5335 7005 8480
2120 3778 5336 7108 8517

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 685145
2nd Prize Rs.7000/- 84370
3rd Prize Rs.3500/-
13645 24676 31330 43211 58054
61337 68723 72303 75573 94366
4th Prize Rs.200/-
0946 1752 4164 4693 4889
5654 5944 6599 7429 7665
5th Prize Rs.100/-
0519 1264 1643 2243 3741
3746 5599 6722 7592 8749
6th Prize Rs.50/-
0007 1192 3496 5575 7147 8381
0017 1313 3526 5822 7196 8547
0051 1524 3637 5862 7242 8896
0139 1535 3665 5998 7465 8898
0251 1566 3695 6235 7591 9011
0342 1808 3826 6296 7620 9032
0496 1831 4021 6361 7841 9088
0510 1867 4036 6442 7894 9162
0561 2040 4165 6459 7964 9281
0723 2221 4285 6511 8017 9337
0783 2308 4475 6536 8169 9346
0804 2320 5015 6581 8204 9450
0806 3095 5203 6597 8205 9629
0810 3305 5266 6709 8231 9691
0908 3340 5270 6757 8350 9751
1154 3400 5309 6898 8369
1157 3419 5338 7117 8375

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 795514
2nd Prize Rs.7000/- 79535
3rd Prize Rs.3500/-
16749 21321 35883 49704 64320
74135 88765 89233 93491 96435
4th Prize Rs.200/-
2109 3063 4352 4465 4511
6223 7348 8845 9496 9926
5th Prize Rs.100/-
0624 1034 3217 4309 5336
8216 8378 8730 9750 9879
6th Prize Rs.50/-
0082 1951 3672 5444 7490 8799
0114 2049 3677 5530 7512 8857
0219 2210 3850 5678 7520 8990
0342 2212 3853 5769 7665 9036
0490 2272 3918 5830 7732 9150
0508 2419 3935 5858 7759 9168
0524 2465 3958 5888 7911 9184
0635 2571 4012 5953 7946 9337
0967 2752 4016 6013 7986 9426
0975 2963 4132 6025 8068 9506
0996 3038 4278 6276 8357 9620
1090 3076 4429 6546 8360 9734
1451 3084 4786 6688 8422 9746
1613 3142 4994 7056 8429 9843
1750 3219 5068 7131 8471 9973
1835 3444 5131 7445 8509
1899 3532 5401 7474 8582

## THE GOVERNMENT OF BODOLAND
Results of 12/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 444255
2nd Prize Rs.7000/- 15318
3rd Prize Rs.3500/-
08118 15808 32599 35893 52567
56670 59418 83544 86704 97874
4th Prize Rs.200/-
0203 0639 1065 1353 4194
4978 5459 5636 5648 7599
5th Prize Rs.100/-
1247 1787 2390 2404 4432
4964 5383 5626 8293 9924
6th Prize Rs.50/-
0078 1243 2633 5103 6709 8356
0152 1431 2827 5106 6861 8447
0245 1495 2873 5164 6882 8760
0280 1570 3074 5214 6951 8808
0323 1577 3283 5224 7003 8848
0441 1621 3384 5317 7653 8902
0463 1654 3471 5343 7714 9146
0534 1760 3568 5425 7725 9305
0599 1959 3628 5463 7742 9319
0615 2008 3975 5528 7837 9473
0760 2036 4035 5555 7864 9607
0855 2038 4292 5643 7868 9662
0915 2424 4335 5916 7952 9719
1000 2426 4352 5969 8017 9729
1066 2439 4413 6149 8139 9791
1099 2507 4703 6415 8297
1196 2620 4749 6559 8317

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 054563
2nd Prize Rs.7000/- 78859
3rd Prize Rs.3500/-
07792 29573 32541 52113 53524
71048 72833 87312 87675 99412
4th Prize Rs.200/-
0075 1028 2258 5884 5998
6950 7640 7998 8160 8966
5th Prize Rs.100/-
0386 0979 3593 3648 6493
6948 7381 7590 8118 8978
6th Prize Rs.50/-
0214 1672 2840 4888 6735 8560
0228 1856 3032 5023 6780 8771
0273 1904 3074 5088 6880 8846
0282 1905 3183 5197 6900 8855
0389 1906 3250 5274 7046 8862
0517 1976 3291 5573 7228 8927
0606 1984 3408 5625 7229 8933
0653 2143 3419 5644 7299 9034
0723 2152 3514 5771 7342 9038
0749 2177 3715 6117 7423 9116
0851 2283 3752 6217 7553 9124
1008 2433 3753 6256 7696 9259
1030 2443 3815 6285 7774 9285
1160 2522 3922 6553 8026 9319
1433 2546 3983 6557 8111 9598
1480 2745 4428 6663 8485
1625 2749 4837 6714 8534

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 062192
2nd Prize Rs.7000/- 16174
3rd Prize Rs.3500/-
03596 10134 19912 26341 52287
54853 75307 88770 95605 96439
4th Prize Rs.200/-
0454 1340 2345 2707 3237
4004 4659 5316 5496 6871
5th Prize Rs.100/-
0864 1982 2399 2477 2757
3806 4061 6318 7680 9212
6th Prize Rs.50/-
0046 1449 3276 4693 6535 8306
0293 1504 3289 4695 6828 8454
0400 1554 3308 4953 6992 8532
0402 1714 3315 5272 7028 8622
0555 1806 3400 5317 7160 8667
0634 2005 3475 5395 7255 8744
0640 2144 3511 5508 7275 8775
0649 2467 3797 5697 7280 9132
0780 2513 3830 5708 7396 9194
0833 2539 3891 5812 7455 9319
0835 2703 3929 5842 7594 9404
1173 2764 3989 6045 7610 9451
1316 2811 4108 6051 7819 9620
1331 2842 4157 6061 7961 9847
1358 3068 4226 6070 7987 9941
1399 3233 4486 6156 8185
1424 3275 4675 6172 8264

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 193683
2nd Prize Rs.7000/- 61655
3rd Prize Rs.3500/-
01515 22081 24382 26300 37801
44183 54521 58581 88623 89850
4th Prize Rs.200/-
2918 3481 3766 3955 4775
4872 5270 6430 7290 9163
5th Prize Rs.100/-
1238 1890 2149 2160 2699
3711 4053 5822 6917 9859
6th Prize Rs.50/-
0111 2129 3854 4853 6183 8702
0154 2134 3925 4909 6361 8808
0167 2333 4039 5091 6519 8817
0572 2404 4055 5113 6663 8836
0705 2934 4132 5137 6764 8855
0824 2953 4142 5166 6783 9027
1164 3191 4171 5399 7125 9146
1241 3263 4174 5425 7181 9169
1265 3274 4330 5437 7309 9170
1295 3388 4427 5445 7460 9208
1360 3415 4487 5607 7486 9398
1407 3418 4524 5649 7559 9441
1615 3476 4572 5874 7709 9644
1690 3480 4700 5907 7883 9748
1758 3552 4739 6087 8056 9974
1989 3672 4749 6099 8152
2042 3797 4768 6152 8690

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 487994
2nd Prize Rs.7000/- 46705
3rd Prize Rs.3500/-
05224 17906 26201 41669 44894
45049 55234 55800 91401 97736
4th Prize Rs.200/-
0139 0490 1231 1624 3094
3715 4423 8603 8765 9252
5th Prize Rs.100/-
2095 3152 3577 5576 6446
6514 6541 7370 9948 9956
6th Prize Rs.50/-
0318 1448 3686 5385 6542 8081
0406 1593 3718 5440 6578 8140
0428 1605 3833 5466 6698 8272
0501 1772 3923 5481 6712 8405
0511 1787 4102 5483 6863 8538
0736 1831 4113 5508 6905 8562
0759 1888 4314 5613 7057 8772
0760 1928 4325 5924 7102 8808
0813 1957 4575 5944 7287 8846
0999 2071 4720 6039 7374 8854
1083 2123 4809 6040 7523 9418
1113 2274 4820 6119 7743 9451
1180 2342 4867 6131 7818 9843
1240 2592 5026 6247 7958 9920
1315 2642 5153 6267 7961 9981
1329 2720 5239 6463 7970
1368 2878 5301 6539 8080

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 386699
2nd Prize Rs.7000/- 04562
3rd Prize Rs.3500/-
17502 17677 26364 29377 31599
45465 58403 58535 70665 70702
4th Prize Rs.200/-
0102 0835 2467 4192 4754
5125 6669 8733 8966 9976
5th Prize Rs.100/-
0775 1113 3420 4174 5665
6694 7791 7966 8842 8922
6th Prize Rs.50/-
0009 1465 2886 4188 6054 7894
0204 1531 2960 4528 6086 7971
0207 1688 3001 4720 6555 8098
0208 1712 3019 4722 6621 8299
0284 1855 3074 4734 6641 8617
0304 1857 3088 4881 6646 8681
0308 1858 3198 4938 6727 9019
0346 1873 3219 5120 6817 9025
0414 2014 3351 5378 6878 9082
0500 2070 3381 5451 6884 9143
0792 2290 3441 5504 6927 9372
1009 2399 3569 5572 6952 9456
1210 2403 3656 5605 7035 9711
1224 2409 3795 5672 7171 9896
1229 2434 3873 5746 7299 9936
1297 2468 4147 5825 7334
1337 2815 4173 6026 7802

THE GOVERNMENT OF BODOLAND
Results of 12/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 957258
2nd Prize Rs.7000/- 60585
3rd Prize Rs.3500/-
12135 22472 28448 38200 56726
58015 59780 61505 65619 66300
4th Prize Rs.200/-
0135 1602 1751 3198 3369
4240 5560 6631 7172 8180
5th Prize Rs.100/-
0116 0375 0765 2584 3543
5769 6728 8395 8876 9723
6th Prize Rs.50/-
0097 1972 3494 4537 6435 8292
0105 2152 3500 4581 6439 8457
0265 2196 3559 4664 6565 8663
0269 2241 3597 4723 6569 8761
0704 2293 3739 4841 6585 8888
0930 2312 3799 4875 6610 8918
0996 2402 3832 5088 7224 8924
1052 2498 3873 5098 7253 8936
1084 2553 3888 5187 7369 9015
1115 2580 3951 5302 7399 9430
1125 2618 4075 5309 7575 9559
1200 2623 4157 5687 7620 9569
1381 2750 4232 5712 7713 9606
1424 2821 4323 6123 7726 9715
1498 2848 4365 6195 8084 9962
1527 2910 4379 6234 8154
1553 3281 4535 6257 8234

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 138152
2nd Prize Rs.7000/- 12110
3rd Prize Rs.3500/-
06627 29429 31350 43291 53851
77475 79749 91460 94649 97317
4th Prize Rs.200/-
1255 1698 3943 4248 4925
5798 6237 6756 6810 9260
5th Prize Rs.100/-
1139 1580 1784 3711 3801
5795 6470 8620 8868 8883
6th Prize Rs.50/-
0108 1887 4184 5157 6586 8231
0168 1890 4226 5185 6635 8358
0196 1893 4234 5187 6683 8803
0247 2011 4295 5228 6691 9016
0355 2016 4338 5247 6941 9083
0429 2150 4416 5259 7083 9214
0798 2289 4527 5350 7094 9281
0981 2898 4667 5541 7149 9316
1028 2936 4767 5620 7303 9383
1082 2943 4771 5648 7407 9395
1097 3452 4820 5736 7701 9448
1273 3475 4890 5889 7815 9521
1500 3493 4928 5924 7863 9762
1560 3568 4942 5953 8062 9869
1561 3699 4996 6070 8171 9952
1640 3848 5075 6272 8181
1754 3945 5100 6486 8183

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 277749
2nd Prize Rs.7000/- 91266
3rd Prize Rs.3500/-
10319 22425 36161 38602 47346
47844 60547 68928 83075 98476
4th Prize Rs.200/-
1317 1708 2088 4269 6925
6970 7958 8107 9108 9399
5th Prize Rs.100/-
0715 1425 1872 2525 2783
3065 7754 8021 8551 9280
6th Prize Rs.50/-
0285 2680 4541 5862 7444 9003
0388 2827 4567 6130 7519 9009
0434 3091 4626 6142 7588 9053
0459 3117 4641 6342 7732 9135
0851 3322 4906 6405 7786 9142
1090 3400 4972 6519 7788 9150
1228 3461 5019 6677 7857 9225
1257 3488 5028 6702 7897 9334
1681 3674 5142 6752 7927 9414
1698 3893 5211 6764 8161 9442
1703 4000 5294 6791 8189 9535
1798 4110 5357 6868 8347 9552
1891 4408 5437 6903 8356 9660
2231 4424 5614 7004 8404 9702
2283 4433 5741 7298 8635 9779
2426 4449 5745 7373 8731
2533 4481 5787 7420 8957

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 743312
2nd Prize Rs.7000/- 76841
3rd Prize Rs.3500/-
03457 11853 26641 30168 42447
44179 65230 69183 71719 75996
4th Prize Rs.200/-
0288 0659 0712 4288 4575
4989 7903 8528 8815 9975
5th Prize Rs.100/-
0389 0995 1633 2610 2755
4321 4578 8070 8493 9951
6th Prize Rs.50/-
0002 2276 4186 6214 7351 8428
0155 2365 4400 6220 7368 8434
0317 2498 4484 6226 7419 8572
0602 2705 4507 6376 7706 8600
0620 2784 4562 6474 7786 8607
0691 2899 4595 6514 7852 8663
0720 2925 4769 6593 7896 8711
1038 3040 4909 6783 8020 8852
1373 3146 5049 6845 8074 8883
1399 3438 5135 6920 8089 9008
1417 3550 5436 6934 8098 9020
1613 3622 5726 6957 8127 9113
1624 3923 5988 6966 8146 9153
1848 3976 6019 7029 8178 9471
1920 4012 6079 7119 8225 9541
1936 4092 6085 7307 8241
2268 4112 6095 7341 8273

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 527908
2nd Prize Rs.7000/- 83270
3rd Prize Rs.3500/-
13527 24474 39505 47619 51937
66885 69621 75634 89064 96310
4th Prize Rs.200/-
0218 1207 3373 4230 5013
5051 8824 9602 9784 9928
5th Prize Rs.100/-
0158 0432 1208 3231 5571
6252 7001 7250 8157 9506
6th Prize Rs.50/-
0061 1981 3302 4543 6563 8500
0181 2068 3319 4909 6570 8613
0199 2362 3433 5010 6616 8717
0208 2489 3462 5114 6686 8785
0651 2496 3632 5141 6920 8806
0696 2551 3909 5250 7196 8887
0734 2557 4074 5263 7246 9152
0849 2813 4137 5267 7253 9412
0934 2870 4150 5523 7388 9453
0937 2889 4229 5533 7478 9487
0976 2918 4334 5713 7625 9544
1082 2927 4335 5789 8144 9601
1180 2941 4412 5874 8165 9642
1231 2959 4427 5919 8182 9938
1417 3013 4433 6043 8353 9974
1435 3056 4503 6482 8403
1715 3169 4536 6498 8474

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 494376
2nd Prize Rs.7000/- 34343
3rd Prize Rs.3500/-
12663 24679 39652 44044 53203
61149 74591 81246 85639 94699
4th Prize Rs.200/-
0382 0446 2207 2666 3324
3613 4545 6350 6499 8248
5th Prize Rs.100/-
1778 4753 4755 4777 6327
7339 8182 8332 8564 9925
6th Prize Rs.50/-
0135 1471 4033 5991 7468 8297
0206 1690 4127 6013 7503 8466
0442 1848 4214 6077 7559 8543
0469 1911 4246 6387 7591 8551
0472 2235 4304 6504 7683 8567
0513 2338 4333 6558 7736 8612
0564 2570 4615 6670 7752 8968
0566 2764 4739 6870 7826 8969
0597 3015 4766 6915 7863 9313
0748 3137 4903 7149 7864 9395
1067 3218 4974 7196 7908 9576
1190 3391 5308 7210 7946 9687
1294 3470 5470 7221 8004 9699
1364 3641 5622 7235 8016 9899
1452 3656 5632 7384 8036 9998
1458 3753 5702 7419 8062
1469 3878 5959 7425 8146

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం



## సామాన్య భక్తులకు పెద్ద పీట

## సౌకర్యవంతంగా శ్రీవారి మూలమూర్తి, వాహన సేవల దర్శనం

## దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తుల సంతృప్తి

## టిటిడి ఇఒ జె. శ్యామలరావు

**తిరుమల, అక్టోబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో సేవలందించినట్లు టిటిడి ఈవో జె.శ్యామల రావు చెప్పారు. టిటిడి సిబ్బంది సంయమనంతో ప్రణాళిక బద్ధంగా, సీనియర్ అధికారులు పర్యవేక్షణలో సేవలందించారని తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి ఏర్పాటు చేసిన సౌకర్యంపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం ఈవో, అదనపు ఈవో సిహెచ్ వెంచయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో అక్టోబర్ 4 నుండి 11వ తేదీ వరకు శ్రీ వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 4వ తేదిన శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అక్టోబర్ 5వ తేది పాంచజన్యం విశ్రాంతి భవనం వెనుక వైపున రూ. 13.45 కోట్లతో నూతనంగా నిర్మించిన వకుళమాత వంటశాలను ప్రారంభించారు. ఆరు లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 15 లక్షల మంది భక్తులు శ్రీవారి వాహన సేవలు వీక్షించారన్నారు. గరుడ సేవలో 82043 మంది దర్శించుకున్నారు. గరుడసేవలో దాదాపు 3.5లక్షల మంది భక్తులు పాల్గొన్నారు. ఏడు లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ విక్రయించిన మొత్తం లడ్డూలు 30 లక్షలు, హుండీ కానుకలు 26 కోట్ల రూపాయిలు, తలనీలాలు సమర్పించుకున్న భక్తుల సంఖ్య 2.6 లక్షల మంది, భక్తులకు 32713 గదులు కేటాయించామన్నారు. బ్రహ్మోత్సవాల్లో 475 లక్షల గ్యాలన్ల నీటి వినియోగం చేసామన్నారు. కల్యాణవేదిక వద్ద వివిధ విభాగాల ద్వారా ఏర్పాటు చేసిన ఫల పుష్ప ప్రదర్శన నాడు నేడు కాన్సెప్ట్‌తో ఫోటో ఎగ్జిబీషన్, అటవీ, శిల్ప కళాశాలలచే ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లు భక్తుల ప్రశంసలు అందుకున్నాయి. తిరుమలలో పలు ప్రాంతాల్లో దేవతామూర్తులు విద్యుత్ కటౌట్లతో పాటు 32 పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేసామన్నారు. ఇందులో నాలుగు మాడ వీధులలో 23, ప్రధాన కూడళ్ళలో 9 ప్రత్యేకంగా తిరుపతిలో 7 డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశామన్నారు. బ్రహ్మోత్సవాల 8 రోజుల్లో 26 లక్షల భోజనాలు, అల్పాహారం అందించడమైందన్నారు. గరుడసేవ రోజు 8.71 లక్షల మందికి అన్నప్రసాదాలు, అల్పాహారం, 3.47 లక్షల మందికి టి, కాఫి, పాలు, బాదం పాలు, 4 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 4 లక్షల తాగునీరు బాటిళ్ళు, స్నాక్స్‌గా సున్నుండలు, బిస్కెట్లు అందించారు. సుమారు 45 మంది డాక్టర్లు, 60 మంది పారామెడికల్ సిబ్బందిని, 13 అంబులెన్సులు వినియోగించడమైంది. 68 వేల మందికి పైగా భక్తులు వైద్య సేవలు నిర్వహించారు. తిరుమలలో మెరుగైన పారిశుద్ధ్యం కోసం 1365 మంది సిబ్బంది గరుడ సేవ రోజు అదనంగా 600 మంది సిబ్బంది ఏర్పాటు చేసామన్నారు. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 18 రాష్ట్రాల నుండి వచ్చిన 261 కళాబృందాల్లో 6884 మంది కళాకారులు కళారూపాలను ప్రదర్శించారు. వాహన సేవలతో పాటు తిరుమల తిరుపతిలో ప్రదర్శించిన కళాకృతులు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు ఎంతో సంతోషించారు. శ్రీవారి ఆలయంతో పాటు పలు కూడళ్ళు, అతిథి గృహాల వద్ద శోభాయమానంగా పుష్పాల అలంకరణలు, పుష్ప ప్రదర్శన నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో 40 టన్నులు పుష్పాలు, 3.50 లక్షల కట్ ప్లవర్స్, 80 వేల సీజనల్ ప్లవర్స్ వినియోగించారు. రాంభగీచా 2లో మీడియా సెంటర్, కల్యాణ వేదిక వద్ద నాడు - నేడు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. దాదాపు 7 రాష్ట్రాల నుండి విచ్చేసిన 4 వేల మంది శ్రీవారి సేవకులతో భక్తులకు సేవలు నిర్వహించారు. గతంలో ఉన్న 5 సమాచార కేంద్రాలతో పాటు తిరుమలలో మరో 5 సమాచార కేంద్రాలు, తిరుపతిలో 2 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా భక్తులకు విరివిగా సమాచారం ఇచ్చేందుకు శ్రీవారి సేవకుల సహకారంతో దాదాపు 11 ప్రాంతాలలో మే ఐ హెల్ప్ యు కౌంటర్లను నిర్వహించామన్నారు. టిటిడి కాల్ సెంటర్, కమాండ్ కంట్రోల్ సెంటర్, సమాచార కేంద్రాలు, మీడియా, శ్రీవారి సేవకుల ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించామన్నారు. తిరుమలలో భక్తులను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ఉచితంగా రవాణా చేసేందుకు 14 ధర్మ రథాలను ఏర్పాటు చేశామన్నారు. 9.53 లక్షల మంది ఎపిఎస్ఆర్‌టిసి ద్వారా తిరుమలకు రాకపోకలు సాగించారన్నారు. గరుడు సేవలో ఆర్‌టిసి బస్సులు తిరుపతి నుంచి తిరుమలకు 2764 ట్రిప్పుల్లో 97402 మంది భక్తులను చేరవేశాయి. తిరుమల నుంచి తిరుపతికి 2711 ట్రిప్పుల్లో 89181 మంది భక్తులను చేరవేశాయి. బ్రహ్మో త్సవాలను విజయవంతం చేయడంలో పాలుపంచుకున్న అర్చక స్వాములు, అధికారులు, సిబ్బంది, కళాకారులు, శ్రీవారి సేవకులు, ఎన్‌సిసి విద్యార్థులకు అభినందనలు తెలియ జేస్తున్నానన్నారు. అలాగే బ్రహ్మోత్సవాల నిర్వ హణకు అన్ని విధాలా సహకరించిన జిల్లా యం త్రాంగం, పోలీసులు, ఆర్‌టిసి, ఇతర ప్రభుత్వ విభాగాలకు ధన్యవాదాలు తెలియజేసారు. బ్రహ్మోత్సవాల వైభవాన్ని భక్తులకు చేరువ చేసిన మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమల సమాచారం





## శ్రీ వారి సేవలో వసుంధర, జస్టిస్ జ్యోతిర్మయి

**తిరుమల, అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిని ఆదివారం ఉదయం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సినీ నటుడు, ఎంఎల్‌ఏ బాలకృష్ణ భార్య వసుందర, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి విఐపి బ్రేక్‌లో స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. టి టిడి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విదేశీ మద్యం బాటిళ్ల ధరలపై ప్రభుత్వం చట్ట సవరణ

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా రెండురోజుల్లో ప్రైవేటు మద్యం దుకాణాలు తెరుచుకోనున్నాయి. రాష్ట్రంలో మద్యం దుకాణాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ద్వారా సుమారు 17వేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. నూతనంగా ప్రైవేటు వైన్ షాపులు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో దేశంలో తయారయ్యే విదేశీ మద్యం బాటిళ్లకు సంబంధించి ఎమ్మార్పీ ధరలపై ఏపీ ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. ఈ మేరకు అదనపు ప్రివిలేజ్ ఫీజు విధిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. అదనపు ప్రివిలేజ్ ఫీజు కింద చిల్లర కాకుండా తదుపరి పది రూపాయలకు పెంచుతూ సవరణ చేశారు. దీంతో ఎమ్మార్పీ ధర రూ.150.50 లకు పైగా ఉంటే రూ.160 కి పెంచేలా అదనపు ప్రివిలేజ్ ఫీజు ఉండనుంది. రాష్ట్ర గవర్నర్ ఆమోదం మేరకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

## వరద విపత్తును ఎదుర్కోవడంలో స్టార్టప్ సంస్థలది కీలక పాత్ర: మంత్రి లోకేశ్



**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** అంకురాలతో సాంకేతికతను ఏకీకృతం చేసి వరద బాధి తులకు సహాయం చేసినట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. స్టార్టప్ ఆంధ్ర నినాదమే కాదు పరిపాలన విధానాన్ని మార్చే ప్రక్రియ అని తెలిపారు. ఇటీవల వచ్చిన వరద విపత్తును ఎదుర్కోవడంలో అంకుర సంస్థలు ఎంతో ఉపయోగపడ్డాయి. ఇదో నూతన అధ్యయనం. ఆయా సంస్థల సహాయంతో త్వరతగతిన బాధితుల గణన పరిహారం బదలీకి వీలు కలిగింది లోకేశ్ పేర్కొన్నారు.

## పండుగ పవిత్రతను కాపాడుకోవడం మనందరి బాధ్యత: సిఎం చంద్రబాబు



**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సంస్కృతి సంప్రదాయాల్లో పండగలు అంతర్భాగంగా ఉంటాయని వాటి పవిత్రత కాపాడుకోవడం మనందరి బాధ్యత అని సూచించారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల విజయవంతంపై చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన తితిదేకు అభినందనలు తెలిపారు. తిరుమలలో ఏటా 450 ఉత్సవాలు జరుగుతాయి. అన్నింటికంటే బ్రహోత్సవాలు ముఖ్య మైనయి. స్వామివారిని 6 లక్షల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారు. వాహన సేవలకు 15 లక్షల మంది భక్తులు హాజరయ్యారు. గతంలో 16 లక్షల మందికి అన్నప్రసాదాలు అందించారు. ఈ ఏడాది 26 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. పండుగ విశిష్టత, వైభవం ఉట్టిపడేలా అద్భుత ఏర్పాట్లు చేశారు. లైట్లతో పాటు ప్రత్యేక డిజిటల్ వ్యవస్థ ఏర్పాటు చేశారు అని చంద్రబాబు తెలిపారు.

## ఎపి పన్నుల చీఫ్ కమిషనర్‌గా బాబు

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్‌గా బాబు.ఎ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ అదనపు బాధ్యతల నుంచి ఎంకె మీనాను రిలీవ్ చేస్తూ ఆదేశాలిచ్చింది.

# తిరుపతి జిల్లాకు పొంచి ఉన్న తుఫాను ముప్పు

## కలెక్టర్ హెచ్చరికలు, వీడియో కాన్ఫరెన్సులు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 13 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలకు తుఫాను ప్రమాదం పొంచి ఉందని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ఇబ్బందుల్లేకుండా వ్యవహారిస్తామని ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరన్ వీడియో కాన్ఫరెన్సుల ద్వారా హెచ్చరించారు. మూడు రోజుల పాటు అధికారిక కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. డివిజన్, మండల స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను రద్దు చేస్తున్నట్లు వివరించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిందని ఇది నైరుతి బంగాళాఖాతంలో సోమవారానికి అల్పపీడనంగా ఏర్పడుతుందని హెచ్చరించిన నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాలతో కలెక్టర్ మండల మున్సిపల్ అధికారులను అప్రమత్తం చేసారు. ఈ నెల 14 నుంచి 17 వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతవరణ శాఖ హెచ్చరికలతో ఆదివారం సెలవు అయినా జిల్లా కలెక్టర్ రెవెన్యూ, మండల పరిషత్, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సులను నిర్వహించారు. ప్రతి మండలంలో అధికారులు, గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపు నిచ్చారు. దాంతో అధికారులు సిబ్బందికి విధులను కేటాయించారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొటానికి సిద్దంగా ఉండాలని హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేసి మానవ ప్రాణ,పశుప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కలెక్టర్ వర్చువల్ విధానంలో సమాశమయ్యారు.



ఆదివారం కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అధికారులు

**తూర్పు మండలాల్లో అప్రమత్తత అవసరం:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళూరుపేట, గూడూరు నియోజకవర్గాలు సముద్రానికి దగ్గరగా ఉండటంతో ఇక్కడ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు మునకకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మురుగునీటి కాలువల్లో సిల్టు తొలగించాలన్నారు. ఇక గ్రామ పంచాయతీలు కూడా పారిశుద్ధ్యం విషయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని అందులో 24గంటలూ అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండేటట్లు ఆయా అధికారులు ప్రణాళిక రూపొందించి విధులు కేటాయించి నిర్వహించేటట్లు చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కంట్రోల్‌రూంలకు సంబంధించిన ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఒక వేళ ఏదైనా ప్రాంతంలో ఇబ్బంది ఏర్పడితే లోతట్టు ప్రాంతాలు మునకకు గురయ్యే అవకాశం ఉంటే పునరావస కేంద్రాలను సిద్దం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా సిబ్బంది సెలవుల్లో ఉంటే వెంటనే రద్దు చేసి విధులకు హాజరగునట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమయంలో రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, మున్సిపల్ శాఖలు కీలకంగా పనిచేయాల్సి ఉందన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్లు, ఎస్‌హెచ్‌ఓలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఇక పెట్రోల్ బంకుల్లో స్టాకు పుష్కలంగా ఉంచుకోవాలని సూచించారు. గ్యాస్ డీలర్లు లబ్దిదారులకుఅ వసరమైనంత సిలిండర్లను సిద్దం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ మంచినీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో వర్షాల తరువాత జ్వరాలు, జలుబులు లేకుండా పారిశుద్ధ్యంకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని క్లోరినేషన్, బ్లీచింగ్ చేపట్టాలని సూచించారు.

# క్రీడాకారుల ద్వారానే ఆయా ప్రాంతాలకు గుర్తింపు

## కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**విజయనగరం, అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి :**



ఆదివారం విజ్జీ స్టేడియంలో క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

చిన్న చిన్న దేశాలు సైతం క్రీడల ద్వారా ప్రపంచంలో ఎంతో గుర్తింపు పొందాయని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. విజయనగరం ఉత్సవాల్లో భాగంగా స్థానిక విజ్జీ స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్తరాంధ్రా స్థాయి ఇన్విటేషన్ పోటీలను ఆయన ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ మాట్లాడుతూ మన దేశ పేరు ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసే శక్తి క్రీడాకారులకే ఉందన్నారు. క్రీడల ద్వారా మన ప్రాంతానికి, మన దేశానికి ఖ్యాతిని తీసుకురావడంతో పాటు క్రీడాకారులకు వ్యక్తిగత గుర్తింపు కూడా లభిస్తుందన్నారు. 40 ఏళ్ళ క్రితం ఎంతో ముందు చూపుతో విజ్జీ స్టేడియంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను వినియోగించుకుని క్రీడల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక వికాసం కలుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల పట్ల ప్రోత్సహించాలని మంత్రి సూచించారు.

రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విజ్జీ స్టేడియంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని క్రీడాకారులను కోరారు. క్రీడాకారులకు ప్రభుత్వ విధంగా అవసరమైన సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో 15 నుంచి ప్రజావేదిక కార్యక్రమం

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం టీడీపీ అధినేత నారా చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీప కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు వెల్లడించారు. ఈ మేరకు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 15 వ తేదీ నుంచి ప్రజావేదిక కార్యక్రమంలో మంత్రులు, పార్టీ నాయకులు పాల్గొంటారని వెల్లడించారు. పార్టీ శ్రేణులకు వారు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. 14వ తేదీన పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తారని ఈ నేపథ్యంలో ఆ రోజు ఎలాంటి గ్రీవెన్స్ ఉండదని స్పష్టం చేశారు. 15వ తేదీన మంత్రి కొల్లు రవీంద్ర టీడీపీ పార్లమెంట్ పార్టీ ప్రెసిడెంట్ గన్ని వీరాంజనేయులు, 16న ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహార్, 17న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యే శ్రీరామన రాజగోపాల్ తాతయ్య, 18న మంత్రి వంగలపూడి అనిత , టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, 19న రాష్ట్ర మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, 21న మంద్రి కొలుసు పార్థ సారథి, టీడీపీ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభా కర్ చౌదరి, 22న మంత్రి ఎస్.సవిత, టీడీపీ పార్లమెంటరీ పార్టీ ప్రెసిడెంట్ నెట్టెం రఘురాం, 23న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, 24న మంత్రి టీజీ భరత్ ఏపీటీడీసీ చైర్మన్క నూకసాని బాలాజీ, 25 న మంత్రి గొట్టిపాటి రవికుమార్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, 26న మంత్రి అనగాని సత్యప్రసాద్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, 28న మండ్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్ప శ్రీనివాస రెడ్డి, 29న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఏపీహెచ్‌సీ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, 30న మంత్రి నిమ్మల రామానాయుడు టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, 31న మంత్రి ఎన్ఎండి ఫరూక్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్ రావులు పాల్గొంటారు.

# ముగిసిన మంగళగిరి కబడ్డీలీగ్ -2024 పోటీలు





**మంగళగిరి,అక్టోబరు 13,ప్రభాత వార్త :** విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో జరుగుతున్న మంగళగిరి కబడ్డీ లీగ్ పోటీలు శనివారం రాత్రితో విజయవంతంగా ముగిసాయి. మంగళగిరి బిఎండబ్ల్యూ షోరూమ్ పక్కనగల మైదానంలో గత నాలుగురోజులుగా ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో నిర్వహించిన రాష్ట్రస్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలు ఆధ్యంతం ఉత ౦ూ౦ం ˈభరితంగా జరిగాయి. మొదటి రోజు నుంచి క్రీడాకారులు తమ ఆట తీరుతో, నైపుణ్యంతో క్రీడా ప్రేమికులను అలరించారు. ఉమ్మడి 13జిల్లాలనుండి 336మంది క్రీడా కారులు ఈ పోటీలకు హాజరయ్యారు. నాలు గోరోజు ముందుగా సెమీ ఫైనల్స్ నిర్వహించిన అనంతరం ఫైనల్స్ నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు లైట్లు తీసేసి సెల్ ఫోన్ లైట్లతో వీక్షకులు అభినందనలు తెలిపారు. పురుషుల విభాగం ఫైనల్ మా ్యచ్‌లో కృష్ణా జట్టుపై తూర్పు గోదావరి జట్టు 15-18తేడాతో గెల పొందింది. ద్వితీయ స్థానం కృష్ణ, తృతీయస్థానం గుంటూరు జట్లు కైవసం చేసుకున్నాయి. మహిళా విభాగం ఫైనల్ మా ్యచ్‌లో కృష్ణా జట్టుపై విజయనగరం జట్టు 8-31తేడాతో గెలుపొందింది. ద్వితీయ స్థానం కృష్ణా, తృతీయ స్థా నం చిత్తూరు జట్లు కైవసం చేసుకున్నాయి. మహిళా, పురుషుల విభాగంలో కృష్ణాజిల్లా ద్వితీయ స్థానం కైవశం చేసుకుంది. గెలుపొందిన విజేతలకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ట్రోఫీలు, నగదు బహుమతులు ప్రధానం చేశారు. మంత్రి లోకేష్ స్ఫూర్తితో కబడ్డీ పోటీలకు ఈవెంట్ స్పాన్సర్స్‌గా మురళీకృష్ణ యార్లగడ్డ వ్యవహరించారు. పురుషుల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన తూర్పు గోదావరి జట్టుకు నగదు బహుమతి కింద రూ.1లక్ష రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ సహకారంతో అందజేశారు. ద్వితీయ స్థానం సాధించిన కృష్ణ జట్టుకు రూ.75వేలు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య సహకారంతో అందజేయగా, తృతీ యస్థానం సాధించిన గుంటూరు జట్టుకు రూ.50వేల నగదు గద్దె శ్రీనివాసరావు జంపాల సుబ్బారావు సహకారంతో అందించారు. మంగళగిరిని క్రీడా హబ్‌గా చేయడంతోపాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించడమే మంత్రి లోకేష్ లక్ష్యమన్నారు. మంగళగిరిని దేశంలోనే అగ్రస్థానంలో ఉంచ డానికి మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నట్లు నం దం అబద్దయ్య, పోతినేని శ్రీను తదితరులు తెలిపారు.



నారీశక్తి విజయోత్సవంలో గిరిజన నృత్యం

# ఆధ్యాత్మిక శోభతో కృష్ణాతీరం

## ఆకట్టుకున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు

## భక్తి పారవశ్యంతో తిలకించిన ప్రజలు

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పున్నమి ఘాట్ బబ్బూరి గ్రౌండ్స్‌లో దసరా మహోత్సవాల సందర్భంగా నారీ శక్తి విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతోగానో ఆకట్టుకున్నాయి. నారీ శక్తి విజయోత్సవ ప్రాంగణం శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళా శక్తి ధ్వనించేలా ప్రాంగణమంతా సందడి నెలకొంది. కళాకారులు ప్రదర్శించిన వివిధ కళా రూపాలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అబ్బురపరచాయి. గిరిజన వేషధారణతో డప్పులతో ప్రదర్శించిన కొమ్ము నృత్యం మహిళలను ఆకర్షించింది. కొండల్లో కోనల్లో జీవించే గిరిజనలు చేసే నృత్యాలను కళాకారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించటం ప్రజలను ఆకట్టుకుంది.

వివిధ పండుగల్లో పోతురాజు వేషదారణతో ఎంతో భక్తి పారవ శ్యంతో ప్రదర్శించే పోతురాజుల విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 15 మంది బృం దం ప్రదర్శించిన పోతురాజుల విన్యాసాలను ప్రజలు ఆసాంతం తిలకించారు. 15 మంది జానపద కళాకారులు జానపదడప్పు నృత్యాన్ని ప్రదర్శించారు. వివిధ భంగిమల్లో నృత్యం చేస్తూ పిరమిడ్ ఆకారంగా చేస్తూ జానపద పాటలు, భక్తి పాటలు పాడుతూ ప్రజలను రంజింపచేశారు. జానపద డప్పు వాయిద్యం వాయిస్తూ ప్రజలను ఆహ్లాదపరచారు.

వీరు ప్రదర్శించే ప్రదర్శనలు కూడా చాలా అద్భు తంగా ఉన్నాయని ఇక్కడికి వచ్చిన మహిళలు తెలియజేశారు. మహిళలు ప్రదర్శించిన బోనాలు కూడా ఎంతోమందిని ఆకట్టుకున్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నారీ విజయోత్సవ కార్యక్రమానికి పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేశ్ ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్ర మంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, హోం మంత్రి వంగల పూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

**THE KUPPAM RURAL ELECTRIC CO - OP. SOCIETY Ltd., KUPPAM**
**CHITTOOR DIST, ANDHRA PRADESH PIN-517425**

**"e" Procurement -Tender 1st Recall Notice**

The KRECS Ltd., Kuppam, Chittoor Dist., A P intends to procure the Electrical Line materials, Transformers and Single phase meters **through "e" procurement.** The interested Bidders may visit and download the Bid Documents through **www.apeprocurement.gov.in from 15.10.2024, 23:00 Hrs.** For further details contact Ph.9440625616 & e-Mail: kuppamresco@yahoo.com

***Sd/- Project Engineer/Tech***

వార్త

జాతీయ ప్రగతి అంటే వ్యక్తుల శ్రమ, శక్తి, నిజాయితీ, జాతీయపతనం అంటే వ్యక్తుల సోమరితనం, స్వార్థం, దుర్గుణం.

-జార్జి బెర్నార్డ్ షా

# భారత్‌పై ట్రంప్ అక్కసు!

భారత్‌తో మాకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయని చెపుతూనే భారత్‌పై తరచూనోరుపారేసుకునే దేశాల నేతలు ఇటీవలి జాబితాలో పెరిగిపోతున్నారు. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌కు తోడూ గతంలో అండగా నిలిచి విముక్తి పోరాటంలో చేయూతన్చిన వారిపైనే ఇపుడు ఆదేశం కాలుదువ్వుతున్న సంగతి తెలిసిందే. ఇక చైనా సంగతి అందరికీ తెలిసిందే. అమెరికాను వ్యతిరేకించే దేశాలన్నీ భారత్‌ను ఒకవిధంగా చూసీచూడనట్లే వ్యవహరిస్తాయి. వ్యవహరిస్తున్నాయి కూడా అదేమంటే వాటిపై అమెరికా విదిస్తున్న ఆంక్షలు ఇందుకు ప్రధాన కారణంగాచెపుతారు. అయితే భారత్ మాత్రం ఎప్పుడూ తమదేశప్రయోజనాలే తమకు ముఖ్యం అంటూ ముందుకువెళుతోందది. ఆదిశగానే అటు ఐక్యరాజ్యసమితిలో అయినా మరెక్కడయినా ఇదే స్పష్టంచేస్తున్నది. యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌పట్ల అయినా పాలస్తీనా గాజా యుద్ధానికి సంబంధించి ఇజ్రాయెల్ పట్ల అయినా అదే వైఖరి అని చాటిచెప్పింది. అయినా కూడా భారత్‌పై నోరుపారేసుకోవడం ఇటీవలి కాలంలో మాల్దీవులు కూడా చేరి ఆ తర్వాత నాలుక్కరుచుకుని తప్పుతెలుసుకుంది. అన్నింటికంటే ఇపుడు దిగుమతులపై భారీ సుంకాలు వడ్డిస్తోందని భారత్‌పై ఇటీవలి కాలంలో అపవాదులు పెరిగిపోయాయి. వాటిలో అమెరికన్ అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి రిపబ్లికన్‌నేత మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ముందువరుసలో ఉన్నారు. అధ్యక్షుడుగా ఉన్న కాలంనుంచే ఆయన తమ ఉత్పత్తులపై అత్యధిక సుంకాలు వసూలుచేసే దేశాలపై తాము కూడా రెసిప్రోకల్ టాక్స్ విధిస్తామని ప్రకటించారు. సరిహద్దులోని మెక్సికో, అటు చైనా, ఇటు భారత్ మరికొన్ని దేశాలపై ఈ సుంకాలు అమలు చేసి చూపించారు. ఇపుడు అధ్యక్ష ఎన్నికల్లో తరచూ మితిమీరిన విశ్వాసంతో మాట్లాడుతున్న ట్రంప్ తాను అధికారంలోకి వస్తే భారత్‌పై రెసిప్రోకల్ ట్యాక్స్ మళ్లీ విధిస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో ట్రంప్ ఈ ప్రకటన చేయడానికి కారణాలు లేకపోలేదు. ఎన్నికల్లో తన ప్రత్యర్థిగా భారతీయ మూలాలున్న మహిళా నేత ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ పోటీకి నిలబడ టమే. ఇందుకోసమే ఆమెపై పైచేయి సాధించడానికి అన్ని రకాలుగా అస్త్రాలు ప్రయోగిస్తున్నారు. ఆఫ్రో ఏసియన్ మహిళగా కమలా హ్యారిస్‌కు ప్రవాస భారతీయుల్లో అత్యధిక పేరు ప్రతిష్టలున్నా. సుమారు 25లక్షలమందికి పైగా ఉన్న భారతీయుల ఓట్లు ఇపుడు అధ్యక్ష ఎన్నికల్లో కీలకం అవుతాయి. ఆదిశగానే ఇపుడు హ్యారిస్‌వైపు ప్రవాసులు వెళ్లినా అమెరికన్లు ఇతర విదేశీయులను తన వైపు తిప్పుకోడానికి ఈ విధానం అనుసరిస్తున్నట్లు ఎన్నికల పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో వాస్తవం లేకపోలేదు. అమెరికా ఉత్పత్తులపై భారత్ అన్ని దేశాలకంటే ఎక్కువ సుంకాలు వసూలు చేస్తోందని, చైనా అయితే 200శాతం దిగుమతి సుంకాలు వసూలు చేస్తోందని ఆరోపించారు. అమెరికాను మళ్లీ సుసంపన్న దేశంగా మారుస్తానని, ఇందుకోసం అవసరమైన అన్ని మార్గాలు విధిగా అనుసరించక తప్పదని ఆయన చెపుతున్నారు. అమెరికా ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో ఉందని, గట్టెక్కించేందుకు గ్రేట్ అమెరికాకూడా ఇలాంటి సుంకాలు వేస్తే తప్పేముంటుందని ఆయన చెపుతున్నారు. చైనా,భారత్‌లతోపాటు బ్రెజిల్ కూడా ఎక్కువ ఛార్జిలు వసూలుచేస్తోందని ఇది ఎంత మాత్రం సబబు కాదని ఆయన పేర్కొన్నారు. గతంలో హార్లే డేవిడ్‌సన్ ప్రతినిధులు తనవద్దకు వచ్చి ప్రత్యేకించి చెప్పారని, ఆదేశంలో యూనిట్ పెట్టండని చెప్పానని, అంతవరకూ సుంకాలను భారీగా వసూలు చేయవద్దని చెప్పాలని తనను కోరిన అంశాన్ని ఎన్నికల్లో తనకు ప్రచారాస్త్రంగా మలుచుకున్నారు. ప్రవాస భారతీయుల ఓట్లు సంగతి అటుంచితే అమెరికా ఫస్ట్, అమరికన్లుఫస్ట్ అన్న నినాదంతో మొదటిసారి ఎన్నికైన ట్రంప్ ఇపుడు మళ్లీ అదే నినాదంతో ముందుకువస్తున్నారు. ఇటీవల జరుగుతున్న సర్వేల్లో ఉక్రెయిన్, గాజా పాలస్తీనా యుద్ధాలను నిలువరించాలంటే కమలా కంటే ట్రంప్ బెటర్ అన్న అభిప్రాయాలు వ్యక్తం కావడంతో ట్రంప్ ఇక మరింత దూకుడుగా ముందుకు పోతున్నారు.ఆర్థికంగా అమెరికాను సంక్షోభంనుంచి బైట పడేసేందుకు ఒక్క సుంకాలు పెంచితే సరిపోతుందా? ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ఉన్న బిలియనీర్లనుంచి సంపదపన్ను వసూలుచేయ కూడదా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నా ట్రంప్ మాత్రం తన ప్రచారంలో ముందునుంచి భారత్‌పట్ల చులకనభావంతోనే వ్యవహరిస్తున్నట్లు ఆయన ప్రచారశైలి తెలియజేస్తోంది. గతంలో కూడా రష్యానుంచి ఆయుధాలను కొనుగోలుచేసే వారిపైనా ఆంక్షలు ఉంటాయని భారత్‌ను పరోక్షంగా హెచ్చరించిన సంగతి తెలిసిందే. చమురు, రక్షణరంగ ఆయుధ దిగుమతుల్లో భారత్‌కు రష్యా అతిపెద్ద భాగస్వామి అని ప్రపంచదేశాలన్నింటికీ తెలుసు. ట్రంప్ హెచ్చరికలనుసైతం పక్కనపెట్టి రష్యానుంచి అత్యాధునిక క్షిపణులను కొనుగోలు చేసింది. పైకి మాత్రం మోడీ తనకు మంచి స్నేహితుడని, మోడీతో తనకు ఎంతో సహకరించాడని చెపుతున్న ట్రంప్ ఆర్థిక అంశాలకు వచ్చేసరికి భారత్‌పైనా పన్నులు వేసేస్తామని చెప్పడం దేనికి సంకేతం? భారత్‌పై ఎలాంటిప్రభావం చూపిస్తుంది? ట్రంప్ వచ్చిన తర్వాత అమెరికా భారత్‌తో ఎలా ఉంటుంది? విధివిధానాలేమిటి అన్న ప్రశ్నలు ఇప్పటినుంచే గుప్పుమంటున్నాయి. ఎన్నికల పరంగా ట్రంప్ వచ్చినా రాకపోయినా డెమొక్రాట్లు, ఇటు ఎన్డీయేల మధ్య కొనసాగుతున్న సహకారమే అమెరికా పట్ల ఉంటుందన్నది నిర్వివాదాంశం. అమెరికాతో వ్యూహాత్మక సంబంధాలను మరింతగా పెంచుకోగలమని తరచూ భారత్ చెపుతూనే వచ్చింది. ఇపుడు ఎన్నికల ప్రసంగాల్లో ట్రంప్ భారత్‌పై కుహనాప్రేమను మాత్రమే కురిపిసున్నట్లు ఆయన ప్రసంగాలు స్పష్టం చేస్తున్నాయి. ఈదశలో రెండుదేశాలమధ్య సంబంధాలపై ఏవిధమైన ప్రభావం చూపిస్తుందన్నదే ఇపుడు మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది.

కష్టాలు అనేవి కలకాలం ఉండవు. క్లిష్టసమస్యలు వచ్చినప్పుడు స్థిరచిత్తులై నిలవండి.



గోల్డ్‌స్మిత్

చెడు మంత్రి వల్ల రాజు, చెడు సహవాసం వల్ల మంచి అలవాట్లు, చరిత్రహీనత వల్ల సంపదలు నాశనమవుతాయి.



ఇబ్సన్

# సర్దుబాటు చార్జీలు ప్రజలకు పెనుభారం!

**బొగ్గు కొనుగోలు చేయటానికి ప్రభుత్వ సంస్థలు అప్పులు చేస్తున్నాయి. అధిక ధరలకు కరెంట్ కొనుగోలు చేయటం, పెద్ద కంపెనీల నుంచి విద్యుత్ బకాయిలు వసూలు చేయలేకపోవటం, ప్రభుత్వ పెద్దల, నిరంకుశ అధికారుల అవినీతి విద్యుత్ సంస్థల నష్టాలకు, అప్పులకు కారణం. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. ప్రభుత్వాలు చేసిన అప్పులను తీర్చే బాధ్యత ప్రభుత్వాలే వహించాలి. అందుకు ప్రజలపై భారం వేయకూడదు. సబ్సిడీల బకాయిలను ప్రభుత్వం చెల్లించి, పెద్ద మొత్తంలో సంస్థలకు రావాల్సిన బకాయిలురాబట్టటం, కరెంట్ శౌర్యాన్ని, అధికారుల అవినీతిని అరికట్టటం, దిగుమతులను ఆపి, పూర్తిగా దేశీయ బొగ్గును వినియోగిస్తే విద్యుత్ సంస్థల అప్పులు తీర్చవచ్చు. ఇలాంటి విధానాలు చేపట్టకుండా, ప్రజలపై సర్దుబాటు చార్జీల భారం వేయటం ప్రజా వ్యతిరేకం.**

బొల్లిముంత సాంబశివరావు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ చార్జీలు భారీగా పెరగనున్నాయి. అందుకోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు, ఇంధనవిద్యుత్ కొనుగోలు ఖర్చు సర్దుబాటు చార్జీల (ట్రూ ఆఫ్ చార్జీలు) ప్రతిపాదనలను సిద్ధం చేశాయి. ఈ సర్దుబాటు భారం 8,113 కోట్లుగా ఉంది.2022-23 సంవత్సరంలో ఇంధన కొనుగోలు వ్యత్యాసాలను సరిదిద్దటం కోసమే ఈ సర్దుబాటు చార్జీల ప్రతిపాదనగా చంద్రబాబు ప్రభుత్వ 'డిస్కం' అంటున్నది. గృహ వినియోగదారులపై 2,191 కోట్లు, వాణిజ్య వినియోగదారులపై 669 కోట్లు, వ్యవసాయంపై 1,901 కోట్లు, పరిశ్రమలపై 547 కోట్లు, ఇతరులపై 55 కోట్లు ఈ సర్దుబాటు భారం పడుతుంది. రిటైల్ విద్యుత్ సరఫరాకు సంబంధించి డిస్కంల ద్వారా జరిగిన లావాదేవీల్లో వచ్చిన నష్టాల సర్దుబాటుకుగానూ ప్రజల నుండి అదనపు వసూళ్లకు ఈ ట్రూ ఆఫ్‌చార్జీలు తెచ్చారు. 2014-19మధ్య చంద్రబాబు పాలనలో జరిగిన విద్యుత్ నష్టాలను తీర్చటానికి వైసీపీ ప్రభుత్వపాలనలో ప్రజలనుంచి19,603 కోట్ల వసూలుకు డిస్కంలు అనుమతి కోరగా, ఏపీఈఆర్‌సీ 3,103కోట్లకు అనుమతించింది. ఇప్పుడు కూటమిప్రభుత్వం అదే విధంగా జగన్ పాలనలో జరిగిన నష్టాలను పూడ్చటానికి ట్రూ ఆఫ్‌చార్జీలు ప్రజల నుంచి వసూలు చేయనుంది. అందులో భాగమే జెన్‌కో విద్యుత్ చార్జీల పెంపుప్రతిపాదన. ఆంధ్రప్రదేశ్‌లోని విద్యుత్ సంస్థలు నష్టాలు,అప్పుల్లో కూరుకుపోయాయి.2014లో చంద్రబాబు ప్రభుత్వంఏర్పడే నాటికి డిస్కంల నికరనష్టం 4,315 కోట్లు కాగా, 2019లో టిడిపి ప్రభుత్వం దిగిపోయే నాటికి 20వేల కోట్లకు చేరుకున్నాయి. జెన్‌కో, ట్రాన్స్‌కో,డిస్కంల అప్పులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు, పంపిణీ సంస్థలు చెల్లించాల్సిన బకాయిలు మార్చి 2014నాటికి 29,551 కోట్లు కాగా, చంద్రబాబు దిగిపోయే నాటికి 86,215 కోట్లకు పెరిగాయి. చంద్రబాబు పాలనలో పెరిగిన అప్పు 56,663 కోట్లు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వ పాలనలో ఈ అప్పు 1,22,518 కోట్లకు చేరుకుంది.పెరిగిన అప్పు 36,303 కోట్లు. భారతదేశంలో బొగ్గుకు, థర్మల్ విద్యుత్ సంస్థలకు విడదీయరాని సంబంధం ఉంది.దేశంలో బొగ్గు గనులు అపారంగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి, వినియోగంలో చైనా తర్వాత భారతదేశం రెండవ స్థానంలో ఉంది. దేశంలో ఇంధన ఉత్పత్తిలో బొగ్గు వాటా 70 శాతం పైగా ఉంది. 1973లో బొగ్గు గనులను జాతీయం చేశారు. అప్పటి నుంచి ప్రభుత్వ సంస్థలే అత్యధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయి. దేశంలో 31,900 టన్నుల బొగ్గునిల్వలు ఉన్నాయని బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. 2019-20లో 73.08 కోట్ల టన్నులు, 2020-21లో 71.60 కోట్ల టన్నుల బొగ్గు తవ్వకాలు జరిగాయి. మిగిలి ఉన్న బొగ్గు నిల్వలు దేశ అవసరాలకు సరిపోతుంది. ప్రభుత్వరంగ సంస్థ కోల్‌ఇండియా 2019లో దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం బొగ్గులో 80 శాతం పైగా ఉత్పత్తి చేసింది. 2లక్షల,70వేల మంది ఉద్యోగులను కలిగి ఉంది.500బిలియన్ రూపాయలకు పైగా పన్నులు, రాయల్టీల రూపంలో కేంద్ర, రాష్ట్ర,స్థానిక ప్రభుత్వాలకు చెల్లించింది. ఇది కేంద్ర ప్రభుత్వ వార్షిక ఆదాయంలో 3శాతం. 53 శాతానికి పైగా విద్యుత్ ఉత్పత్తి బొగ్గుద్వారానే జరుగుతున్నది. దేశంలో అవసరమైన బొగ్గు ఉన్నా, దాన్ని విద్యుత్



ఉత్పత్తి సంస్థలకు అందించే చర్యలు తీసుకోకుండా అధిక ధరలకు బొగ్గు దిగుమతి వల్ల విద్యుత్ సంస్థలు నష్టపోతున్నాయి. ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (ఏపీజెన్‌కో) పరిధిలో పలు విద్యుత్ సంస్థలు పనిచేస్తున్నాయి. మొత్తం 41.628 మిలియన్ యూనిట్ల విద్యుత్ జరుగుతుంటే అందులో అత్యధిక భాగం బొగ్గు ఆధారిత థర్మల్ విద్యత్ సంస్థలదే. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు అత్యంత కీలకం. ఆంధ్రప్రదేశ్‌కు సొంత బొగ్గు గనులు లేకపోవటంతో ఒడిశా,మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్ బొగ్గు దిగుమతి చేసుకుంటున్నది. బొగ్గు గనులు కేటాయించాలని 2019 వైసీపీ ప్రభుత్వ ప్రధాని మోడీకి లేఖ వ్రాసినా, ఇప్పటికీ స్పందన లేదు. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరం మేరకు బొగ్గు నిరంతరం లభించక వాటి సామర్థ్యం మేరకు విద్యుత్ ఉత్పత్తి చేయలేకపోతున్నాయి. ఫలితంగా అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయటం, విద్యుత్ చార్జీలు పెంచటం రాష్ట్ర ప్రభుత్వాల విధానంగా ఉంది. ఇది ప్రజలపై ఆర్థిక భారం వేయటమే. దేశ అవసరాలకు సరిపడా బొగ్గునిల్వలు ఉన్నా, వాటిని తవ్వి తీయకుండా కేంద్ర ప్రభుత్వం థర్మల్ విద్యుత్ సంస్థలకు బొగ్గు కొరతను సృష్టించింది. బొగ్గు కొరత పేరుతో విదేశాలనుంచి పెద్ద ఎత్తున దిగుమతులు చేసుకుంటున్నది. ఈ దిగుమతులపై ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ అనేక అనుమానాలు వ్యక్తం చేసింది. ఆ మేరకు ప్రకటన కూడా చేసింది. బొగ్గు దిగుమతుల ద్వారా కొన్ని సంస్థలు అనుచిత లబ్ధి పొందుతున్నాయని, అంతర్జాతీయ మార్కెట్లో బొగ్గు ధర పెరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చట్టం 2003 కింద అసాధారణ అధికారాలు ఉపయోగించి దిగుమతి బొగ్గును తప్పనిసరిగా కొనుగోలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వటం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని పేర్కొంది. దిగుమతి బొగ్గు ఆధారంగా పనిచేసే విద్యుత్ ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పని చేయాలని ఆదేశాలు ఇవ్వటం, దేశీయ బొగ్గు ఆధారిత ప్లాంట్లు దిగుమతి బొగ్గు మిశ్రమాన్ని 4నుంచి పది శాతానికి పెంచాలని 2022 జూన్ లోపు విదేశీ బొగ్గుకొనుగోలు చేయకపోతే, దేశీయ బొగ్గుసరఫరాలో 15 శాతం కోత విధిస్తామని విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక చేసింది. బొగ్గు వినియోగంలో మోడీ ప్రభుత్వ నిబంధనల వల్ల విద్యుత్ సంస్థలపై ఆర్థిక భారం పడి నష్టపోతున్నాయి. సింగరేణి సంస్థ తెలంగాణ థర్మల్ విద్యుత్ సంస్థలకు టన్ను బొగ్గును 4వేల లోపు ఇస్తుంటే, ఆదానీ గ్రూపు టన్ను బొగ్గు ధర 24,500. ఈ ధరకు 31లక్షల టన్నుల బొగ్గును విదేశాల నుంచి దిగుమతి కోసం ఆదానీ గ్రూపుతో జగన్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇది విద్యుత్ సంస్థలపై పెనుభారంగా మారింది. బొగ్గు కొనుగోలు చేయటానికి ప్రభుత్వ సంస్థలు అప్పులు చేస్తున్నాయి. అధిక ధరలకు కరెంట్ కొనుగోలు చేయటం, పెద్ద కంపెనీల నుంచి విద్యుత్ బకాయిలు వసూలు చేయలేకపోవటం, ప్రభుత్వ పెద్దల, నిరంకుశ అధికారుల అవినీతి విద్యుత్ సంస్థల నష్టాలకు, అప్పులకు కారణం. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. ప్రభుత్వాలు చేసిన అప్పులను తీర్చే బాధ్యత ప్రభుత్వాలే వహించాలి. అందుకు ప్రజలపై భారం వేయకూడదు. సబ్సిడీల బకాయిలను ప్రభుత్వం చెల్లించి, పెద్ద మొత్తంలో సంస్థలకు రావాల్సిన బకాయిలురాబట్టటం, కరెంట్ శౌర్యాన్ని, అధికారుల అవినీతిని అరికట్టటం, దిగుమతులను ఆపి,పూర్తిగా దేశీయబొగ్గును వినియోగిస్తే విద్యుత్ సంస్థల అప్పులు తీర్చవచ్చు.ఇలాంటి విధానాలు చేపట్టకుండా, ప్రజలపై భారం వేయటం ప్రజా వ్యతిరేకం. ●

# ఆక్రమణ దారుల్లో హైడ్రాతో హడల్


ఆర్. భాస్కర్‌రెడ్డి

ఒక బృహత్తర లక్ష్యంతో భావితరాల ఉపయోగార్థం ముఖ్యంగా హైదరాబాద్ ప్రజల సంరక్షణార్థం కొరకు ఆస్తుల రక్షణ, పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ పకడ్బందీగా అమలు చేసే ఉద్దేశంతో హైడ్రాను ఏర్పాటు చేసి త్వరితగతిన ఆక్రమణలు తొలగించి ప్రభుత్వం హైడ్రా ద్వారా భూములను స్వాధీనం చేసుకుంటుంది. ఇది అన్ని వర్గాలు స్వాగతించవలసిన విషయం. ఈ ఆక్రమణ నిర్మాణాలను గమనిస్తే ఎక్కువగా రాజకీయ నాయకులు చేసినవి లేదా వారి అధినాయకులు చేసినవే ఎక్కువగా ఉన్నాయని స్పష్టమవుతుంది. పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలను నమ్మించి వారి ద్వారా సొమ్ము చేసుకున్న భూములుగా కనబడుతున్నాయి. విచిత్రంగా అన్ని రాజకీయ పార్టీల నుండి అన్ని రకాల వర్గాల ప్రజల నుండి మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా తీసుకునే చర్యలను స్వాగతిస్తున్నారు. గతంలోనే తెలంగాణ హైకోర్టు మూసీ నది నాలాల వెంట దాదాపు 30వేల నిర్మాణాలు వెలిశాయని వాటిని తొలగించి అక్కడ నివసించే ప్రజలకు పునరావాస చర్యలు తీసుకోవాలని, అప్పుడే వరదలు తగ్గుముఖం పడతాయని, నాళాలు సురక్షితంగా ఉంచాలని ప్రభుత్వానికి సూచించింది. కానీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం వాటిపై సరైన దృష్టి పెట్టిన దాఖలు లేవు. వర్షాకాలం వచ్చిందంటే హైదరాబాదు నగర జీవనం అష్టకష్టాలు పడుతూ జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రోడ్లన్నీ జలాశయాలను తలపిస్తూ విపరీతమైన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. భారీ వర్షాలు పడిన సందర్భంలో ఎప్పుడూ ఎక్కడ, ఏ ప్రమాదం సంభవిస్తుందో అనే సందేహం, భయం ఉత్పన్నమవుతుంది. వీటన్నింటి అనర్థాలకు నాళాలు, చెరువులు, కుంటలు, కబ్జా చేసిన పుణ్యఫలమే అని అందరికీ తెలుసు. ఈ మధ్యకాలంలో నాలాలలో పాఠశాల విద్యార్థులు పడి చనిపోయిన ఉదంతాలు చాలా జరిగాయి.కానీ ఏడు దశాబ్దాలుగాసినిమా సన్నివేశాల లాగా చూస్తూ ఉన్న ప్రభుత్వ పాలన శాఖలు కబ్జా కోరల నుండి రక్షణ కల్పించకపోగా ఆక్రమణదారులకు రక్షణగా నిలిచి పర్యవేక్షణ చేశాయి. ఆక్రమణలు,కబ్జాలే కాక అనేక సమస్యలకు నిలయంగా మారిన కూడా హైదరాబాద్ ఒక విశ్వనగరంగా వర్ధిల్లుతుంది.అనేకరకాల మతాల, కులాల, ప్రాంతాల, భాషల, వివిధ దేశాల ప్రజలు కలిసిమెలిసి బతుకుతూ బహుళ సంస్కృతిని ఏర్పరిచినారు. హైదరాబాద్ నగరానికి అనేక పేర్లు ఉన్నాయి. కానీ చెరువుల నగరం, తోటల నగరం అనే పేరు కూడా ఉండేదని చారిత్రకంగా అవగతం అవుతుంది. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ అధ్యయనం ప్రకారం హైదరాబాద్ నగరంలో సుమారు 140 పెద్ద, చిన్న సరస్సులు ఉన్నాయి. మరో 834 నీటి ట్యాంకులు, 25ఎకరాల కంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్నాయి. కానీ హుడా సరస్సుల పరిరక్షణ ప్రణాళిక, కింద 2018మే నాటికి కేవలం 169 సరస్సుల రికార్డులను మాత్రమే నిర్వహిస్తుంది. అనగా నగరంలోని నీటి వనరులు, ఇతర నీటి వనరుల ఉపరితల వైశాల్యం తగ్గుతూ వస్తుంది. అలాగే నగరంలో రియల్ ఎస్టేట్ లేదా పట్టణీకరణ వేగవంతమైన వృద్ధి వలన వేలాది ట్యాంకులు అంతరించిపోయాయి. బ్రాండ్ హైదరాబాద్ పేరును నిలబెట్టుకోవడానికి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ప్రభుత్వ భూమి ఆక్రమణలకు తావులేకుండా చేసి ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించేలా, పరిశ్రమలను నెలకొల్పేలా, ప్రజాపాలన అందించేలా, ప్రభుత్వం పారదర్శకంగా, జవాబుదారీతనంగా నిర్ణయాలు తీసుకోవాలి. వీటిని నెరవేర్చడానికి హైడ్రా తోడ్పాటు అందిస్తుందని ఆశలు చిగురిస్తున్నాయి.కానీ ఇది వానాకాలంవరకే పరిమితం కాకుండా రాజకీయ కోణంలో చూడకుండా 365 రోజులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలి. ఏడుదశాబ్దాలుగా ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించడానికి ఒక మంత్రివర్గ ఉపసంఘం నియమించి కబ్జాదారుల నుండి విడిపించుకోవాలి. అలాగే ఆస్తుల సంరక్షణకే పరిమితం కాకుండా విపత్తుల నిర్వహణ బాధ్యత కూడా హైడ్రాపై ఉన్నందున నగరంలో అనుమతులు లేని నిర్మాణాలపైన ఉక్కుపాదం మోపాలి. ●

# ఆత్మహత్యల నివారణపై అవగాహన అవసరం

ఐ.ప్రసాదరావు

కుటుంబాన్ని సురక్షితంగా, సంతృప్తికరంగా పూర్తి చేసే విధంగా మానవుడు తన జీవితాన్ని కొనసాగించాలి. అయితే జీవితంలో వచ్చే చిన్న,చిన్న సమస్యలను ఎదుర్కొనే శారీరక మానసిక సామర్థ్యాన్ని కోల్పోయి క్షణికా వేశంలో ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను ఆత్మహ త్యల రూపంలో ముగింపు పలుకుట అత్యంత బాధాకర మైన విషయం. ప్రతి సంవత్సరం 8లక్షల మంది వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకొనుట జరుగుతుంది అని ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ సంస్థల నివేదికలు చెబుతున్నాయి. ప్రతి 40 సెకన్లకు ఒక ఆత్మహత్య అనగా రోజుకు 3000మంది ప్రాణాలు విడుస్తున్నారు. ప్రతి ముగ్గురు మగవారి ఆత్మహత్యలలో 1 మహిళ ఉన్నట్లు తెలుస్తోంది. మహిళలు వివిధ కారణాలతో తన జీవితంలో రెండు లేక మూడు సార్లు ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. యువకులు, మధ్య వయస్సు కలిగిన వారు 15 నుంచి 45సంవత్సరాల మధ్య ఉన్న వారు ఎక్కువగా ఆత్మహత్య చేసుకొంటున్నారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు, కుంగుబాటు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, గృహహింస, వివక్షత, అవమానం భరించలేక, ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, మత్తు బానిసలు, ప్రేమ విఫలం, భావావేశం తదితర కారణాల వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఆత్మహత్యలలో ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్‌లాండ్ లోని "లెసితో" దేశం అగ్రస్థానంలో ఉండగా, మన భారతదేశం 2019 గణాంకాలు ప్రకారం 12.70 శాతం అనగా సంవ త్సరానికి 2 లక్షల మందికి పైబడి ఆత్మహత్య మరణాలతో ఆసియాలోనే ప్రథమ స్థానంలో ఉండుట ఆందోళన కలి గించే అంశం. సామాజిక సమస్యగా, సీరియస్ అంశంగా పరిగణించి, నివారణ చర్యలు చేపట్టాలి. 18నుంచి 30 సంవత్సరాల వయసు కలిగిన వారు ఒక్క 2019లో 48,000 మరణించుట బాధాకరమైన విషయం. 18 సంవత్సరాల వయస్సు గలవారు9.6 శాతంగా, 18 నుంచి 30 వారు 48.77 శాతంగా, 30 నుంచి 45వారు 44.29 శాతంగా ఆత్మహత్య చేసుకుంటున్నారు. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర 13.4శాతం, తమిళనాడు 10.3 శాతం, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, కర్ణాటక ఈ ఐదు రాష్ట్రాలు కలిపి దేశంలో ఆత్మహత్యల్లో 50.9శాతం ఈ రాష్ట్రాల్లోనే జరగటం గమనార్హం. 77శాతం ఆత్మహత్యలు పేద, మధ్య ఆదాయ వర్గాల ప్రజలు చేసుకుంటున్నారు. అదే సమయంలో ధనిక వర్గాల వారు కూడా 24.5 శాతం ఆత్మహత్య చేసుకొనటం జరుగుతుంది. సౌత్ ఈస్ట్ ఆసియా, వెస్ట్ పసిఫిక్ ప్రాంతాల్లో ప్రజల మరణాల్లో 26 శాతం ఆత్మహత్యలే. మన భారతదేశం ఆత్మహత్యల నివేదికలో 12వ స్థానంలో 12.70 శాతంతో ఉండుట గమనార్హం. రకరకాల మార్గాల ద్వారా ఆత్మహత్యలు చేసుకుంటుంటే, వాటిలో పురుగుమందులు (పెస్టిసైడ్స్) తీసుకుని సుమారు 20శాతం మందిప్రాణాలు కోల్పోతున్నారు. కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆత్మహత్య చేసుకొనుటలో ముందు వరుసలో ఉంటున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి సంవత్సరం సగటున 2526 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆత్మహత్య చేసుకొను వారిలో రోజువారీ వేతన జీవులు 22.4 శాతం, గృహిణులు 17.1 శాతం, విద్యార్థులు 7.6



శాతం, నిరుద్యోగులు 9.6 శాతం ఉన్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక చెబుతోంది. పుదుచ్చేరి, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవులు ప్రాంతాలు కూడా ఆత్మహత్యలకు నిలయం అవుతున్నాయి. 2019లో మనదేశంలో రైతులు 10,281 మంది ఆత్మహత్య చేసుకొనుట జరిగింది. 2016 గణాంకాలు ఒకసారి పరిశీలిస్తే 2,30,314 మంది ఆత్మహత్యలు కఠోర వాస్తవం. ఇదే సమయంలో ప్రపంచ వ్యాప్తంగా 12లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక చెబుతోంది. సగటున ప్రతి పదివేల మరణాల్లో మనదేశంలో 1.4శాతం ఆత్మహత్యలే. ఒక విధంగా చెప్పాలంటే, యుద్ధాలు, హత్యలు, మరణాల కంటే ఈ ఆత్మహత్యలే ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రతి 20మంది ఆత్మహత్యా ప్రయత్నాల్లో ఒకరు ప్రాణం కోల్పోవటం జరుగుతుంది. ఆత్మహత్య ప్రయత్నం కూడా మన దేశంలో నేరంగా పరిగణిస్తారు. ఎంతటి సమస్యనైనా తన విచక్షణా జ్ఞానంతో పరిష్కారం కోసం ఆలోచనలు చేయాలి. ముఖ్యంగా మానసిక ఒత్తిడి (స్ట్రెస్)ని జయించాలి. శారీరక మానసిక సామర్థ్యాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలి. ధ్యానం, యోగా, క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. మాధ్యమాలు సక్రమంగా వాడాలి. తల్లిదండ్రులు తమ పిల్లల ఆలోచనలు, ప్రవర్తన పట్ల మరింత శ్రద్ధ చూపాలి. స్నేహితుల వలె చక్కటిసలహాలు సూచనలుఇవ్వాలి. మార్కులు, ర్యాంకు, గ్రేడ్‌ల కొరకు అధికంగా ఒత్తిడి చేయరాదు. తల్లిదండ్రులు తమ అభిలాషలు, లక్ష్యాలు బలవంతంగా పిల్లలపై రుద్దరాదు. జీవితంలో వచ్చు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొనే విధంగా నైతిక, మానవతా విలువలు తెలియపరచే కథలు చెప్పాలి. తెలంగాణాలో ఇటీవల ఉద్యోగాల కోసం కొంతమంది యువత ఆత్మహత్య చేసుకున్నారు. ఇటువంటి నిర్ణయాల వైపు ప్రయాణం చేయరాదు. ప్రభుత్వాలు కూడా ఉద్యోగ ఖాళీల భర్తీకి "జాబ్‌క్యాలెండర్" రిలీజ్ చేస్తూ నిష్పక్షపాతంగా, మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన భర్తీ చేయాలి. యువత కూడా ఉద్యోగ ఉపాధి కోసం ప్రత్యామ్నాయ మార్గాలను, నేటి సమాజానికి అవసరమైన జ్ఞానాన్ని, నైపుణ్యాలు అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలి. దానికి అనుగుణంగా విద్యాలయాల్లో కూడా సిలబస్, సదుపాయాలు కల్పించాలి. సంక్షేమ పథకాల అమలుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో, అంతకంటే ఎక్కువగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుటవల్ల మరింత తలసరి ఆదాయం పెరిగి అభివృద్ధిలో ముందుకు సాగుతారు అని ప్రభుత్వాలు గ్రహించాలి. కుటుంబ వ్యవస్థలో కూడా అనురాగం, ప్రేమ,ఆప్యాయతలు పెరిగే విధంగా ఇంటి పెద్దలు, తల్లిదండ్రులు చూసుకోవాలి. ఇంట్లో ఉన్నా, పక్కపక్కనే ఉన్నా టి.వి.లు, సెల్‌ఫోన్ చూస్తూ కాలంగడుపుతూ ఉండటం వలన కుటుంబ సభ్యుల మధ్య కూడా అనుబంధాలు బలహీనమై, ఒంటరితనం పెరిగి మానసిక రుగ్మతలకులోనై ఇబ్బంది పడుతున్నారు. విజయం సాధించినప్పుడు అభినందనలు ఎలా చెబుతారో... ఓటమి పాలైనప్పుడు మరింత ధైర్యం చెబుతూ,వెన్నంటే నడవాలి. ధైర్యంనింపాలి.భరోసా కల్పించాలి.అప్పుడే 15 నుండి 25 సంవత్సరాల మధ్యకాలంలో చేసుకునే యువత ఆత్మహత్యలు తగ్గించగలం. వృద్ధులు, పెద్దల పట్ల మరింత శ్రద్ధచూపాలి.ఆర్థిక స్వావలంబనకే ఎక్కువమంది ప్రాధాన్యత ఇస్తున్న నేటికాలంలో బంధాలు బలపరచుకునే విధంగానూ ఆలోచనలుచేయాలి. ●

# ప్రజావాక్కు



## మద్యనిషేధం లేనట్టేనా?

**అప్పుడెప్పుడో** ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సంపూర్ణ మద్యనిషేధాన్ని అమలు చేసి తెలుగింటి ఆడపడుచులు తమ కుటుంబాలతో సంతోషంగా గడిపేలాచేశారు.ఆతరువాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఎన్టీఆర్ ఎంతో చక్కగా అమలు చేసిన మద్యపాన నిషేధాన్ని ఎత్తివేశారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరిపారు.ఆయన హయాంలో తాగడానికి నీళ్లు దొరక్కపోయినా ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడుపడితే అప్పుడు మద్యంమాత్రం దొరికేదని మాట వినిపిస్తుండేది.జగన్ మోహన్‌రెడ్డి హయాంలోను మద్యానికి కొదవ లేకుండాపోయింది. తమ పార్టీ అధికారంలోకి వస్తే దశలవారీగా మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చారు. కాని దాన్నిఆయన నిలబెట్టుకోలేకపోయారు. చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఆవెంటనే రాష్ట్రంలో నూతన మద్యంవిధానం తీసుకొచ్చారు.

-మిథునం, హైదరాబాద్

## తిరుమలలో విఐపి సంస్కృతి తీసేయాలి

**అత్యంత** జన సామర్థ్యం కలిగిన తిరుపతిలో విఐపి బ్రేక్‌లు భక్తులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయి. ఐదు వందలు పెట్టి టికెట్ కొన్న భక్తులు కూడా ఈ విఐపి బ్రేక్ వల్ల నాలుగైదు గంటలు లైన్లో నిలపడ్డారని ఇటీవల టీవీలో చూసి ఎంతోమంది ఆవేదనకు గురయ్యారు. ఇక సామాన్య భక్తుల పరిస్థితిమరీఘోరం.ఉచిత దర్శనానికి ప్రముఖుల ఆగమనం ఎంతో ఇబ్బందులకు గురవుతుంది. కావునా ఇకనైనా టిటిడి బోర్డు తిరుమలలో విఐపిదర్శనం విధానాన్ని తొలగించాలి. లేదా ప్రత్యామ్నాయంగా వారానికి ఒకరోజుకేవలం విఐపిలకు దర్శనమనే నూతన విధానాన్ని అమలు చేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## దేవాలయాల భూములను కాపాడాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో అనేక దేవాలయాల భూములు అక్రమంగా ఆక్రమించబడి, అనవసరమైన నిర్మాణాలకు ఉపయోగపడుతున్నాయి. ఈ కారణంగా దేవాలయాలు తమ పూజాకార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోతున్నాయి.భూముల రక్షణకోసం ముఖ్యమైన చట్టాలు, నిబంధనలు ఉండాలి.ఇలాంటి చట్టా లు రూపొందించి, వాటిని కఠినంగా అమలు చేయడం అవసరం.

-కె.రామరాజు, నల్గొండ జిల్లా

## తస్మాత్ జాగ్రత్త

**ఏదైనా** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని పాలన చేయడం, హామీలు నెరవేర్చటం ఆపార్టీ తరం కాదని పదవుల కోసం వీళ్లతో వాళ్లు కొట్టుకుంటారని ప్రభుత్వం పడిపోతుందని ఇలా ఎన్నో విమర్శలు చేస్తాయి ప్రతిపక్షాలు. ఒకవేళ అవేవి జరక్క ఇచ్చిన హామీలనే కాక ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తూ జనరంజక పాలన చేస్తున్నా వారు ఊరికే ఉండరు. చేస్తున్న ప్రతిపనిలోనూ వంకలు పెడుతూ ప్రభుత్వాన్ని తిడుతుంటారు. ప్రతిపక్షంలో కూర్చోలేక ఎలాగోలా అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుంటారు. నాయకుల మధ్య విబేధాలు సృష్టించడం,అవినీతి జరుగుతోందని దుష్ప్రచారం చేయడం వంటి పనులు నిసిగ్గుగా జరుపుతుంటారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## సనాతన ధర్మం అందరికి సంబంధించింది

**సనాతన** ధర్మం అనగానే ఇదేదో హిందువులకు మాత్రమే సంబంధించినదని నమ్మేవారనేకమంది. సనాతన ధర్మం అంటే ప్రేమ, దయ, సౌభ్రాతృత్వం, ఇతరులకు హాని కలిగించకుండా ఉండటం, అన్ని మతాలవారితో కలిసి మెలసి సోదర భావంతో ఒకే సమాజంలో జీవనం చేయడమన్నమాట. ఇందులో మత ప్రస్తావన ఏమాత్రం లేదు.భారత రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న సెక్యూలరిజంకు ఇదే సరైనఅర్థం. ఈ వాస్తవాన్ని తెలుసుకోకపోవడం వలన మతాల కులాల మధ్య మనస్పర్ధలు ఏర్పడుతున్నాయి. హిందువులలో కొట్టవచ్చినట్టు కనిపించే అనైక్యత వల్ల ఇతర దేశస్తులు వందల సంవత్సరాలు మనదేశాన్ని శాసించి పాలించారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇదే అంశాన్ని తిరుపతి లడ్డు కల్తీ వివాదాన్ని ప్రస్తావించడం జరిగింది. సనాతన ధర్మం ప్రపంచ ప్రజలందరికి సంబంధించినది.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## వీరి జోక్యం ఏంటి?

**ఆధ్యాత్మిక** ప్రాంతాలలో ఏదైనా తప్పు జరిగితే పీఠాధిపతులు, దేవస్థానం ఉద్యోగుల కన్నా మంత్రులు, ఎమ్‌పిలు, ఎమ్మెల్యేలు ఎక్కువగా స్పందిస్తున్నారు.ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తప్పు మీదంటే మీదని అధికార ప్రతిపక్ష పార్టీల వారు ఒకొర్నొకరు తిట్టుకుంటూ నానా చెండాలం చేస్తున్నారు. వీరి మధ్య జరుగుతున్న కొట్లాటల మూలంగా దేవుడు ఉండే పవిత్ర ప్రదేశాలు రాజకీయ రంగు పులుముకుని కలుషితమవుతున్నాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

## మైనర్ బాలికపై వృద్ధుడు అత్యాచార యత్నం

**కర్లపాలెం,అక్టోబర్13,ప్రభాతవార్త:** మైనర్ బాలికపై వృద్ధుడు అత్యాచార యత్నం జరిగిన సంఘటన కర్లపాలెం మండలం పేరలి పంచాయితీ మేకలవారిపాలెం గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది.కుటుంబీకులు పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం మేకలవారిపాలెంకు చెందిన పేరుమాళ భాగ్యరావు(50)అనే వృద్ధుడు శనివారం సాయంత్రం సుమారు 5గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన 6సంవత్సరాల బాలిక ఒంటరిగా ఉండటం గమనించాడు.బాలిక ఇంటిలోకి వెళ్ళి బాలికపై అత్యాచార యత్నానికి ప్రయత్నించాడు,బాలిక దుస్తులు విప్పదీసి ఘోరానికి యత్నించడంతో బాలిక పెద్దగా అరుచుకుంటూ ఇంటిలోంచి బయటకు పరిగేత్తుకుంటు వచ్చింది.అనంతరం విషయాన్ని గ్రామస్తులకు తెలియపరచటంతో నిందుతుడు భాగ్యరావుకు దేహశుద్ధి చేశారు.ఆదివారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేయటంతో హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడు భాగ్యరావు పై ఫోక్సో కేసు నమోదు చేశారు.వైద్య పరిక్షలు నిమిత్తం బాలికను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఈ సంఘటనతో పేరలి గ్రామస్తులలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది.నిందితుడిని కఠినంగా శిక్షించాలని కర్లపాలెం పోలీస్ స్టేషన్ వద్దకు భారీగా తరలివచ్చారు.చట్టప్రకారం నిందితుడికి శిక్ష పడేలాగ చర్యలు తీసుకుంటామని కర్లపాలెం ఎస్సై రవీంద్ర గ్రామస్తులకు హామి ఇచ్చారు.

## సాయి స్వస్థ్య వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

**కర్లపాలెం,అక్టోబర్13,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో పెద్దింటమ్మ గుడి ట్రస్ట్ సహకారంతో సాయి స్వస్థ్య వెల్‌నెస్ సెంటర్ ప్రారంభించడం ఎంతో అభినందనీయమని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.ఆదివారం కర్లపాలెం శ్రీ



పెద్దింటమ్మ తల్లి దేవాలయంలో ట్రస్ట్ సభ్యులతో కలసి ఉచిత సాయి స్వస్థ్య వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు.అనంతరం వైద్యులతో ఆయన పరిక్షలు చేయించుకున్నారు.

## నవరాత్రుల ముగింపు సందర్భంగా పెదగొల్లపాలెంలో అన్నదానం

**కర్లపాలెం,అక్టోబర్13,ప్రభాతవార్త:** దసరా నవరాత్రుల ముగింపు సందర్భంగా కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీదుర్గాదేవి అమ్మవారి విగ్రహం వద్ద ఆదివారం గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా బాపట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మరాజు హాజరైయ్యారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి



గ్రామస్తులతో కలసి భజనలో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్నారు.ఆయన వెంటన మండల పార్టీ అధ్యక్షులు భూపతిరావు,టిడిపి నాయకులు పమిడి భాస్కరరావు,నక్కల వెంకట స్వామి,వసతం రెడ్డి,మాజీ ఎంపిటిసి షేక్ బాజీ,బోయిన ముసలయ్య,పమిడి రవీంద్ర,చిలక తదితరులు పాల్గొన్నారు.

## హెల్దీ ఇండియా - హ్యాపీ ఇండియా

**గుంటూరు క్రైమ్,అక్టోబర్ 13,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబును చూస్తే గర్వంగా ఉంటుంది.ఆరోగ్యం పట్ల ఆయన తీసుకునే శ్రద్ధ యువతకు పోటీపడే ఏకైక వ్యక్తిగా అనిపిస్తుంది.దేశంలో ఎన్నో పోస్ ఆఫీసులు,సర్కిళ్ళు ఉన్నాయి.కానీ ఏపి సర్కిల్ మాత్రమే ఈ ఇండియా



పోస్ట్ రన్ - 2024 కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉంది.అన్నింటిలో తాము ముందు ఉంటాయని పోస్టల్ డిపార్ట్‌మెంట్ మరోసారి నిరూపించిందని గ్రామీణాభివృద్ధి,కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఇండియా పోస్ట్ రన్ - 2024 కార్యక్రమాన్ని స్థానిక లాడ్జి సెంటర్లో ఆదివారం ఉదయం పోస్టల్‌శాఖ నిర్వహించింది. కార్యక్రమంలో మహిళలు పురుషులకు 10కే.5కే.3కే రన్‌ను కేటగిరిల వారిగా అధికారులు ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన పెమ్మసాని ముందుగా ప్రజా సమక్షంలో స్పెషల్ పోస్టల్ కవర్‌ను ఆవిష్కరించారు.అనంతరం పోస్టల్ రన్ లో ప్రధమ,ద్వితీయ,తృతీయ స్థానాలను దకి క్కించుకున్న విజేతలకు బహుమతులను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిట్‌నెస్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు.నేటి సమాజంలో పిల్లలు,పెద్దలు అందరూ టివిలు,సెల్‌ఫోన్లకు అతుక్కుపోయి రోజులో 4-5గంటల సమయాన్ని వృధా చేసుకుంటునా న్నరు.ఇలాంటి పోస్టల్ రన్ కార్యక్రమాలు జరిగినప్పుడైన అందరిలోను స్ఫూర్తి కలగాలి,జీవితంలో ఎంత బిజీగా ఉన్నా సరే ఆరోగ్యానికి ముఖ్యపాత్ర ఇవ్వాలని మర్చిపోకూడదని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మహ్మద్ నజీర్,భాష్యం ప్రవీణకుమార్.జిఎంసీ కమీషనర్ పులి శ్రీనివాసులు,గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వేంకటేశ్వరరావు,జనసేన పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్,క్రిస్టియన్ మైనార్టీ సెల్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి ఒయాసిస్ ఆధ్వర్యంలో రూ.5లక్షల చెక్కును లోకేష్‌కు అందచేత

**చిలకలూరిపేట,అక్టోబర్13,ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో విజయవాడ వరద బాధితుల సహాయార్ధం ముఖ్యమంత్రి సహాయనిధికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర



విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని వారి నివాసంలో కలసి ఒయాసిస్ సంస్ధ అధ్యక్షురాలు, చిలకలూరిపేట మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ రూ 5లక్షల చెక్కును అందచేశారు. వీటిలో సంస్ధ సభ్యులు అల్లం ఇందిర రూ2,05,000, డాక్టర్ బండారుపల్లి శారదాంబ రూ 50,000, డాక్టర్ జయమ్మ రూ25,000, నాదెండ్ల రామాంజనేయులు రూ 25,000, వి సావిత్రి, ఎ శైలజ, బైకా శివకుమారి, ఎన్ ఇందిరలు ఒక్కొక్కరు రూ 10వేలు, మిగిలిన మొత్తాన్ని ఒయాసిస్ సభ్యులు అందచేశారు. చెక్కు అందచేసిన కార్యక్రమంలో సంస్ధ అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, కరణం విజయలక్ష్మి, సభ్యులు డాక్టర్ డి శారదాంబ, అల్లం ఇందిర, పి శివకుమారి, సంధ్య, దండా గోపి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒయాసిస్ సంస్ధ సభ్యులకు లోకేష్ అభినందనలు తెలియచేశారు.

## బైక్ అంబులెన్స్ ప్రారంభించిన ఎస్పీ శ్రీనివాసరావు

**నరసరావుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం దీర్ఘాయుష్మాన్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బైక్ అంబులెన్స్‌ను జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర సమయాలలో ప్రాణాలకు ప్రతి నిమిషం ఎంతో కీలకం అన్నారు. 8340000108 అనే నెంబర్‌కు ఫోన్



చేస్తే బైక్ అంబులెన్స్ ద్వారా ఒక డాక్టర్, ఒక నర్సు ప్రమాద స్థలానికి చేరుకుంటారని తెలిపారు. అంబులెన్స్ వచ్చే లోపు ఆపదలో ఉన్నవారికి ప్రథమ చికిత్స, అవసరమైన అత్యవసర మందులు, ఆక్సిజన్ అందిస్తారని తెలిపారు. ఎటువంటి రుసుము లేకుండా ఉచిత సేవను బైక్ అంబులెన్స్ అందిస్తుందన్నారు. ఈ సేవలు నరసరావుపేటలో పూర్తిగా అందుబాటులో ఉంటాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ కంచి శ్రీనివాసరావుతో పాటు డాక్టర్ చింతా కృష్ణచైతన్య, మేనేజర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అమరావతి



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

**సత్తెనపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదంలో చిన్నారి ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలోని గార్లపాడు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎదురెదురుగా వస్తున్న బైకు, ట్రాక్టర్ ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో బైక్‌పై వెళ్తున్న కావ్య (13) అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలి అన్న వంశీకు తీవ్ర గాయాలయ్యాయి. బైక్‌పై గార్లపాడు నుండి స్వగ్రామమైన 113 తాళ్ళూరు



గ్రామానికి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

**నరసరావుపేట, అక్టోబరు 13 ప్రభాతవార్త** నరసరావుపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విస్త్రతంగా పర్యటించారు. దసరా పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వివిధ ప్రత్యేక కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కెవికె గోల్డ్ డైమండ్స్ బ్రాంచ్ లాంచింగ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీ శ్రీ కృష్ణదేవరాయులు, మాజీ మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలాని, బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. బంగారం వ్యాపారంలో కపలవాయి విజయకుమార్ వినియోగదారులకు అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అభినందించారు. అదే విధంగా పట్టణంలని మహాలక్ష్మి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర పెట్స్ వెటీడ్స్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి నిర్వహకులకు శుభకాంక్షలు తెలిపారు. దసరా పండుగను పురస్కరించుకుపలు దేవాలయాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రకాష్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు-సుధరాజేశ్వరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. టిడిపి కార్యాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు.





ప్రముఖ వైద్యులు డాక్టర్ రామప్రసాద్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కాన్ సెంటర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు ప్రారంభించారు. రోగులకు మెరుగైన వైద్య పరీక్షల నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖ వైద్యులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

### - భక్తులతో కిటకిట లాడిన దేవాలయాలు

**యడ్లపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలోని జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న శ్రీ పార్వతీ దేవి అమ్మవారు భక్తులకు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారములో శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా మండల పరిదిలోని వివిధ దేవాలయాలలోని అమ్మవార్లు మరియు శ్రీ హరిహర క్షేత్రములోని శ్రీ పార వ్వతీ దేవి అమ్మవారుకూడా శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా శరన్నవరాత్రులలో భాగ ంగా ఉదయం అమ్మవారికి గణపతి పూజతో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు బాలపూజ, మ ంత్రానుష్ఠానములు, అభిషేకములు, అఖ ండ స్థాపన, ఋత్విక్కులకు దీక్షావ స్త్ర సమర్పణ, అనంతరం మన్త్రానుస్టానములు, సువాసినీ పూజ, సూర్యనమస్కారములు



నిర్వహించటం జరిగిందని, అనంతరం అమ్మవారికి శ్రీ చక్రార్చన, సాయంత్రం నీరాజన మంత్రపుష్పములు, సువాసినీ పూజ అనంతరం తీర్ధప్రసాదముల వినియోగం నిర్వహించటం జరిగిందని అలయ నిర్వాహాకులు తెలిపారు. అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేకంగా కుంకుమ పూజను నిర్వహించారు. విద్యుత్ దీపాలతో భారీ విద్యుత్ బొమ్మలను ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమాలలో మహిళలు అధికంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా సాయంత్ర సమయంలో వివిధ గ్రామాలలో స్వామివార్ల ఊరేగింపు నిర్వహించారు.

## వరదబాధితులకు కావలసింది దొంగ ప్రచారాలు కాదు... సాయం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,అక్టోబర్13,ప్రభాతవార్త** ఇటీవల బుడమేరు వరదకు సర్వం కోల్పోయిన విజయవాడ వరదబాధితులకు కావలసింది దొంగ ప్రచారాలు కాదని, సాయం అని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. విపత్తు సంభవించిన రోజునుంచి బాధితులకు ప్రభుత్వం



తరుపున ఉదారంగా సాయం అందిస్తున్నామని, అప్పుడు అడ్రెస్‌లేని వైకాపా, జగన్ ఇప్పుడు తప్పుడు ప్రచారాలు చేయడాన్ని ప్రజలే చీత్కరించుకుంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు. విజయవాడ వరదబాధితుల సహాయార్ధం చిలకలూరిపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమీకరించిన రూ 20,36,116లక్షల విరాళాన్ని టిడిపి జాతీయ కార్యదర్శి,రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని వారి నివాసంలో కలసి అందచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వరదబాధితుల పేరిట బురదరాజకీయం చేస్తున్న వైకాపా నేతలు మందు వారి అధినేత ప్రకటించిన సాయం ఏమైందని, ఎంతమందికి లబ్ధి చేకూర్చారో చెప్పాలన్నారు. నిత్యావసరవస్తువల నుంచి పరిహారం అందించేవరకు యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం చేపట్టిందని, దేశం మొత్తం కొనియాడుతున్న విషయం బ్లూబ్యాచ్‌కి మాత్రం కనిపించకపోవడం విచారకరమని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్‌స్కూల్ అసోసియేషన్, రూ3.3.5లక్షలు, విజేవ స్కూల్ గుంటూరు రూ2.50లక్షలు, షేక్ అబ్దుల్‌భాషరూ1లక్ష, అశోకాకాఫీ అండ్ జనరల్ స్టోర్స్ రూ 1లక్ష, కొమ్మినేని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం రూ 1లక్ష, కల్లి వీరారెడ్డి రూ 1లక్ష, శ్రీ చిలకలూరిపేట విద్యాసంఘం రూ 1లక్ష, కొలిశెట్టి నాగ రంగనాథ్ రూ1లక్ష, రంగనాథుల నాగేశ్వరరావు రూ 51,116, సిహెచ్ దుర్గారావు, పార్వతి రూ50వేలు, విరాళాలు అంద చేశారు. విరాళాలు అందచేసిన ప్రతి ఒక్కరికి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.

## దుర్గగుడి మరింత అభివృద్ధి

**విజయవాడ, అక్టోబర్ 13, ప్రభాత'వార్త'** కనకదుర్గమ్మ ఆలయాభివృద్ధికి తొలి ప్రాథాన్యత ఇస్తున్నట్లు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎలమంచిలి సత్య నారాయణ (సుజనా చౌదరి) తెలిపారు. ఆదివారం విజయ వాడలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్వహించిన తొలి దసరా ఉత్సవాల్లో ఇంద్రకీలాద్రిపై తన వంతు కర్తవ్యం నిర్వర్తించానని, విజయవాడ సిపి, జిల్లా కలెక్టర్, దేవస్థానం ఇఓ సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం చేయడం అభినందనీయమనానరు. దేవదాయ శాఖ మంత్రి ప్రతిరోజు ఏర్పాట్లపై సమీక్ష చేసి తగు చర్యలు తీసుకున్నార న్నారు. తాత్కాలిక ఏర్పాట్లు ప్రతి ఏడాది చేసి మళ్ళీ తొలగిస్తున్నారని, ఈ సారి పర్మినెంట్ క్యూలైన్లతో పాటు కొన్ని శాశ్వత ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నామన్నారు. ఘాట్‌రోడ్లో రెండు మార్గాల ఏర్పాటు చేస్తామన్నారు. దసరాఉత్సవాలు



పూర్తిసమన్వయంతో విజయవంతం గా జరిగాయన్నారు. ప్రస్తుతం గుర్తించిన లోపాలను అధిగమించి సామాన్య భక్తులకు పెద్దపీట వేశామని, కొండపైకి అనవసర వాహనాలు ఆపడంతో పలు ఇబ్బందులు తొలగిపోయి ఉత్సవాలు విజయవంతం అయ్యాయన్నారు. సిఎం, డిప్యూటి సిఎం సలహాలు, సూచనలు ఉత్సవాల విజయవంతానికి దోహదం చేశాయన్నారు. వచ్చే దసరా నాటికి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దుర్గగుడి అభివృద్ధికి సూచనలు, సలహాలు, అభిప్రాయాలను రాసి తమకు అందిస్తే వాటిని పరిగణలోకి తీసుకుంటామన్నారు.

## పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు...

**కంచికచర్ల అక్టోబరు 13 ప్రభాతవార్త** పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ది.14.10.2024 సోమవారం కంచికచర్ల గ్రామ పంచాయతీ ద్వారా నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం జరుగుతుందని సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సోమవారం ఉదయం 11 గంటలకు పాల్గొని ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారని కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ తెలిపారు.

## తైవాన్ స్ప్రేయర్ల పంపిణీ

### - డీవిసి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ కార్యాలయం ప్రారంభం

### - ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త** మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలో విజయదశమి పర్వదినం సందర్భంగా ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రారంభించారు. అనంతరం దద్దినమ్మ తల్లి కళ్యాణ మండపంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72మంది



రైతులకు తైవాన్ స్ప్రేయర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంగం డెయిరీ, ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలన్నదే ప్రభుత్వం యొక్క ధ్యేయమన్నారు. అందులో భాగంగానే రైతులకు భారీ ఎత్తున తైవాన్ స్ప్రేయర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ సేవలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయాధికారుల సూచనలు, సలహాల మేరకు వ్యవసాయాన్ని లాభసాటిగా మలచుకోవాలన్నారు. రైతును రాజుగా చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వడ్రాణం మార్కండేయబాబు, యన్నం నాయుడు, ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టర్లు సజ్జా బ్రహ్మయ్య, సొపాటి వెంకట్రావు, ఉప్పాల సాంబశివరావు, బొద్దులూరి వెంకటేశ్వరరావు,చందు ఢిల్లీబాబు, చిలంకూరి వెంకటేశ్వరరావు, ఊటుకూరి నరసింహారావు, కుర్రా శివబ్రహ్మం, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, బుడ్డ శివమ్మ, ఆదేళ్ళ వాసంతి, వేంజండ్ల సామ్రాజ్యం, వడాలశెట్టి శ్రీనివాసరావు, గనిపిశెట్టి రామకృష్ణ తదితరులున్నారు.

## స్త్రీ పాత్రలో స్ఫురద్రూపి...బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి

### - మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, అక్టోబరు 13 (ప్రభాతవార్త) :** పౌరాణిక రంగస్థలంపై స్త్రీ పాత్రల ద్వారా ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన నటులలో సుపరిచితులు, బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి బందా కనక లింగేశ్వరరావులని పాత్రో చిత్రమైన నటనా శైలితో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేయడంలో సిద్ధహస్తులని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.



రామకృష్ణ కవి కళాక్షేత్రం వేదికగా శనివారం రాత్రి బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి జాతీయ రంగస్థల పురస్కారాన్ని, శ్రీకాకుళం జిల్లా మందాడ వాసి పౌరాణిక రంగస్థల నటులు యడ్ల గోపాలరావుకు ప్రధానం చేశారు. కళల కాణాచి వేద గంగోత్రి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా చెరుకుమల్లి సింగారావు వ్యవహరించగా కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా పోటీ చేయనున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన సభలో వక్తలు తమ ప్రసంగాల ద్వారా కళాసేవా సంస్థలు నాటక కళా రంగానికి చేస్తున్న సేవలను ప్రశంశించారు. మాజీ మంత్రి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి స్త్రీ పాత్రల ద్వారా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన వైనాన్ని వివరించారు. ఇదే తరహాలో ఏలూరు ప్రాంతంలో బంకా కనక లింగేశ్వరరావు స్త్రీ పాత్రలకు ప్రాధాన్యత సంతరించి పెట్టారని గుర్తు చేశారు. అనంతరం కళలకాణాచి వ్యవస్థాపక అధ్యక్షులు, సినీ మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా, వేద గంగోత్రి ఫౌండేషన్ అధ్యక్షులు వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో పద్మశ్రీ యడ్ల గోపాలరావుకు బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి జాతీయ రంగస్థల పురస్కారాన్ని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రధానం చేశారు. సత్కార గ్రహీత గోపాలరావు తమ స్పందనను వ్యక్తం చేస్తూ బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రితో తమ నాటక రంగ అనుభవాలను పంచుకున్నారు. పద్మశ్రీ అవార్ అందుకున్నపుడు లభించిన ఆనందం కంటే సుబ్రహ్మణ్యశాస్త్రి జాతీయ రంగస్థల పురస్కారం అందుకోవడం ఓ మంచి అనుభూతి లభించిందని అన్నారు. ఇదే క్రమంలో ప్రేక్షకుల కోరికపై గోపాలరావు ఆలపించిన పద్యాలు ఆహుతులను అలరించాయి. నిర్వాహకులు అవార్డ్ తో పాటుగా 25వేలు నగదు రూపంగా అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ బాబు ఆర్ వడ్లమూడి, కళాకారుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బుర్రా జయలక్ష్మి, ఆరాధ్యుల ఆదినారాయణ, గరికపాటి సుబ్బారావు, అయినాల మల్లేశ్వరరావు, గోపరాజు విజయ్ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

**తెనాలి, అక్టోబరు 13 (ప్రభాతవార్త) :** సామాజిక సేవాభిలాషి మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా మున్సిపల్ వర్కర్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. స్థానిక రామలింగేశ్వరపేట 15వ వార్డు పరిధిలోని కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు కార్యాలయం వద్ద ఆదివారం మున్సిపల్ వర్కర్లు 60మందికి నూతన వస్త్రాలు పంపిణీ చేసి అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ వర్కర్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కోటేశ్వరరావు సేవా నిరతిని వార్డు నాయకులు ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, జిడుగు తులసీరామ్, సుంకర కోటేశ్వరరావు, జి.వెంకట్రావు, మేడిపల్లి ప్రభాకర్‌రావు, దరణికోట మల్లిఖార్జునరావు, మనోజ్‌బాబు, తోట ఫణి, శివారెడ్డి తదితర వార్డు నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**బెల్లంకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం మండల పరిధిలోని బెల్లంకొండ నందు గల చిట్టిప్రోలు కాశమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. 2005-2006 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా సంవత్సరంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తెలుగు టీచర్ అరుణ, ఇంగ్లీష్ టీచర్ గంగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సైన్స్ టీచర్ కోటేశ్వరరావులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఇప్పుడు జరుగుతున్న కాల అనుకూలంగా అన్ని వసతులు నేడు విద్యార్థులకు ప్రభుత్వం, తల్లిదండ్రులు సహాయ సహకారాలు పూర్తిగా ఉన్నాయని ఆ రోజుల్లో కొద్దిపాటి సౌకర్యాలతో ఉపాధ్యాయులు గౌరవంగా బ్రతికే విధంగా మమ్ములను తీర్చిదిద్దారని విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో చిన్న చిన్న సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ సింగారెడ్డి తిరుపతిరెడ్డి, మద్ది శివకృష్ణ, బురహాన్ బాబు, తాటిపర్తి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు జలవిహారం

**పెదకూరపాడు, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో దసరా మహోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రక్కనే ఉన్న చెరువులో తెప్పోత్సవం నిర్వహించారు. సాయంత్రం శమీపూజ చేశారు. అనంతరం విచ్చేసిన భక్తులకు పసుపు కుంకుమ, గాజులు, తాంబూలం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆదివారం సాయంత్రం సాంప్రదాయ బద్ధంగా పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు.

## అనాధ పిల్లల ఆశ్రమంలో అన్నదానం

**రాజుపాలెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



రాజుపాలెం మండల కేంద్రం చెందిన హెల్త్ పర్యవేక్షకులు జీవనరావు (తాతయ్య), ప్రత్తి వెంకట నరసమ్మ (అమ్మమ్మ) ఆశీస్సులతో డి.రోహిత్, డి.ఆమని కుమారుడు డి.వి.ఎస్.దాక్షిత్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొండమోడు పరిధిలోని వీరమ్మకాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న అనాధ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో చిన్నారులు, వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అలాగే చిన్నారులకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అదే విధంగా వారి కుటుంబసభ్యులైన పులిబండ్ల అజయ్ పుట్టిన రోజు వేడుకలను ఆశ్రమంలో నిర్వహించారు. పులిబండ్ల అంకమ్మరావు, ఆదిలక్ష్మి కుమారుడు పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులకు 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం చైర్మన్ గరికపాటి శంకరరావు, ప్రత్తి హనుమంతరావు, రోహిత్, ఆమని, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి విగ్రహ నిమజ్జన కార్యక్రమం

**సత్తెనపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



దేవి నవరాత్రులను పురస్కరించుకొని పట్టణంలోని పెండ్యాల సుబ్బమ్మ రైస్‌మిల్ ఎదురుగా గల రామాలయంలో మేదర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం నిమజ్జనంను ఆదివారం నిర్వహించారు. అంగరంగ వైభవంగా అత్యంత సుందరంగా ప్రత్యేకంగా రథం ఆకర్షణగా నిలిచింది. అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని పూజలను నిర్వహించారు. అలాగే మెయిన్‌రోడ్డులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు జరిగింది.

## భక్తిశ్రద్ధలతో పుష్పశయన సేవ

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త:**



పట్టణంలోని శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో జరుగుతున్న దేశీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా విజయదశమి పర్వదినాన అమ్మవారికి పుష్పశయన సేవ నిర్వహించారు. గత తొమ్మిదిరోజుల నుంచి వివిధ రకాల అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు సేద తీరేందుకు అమ్మవారికి పుష్పశయన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళాభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి సంబంధించిన వివిధ భక్తి పాటలను ఆలపించారు. వివిధ రకాల పుష్పాలను తీసుకొచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలోని శయ్యను అందంగా అలంకరించి అమ్మవారికి పుష్పశయన సేవ నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ నేతృత్వంలో సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## వైకాపా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

### - ఏఎంసి మాజీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్, సీనియర్ నాయకుడు ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆకుల జన్మదిన వేడుకల సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఓటమి చెందామని కుమిలిపోకుండా గతాన్ని వదిలేసి భవిష్యత్తును ముందుకు తీసుకెళ్ళే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిగా పోరాడాలని సూచించారు. రాజకీయంలో గెలుపు ఓటములు సహజమని, గెలుపు, ఓటమిని సమానంగా తీసుకోవడమే స్థితప్రజ్ఞుని లక్షణమన్నారు. పార్టీలో అంకితభావంతో పనిచేస్తే తప్పని సరిగా పార్టీ గుర్తించుకొంటుందన్నారు. జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు గుడ్ బుక్ పెట్టి పార్టీకి ఎవరైతే సేవలు చేశారో వారిని గుర్తుంచుకోవడం జరుగుతుందని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, పల్లికల శ్యామ్, ఆకుల రామమోహన్, చిల్లర నాగరాజు, అమిరినేని సాంబశివరావు, ఆకిశెట్టి గాంధీ, రుద్రపాటి ఆదిశేషు, కందుల శివరామకృష్ణ తదితరులున్నారు.

## మంచి కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలి

### - ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త**



ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాలకు ప్రజలు, దాతలు మద్దతు పలకాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. అన్నా క్యాంటిన్ నిర్వహణకు మునిపల్లె గ్రామానికి చెందిన మెట్ల పరమేశ్వరరావు రూ.1లక్ష విరాళాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ళకు అందజేశారు. పేదల అన్నార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్నా క్యాంటిన్ల నిర్వహణకు ప్రభుత్వంతోపాటు దాతలు కూడా ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. పరమేశ్వరరావు ముందుకు వచ్చి క్యాంటిన్ నిర్వహణకు విరాళం అందజేయడం శుభపరిణామమన్నారు. ప్రతి ఒక్కరూ పరమేశ్వరరావును ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేననాయకుడు వడ్రాణం మార్కండేయబాబు, యన్నం నాయుడు, టిడిపి నాయకులు బండ్లమూడి బాబూరావు, అత్తోట వెంకట అప్పారావు, గూడూరు బాబు, అల్లూరి వెంకట శివరాం ప్రసాద్, నాగభైరవ వెంకట పూర్ణచైతన్యం, అక్కేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శోభాయ మానంగా శరన్నవరాత్రులు...

**నందిగామ, అక్టోబరు 13, ప్రభాతవార్త**

విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ విజయదశమి ప్రజలందరికీ విజయాలు చూకూర్చాలని రాష్ట్ర సుభిక్షంగా విరాజిల్లాలని శక్తి స్వరూపిణిని ప్రార్థిస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శనివారం స్థానిక శ్రీ సుఖశ్యామన సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాస్థానంలో శరన్నవరాత్రులను పురస్కరించుకొని అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి సందర్భంగా రాష్ట్రం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి విజయాలు లభించాలని ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలియజేశారు. అంతకుముందు నందిగామలో రథశాలకు శాశ్వతంగా భద్రపరిచేందుకు రూ.10 లక్షలు సొంత నిధులతో నిర్మాణం గావిస్తున్న రాజా వాసిరెడ్డి మురళీ రాఘవ కుమార్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆ పనులను పురస్కరించుకొని స్థానిక పార్టీ కూటమి నేతలతో కలిసి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....

చందర్లపాడు అక్టోబరు 13 ప్రభాతవార్త: చింతలపాడు గ్రామంలో లో జిల్లా పరిషత్ స్కూల్‌లో 1993-96 విద్యా సంవత్సరంలో ఎస్.ఎస్.ఎల్‌సి వరకు చదివిన విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగినది. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికలో ఎక్కడెక్కడ స్థిరపడినవారు తమ కుటుంబ సమేతంగా అందరూ కలుసుకొని చదువుకున్న చిన్ననాటి గత స్మృతులు గుర్తుచేసుకొని ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల కలయిక జరిగింది. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కలయికలనో తమతో పాటు చదువుకున్న కొంతమంది స్నేహితులు చనిపోవడం చాలా బాధాకరమని వాళ్లని స్మరించుకోవడం జరిగింది. 1993 -96 లో టీచర్‌గా పని చేసిన బొందలపాటిఅప్పారావు, జూలూరు చంద్రమౌళేశ్వరరావు , జంద్యాల రామస్వామి శాస్త్రి, రాజ బాలమ్మ జంధ్యాల రాజ్యలక్ష్మి లను ఘనంగా సన్మానించడం జరిగింది.

## కారుని టిప్పర్ ఢీకొన్న ఘటనలో తెదేపా నాయకుడు మృతి

**నందిగామ అక్టోబరు 13 ప్రభాతవార్త:**

రాంగ్ రూట్‌లో వచ్చిన టిప్పర్ కారును ఢీకొన్న ఘటనలో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగినది. సేకరించిన సమాచారం మేరకు విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారును రాంగ్ రూట్లో టిప్పర్ వచ్చి ఢీకొన్న ఘటన ఒకరు మృతి చెందిన సంఘటన నందిగామ మండల పరిధిలోని ఐతవరం గ్రామ సమీపాన జాతీయ రహదారి పైనున్న మురుగన్ హోటల్ వద్ద ఆదివారం జరిగినది. కారును రాంగ్ రూట్లో టిప్పర్ వచ్చి ఢీకొన్నట్లు ఆ టిప్పర్ డ్రైవర్ మద్యం మత్తులో ఉండుట వల్లే ఈ ఘటన జరిగినట్లుగా సమాచారం. కారు నందు మృతి చెందిన వ్యక్తి కంచికచర్ల మండల చెవిటికల్లు గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ తెలుగుదేశం నాయకులు కోగంటి విష్ణువర్ధన్ గా సమాచారం. జాతీయ రహదారిపై కిలోమీటర్ మేరా వరకు ఆగిపోయిన ట్రాఫిక్ ఘటనాస్థలంవద్దకు చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్లియరెన్స్ చేసి ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలియజేశారు.

## కోమటికుంటలో ఘనంగా దసరా బతుకమ్మ పండుగ

**ఎ కొండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :**



విజయదశమి పండుగ సందర్భంగా దేవీ నవరాత్రులను పురస్కరించుకుని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని కోమటికుంట గ్రామంలో దసరా బతుకమ్మ పండుగలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటికుంట గ్రామంలో బతుకమ్మ కోలాటం ఆడిన మహిళలకు ఆడపడచులకు మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి దంపతులు రోజారాణి, గడ్డి అజయ్ కుమార్ రెడ్డి, దీపక్ అనీషారెడ్డి పాల్గొని చీరలు పంపిణీ చేశారు. బతుకమ్మ, కోలాటం ఆడపడచులు గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## టొయోటా నుండి అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్

**విజయవాడ, అక్టోబర్ 13, ప్రభాత'వార్త' :**

అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ను పరిచయం చేస్తున్నట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్స్ ప్రతినిథులు ప్రకటించారు. 2022లో విడుదలైనప్పటినుండి అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో, అత్యాధునిక సాంకేతికతతో, డైనమిక్‌పనితీరుతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానం పొందిన టొయోటా ఈ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌తో జెన్యూన్ యాక్సెసరీస్ ప్యాకేజ్‌లు ఈనెల 31 వరకు దేశంలోని డీలర్స్ వద్ద రు.50,817ల విలువైన కాంప్లిమెంటరీ ప్యాకేజ్‌ను కస్టమర్లకు అందిస్తామన్నారు.

## గ్రంధాలయంలో దసరా శలవుల ముగింపు కార్యక్రమాలు

**తిరువూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :**



ప్రధమశ్రేణి గ్రంధాలయం నందు ఆదివారం విద్యార్థులకు దసరా శలవుల ముగింపు సందర్భంగా ఆటలు పుస్తక విజ్ఞానం, చిత్రలేఖనం, కథల పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో చెస్, చిత్రలేఖనంలో ఉచిత శిక్షణ ఇచ్చిన కె.సుధీర్ ఎక్సర్‌సైజ్ చేయించడంలో ఉచిత శిక్షణ ఇచ్చిన మురళీ, శ్యామ్ కుమార్, విద్యార్థులు గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు. విజేతలకు దారా వెంకటేశ్వరరావు విద్యార్ధులకు అబినందనలు తెలియచేస్తూ కొన్ని బహుమతులు అందచేశారు. అందకు ఆయనకు కృతజ్ఞతలు తెలియచేయడమైనది. గ్రంధ పాఠకులు కొన్ని బహుమతులు విద్యార్ధులకు బహుమతులు అందచేయడమైనదని ప్రధమశ్రేణి గ్రందాలయ పాలకురాలు కె పద్మావతి తెలిపారు.

## బతుకు నిచ్చే అమ్మ బతుకమ్మ ..ఊరంతా బతుకమ్మ...

**వత్సవాయి, అక్టోబరు 13, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వత్సవాయి లో దసరా పర్వదినం అత్యంత ఘనంగా జరిగింది. ఈ గ్రామంలో మూడు చోట్ల దుర్గాదేవి విగ్రహాల ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఈ మండపాలలో నవరాత్రి తొమ్మిది రోజులు పాటు అత్యంత ఘనంగా పూజలు నిర్వహించారు. ఇదేవిధంగా మరో మూడు దేవాలయాల్లో దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ ఆరు చోట్ల మహిళలు పెద్ద ఎత్తు సాయంత్రం వేళలో బతుకమ్మలను పేర్చి కోలాట విన్యాసాలను ప్రదర్శించారు. ముఖ్యంగా తూర్పు బజారులో కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ తొమ్మిది రోజుల పాటు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటుగా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున కోలాట మాడారు. ఇదేవిధంగా గ్రామంలో వత్సవాయి అమ్మ తల్లి దేవస్థాన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ విగ్రహం మండపంవద్ద దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున బతుకమ్మలు ఆడారు. దీంతో పాటు గ్రామ సెంటర్లో ఉన్న పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి నవరాత్రి సందర్భ:గా పెద్ద ఎతున్న పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా మహిళలు బతుకమ్మ ఆడారు. దీంతోపాటు గ్రామంలో ఉన్నవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో, గంగాపార్వతి సమితి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నవరాత్రుల ఘనంగా నిర్వహించి పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్ర మాలు నిర్వహించారు. ఇదేవిధంగా మోడల్ కాలనీ ఎదురుగా బేరం ముష్టియా సంఘం వీరముష్టియ సంఘం వారు అమ్మవారు విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా కార్యక్రమాలను నిర్వహించారు. వీరంతా దసరా పర్వదినం రోజు ఘనంగా ఆయా ప్రాంగణంల్లో కోలాట ప్రదర్శన నిర్వహించి పెద్ద ఎత్తున బతుకమ్మలు చేతబోని మహిళలు ర్యాలీగా బయలుదేరి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్లో ఉన్న జమ్మి చెట్టు సెంటర్ వద్దకు అత్యంత కోలాహలంగా బాణాసంచా పూలలతో డీజే స్టెప్పులతో గ్రామములో దాదాపు ఆరు గంటల పాటు సందడి వాతావరణాన్ని నిర్వహించారు.దీంతో గ్రామంలో ప్రతి సెంటర్ నుండి బతుకమ్మలురాకతో ఊరంతా బతుకమ్మగా మారి దసరాపర్వదినాన్ని అత్యంతశోభాయానంగా మార్చింది.

## శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాల పంపిణీ

**మంగళగిరి,అక్టోబర్ 13,ప్రభాతవార్త :**



దసరా శ్రీదేవి శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా విజయదశమి సందర్భంగా మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాల పంపిణ కార్యక్రమం జరిగింది.కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా మంగళగిరి శివాలయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు తమ ట్రస్ట్ ప్రతినిధులు,సభ్యుల సహకారంతో చక్కెర పొంగలి,పులిహోర దద్దోజనం ప్రసాదాన్ని 800మంది భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశామన్నారు.ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ,అందరికీ శ్రీస్వామి వారి ఆశీసులు ఉండాలని కోరుకుంటున్నామని పందేటి సాంబశివరావు తెలిపారు.కార్యక్రమంలో శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరీ సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు,గుండా రామాంజనేయులు,పంచల శివన్నారాయణ,పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం,కొల్లి శ్రీనివాసరావు,నంధ్యాల గోపాలకృష్ణ,ఆలూరి ఉమామహేశ్వరరావు,వంకం నాగరామయ్య,చిరుమామిళ్ళ రంగారావు,నూతలపాటి వెంకటేశ్వరరావు,మారం మల్లికార్జునరావు,మాజేటి వేణుగోపాలకృష్ణ,ఎం.సుజాత,కుర్రి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి వేధింపులకు తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన

### వైఎస్ఆర్‌సపి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం : దేవినేని అవినాష్

### అధికారపార్టీ ఆగడాలనుఅడ్డుకుంటాం : తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 13 : ప్రభాతవార్త :**



ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణలోని నాగమయ్య బజార్‌కు చెందిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్త గుగ్గిళ్ళ శ్రీను కుటుంబానికి అండగా ఉంటామని, టిడిపి ఆగడాలపై పెద్ద ఎత్తున ప్రజాపోరాటం చేస్తామని వైఎస్ఆర్‌సిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ హెచ్చరించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారపార్టీ ఆగడాలనుఅడ్డుకుంటామన్నారు. వేధింపులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) అన్నారు. ఆదివారం జగ్గయ్యపేట పట్టణానికి విచ్చేసిన అవినాష్ ఆత్మహత్యకు పాల్పడిన గుగ్గిళ్ళ శ్రీను ఇంటికి వెళ్ళి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అవినాష్ భరోసా ఇచ్చారు. కరెంటు స్తంబాన్ని కావాలని శ్రీను ఇంటివద్ద టిడిపి వారు పాతారని, అవమానం భరించలేక ప్రాణం తీసుకున్నాడని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారపార్టీ నాయకులను అరెస్ట్ చేయాలని, మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారపార్టీ ఆగడాలను అడ్డుకుంటామన్నారు. ఇంటి ముందు కరెంటు స్తంబం వద్దని ఇబ్బందిగా ఉన్నదని చెప్పినా వినకుండా అధికారుల అనుమతి లేకుండా టిడిపి వారు స్తంబాన్ని పాతారని దీంతో వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. టిడిపి నేతలు ఎవరినైనా కొట్టవచ్చు, చంపొచ్చు అన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందని, పోలీసులు కూడా పట్టించుకోవటం లేదని విమర్శించారు. కాగా కార్యక్రమంలో రాష్ట్రపార్టీ కార్యదర్శి ఇంటూరి చిన్నా, మున్సిపల్ వైస్‌చైర్మన్, వైఎస్ఆర్‌సిపి నాయకులు పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, జుబేర్, రమాదేవి, మార్కపూడి గాంధీ, వూట్ల నాగమణి, ఏసుపోగు దేవమణి, కాకాని స్రవంతి, పరమయ్య, నంబూరి రవి, శ్రీనివాస్‌గౌడ్, గుత్తా శంకరరావు, సంపతి విజిత, మల్లేశ్వరరావు, కన్నమాల శామ్యూల్, బత్తుల రామారావు, లాహోరి బద్దూనాయక్, బైరబోయిన బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఇంటూరి రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 13 : ప్రభాతవార్త :**



ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మాజీమున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్నా)ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ అధ్యక్షులు, మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నియమించారు. ఈమేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈసందర్భంగా జగన్మోహనరెడ్డిని కలుసుకున్న రాజగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని, అధినేత తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానని రాజగోపాల్ తెలిపారు. కాగా జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త స్థానానికి రాజీనామచేసిన మాజీప్రభుత్వవిప్ జనసేన పార్టీలో చేరిన అనంతరం ఈస్థానాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్, మాజీమున్సిపల్ చైర్మన్, మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావుల పేర్లు పరిశీలనలోకి రాగా నాగేశ్వరరావును జగన్మోహనరెడ్డి నియమించారు. అయితే పోరాటపటిమ కలిగివున్న యువనేతగా పేరుపొందిన ఇంటూరి చిన్నా తుదకు రాష్ట్ర కార్యదర్శి పదవి దక్కించుకున్నారు. దీంతో నియోజకవర్గ రాజకీయ ముఖచిత్రంలో చిత్రవిచిత్ర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కూటమిలోని జనసేనలో చేరిన సామినేని ఉదయభాను, టిడిపి నుండి గెలిచి ఎంఎల్‌ఏ అయిన శ్రీరాం రాజగోపాల్ రాజకీయ ప్రత్యర్థులుగా ఇంత కాలం కొనసాగారు. ఇప్పుడు కూటమిలో మైత్రీ భావంతో మసలుకోవాల్సి ఉంది. అయితే జనసేనలో చేరిన తర్వాత నుండి ఇంత వరకు స్థానికంగా ఉంటున్నా ఎంఎల్‌ఏ రాజగోపాల్, మాజీ ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఎక్కడా ఏకార్యక్రమంలో కలుసుకోలేదు. కూటమితో జరిగిన కార్యక్రమాల్లో కూడా ఉదయభాను పాల్గొనలేదు. సమాచారం, ఆహ్వానం లేకనా లేక ఇంకా ప్రత్యర్థులమనే భావం ఇరువురిలో తొలగకపోవటమా అనేది చర్చనీయాంశమయ్యింది. ఇప్పటి వరకు ఉదయభాను నాయకత్వంలో పనిచేసిన తన్నీరు నాగేశ్వరరావు, ఇంటూరి చిన్నా ప్రస్తుతం రాజకీయంగా ఆయనకు వ్యతిరేకులుగా మారిపోయారు. తెగనాడిన వారిని కీర్తించటం ఒకరికి తప్పని పరిస్థితి కాగా ఇంతకాలం తమ నాయకుడిగా ఆదేశాలు పాటించిన నేతపై ప్రతిపక్షంగా విమర్శలు, ఆరోపణలు సంధించవలసి రావటం మరో వర్గానికి అనివార్య రాజకీయంగా పరిణమించటం గమనార్హం.

## జనసేన పార్టీలో చేరిన ఆర్యవైశ్య నేతలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 13 : ప్రభాతవార్త :**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆర్యవైశ్య నాయకులు జనసేన పార్టీ రాష్ట్ర నేత, మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఎన్‌టిఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘ వాణిజ్య కమిటి చైర్మన్ కొత్తా పురుషోత్తం, పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మవారి దేవస్థాన కమిటి సభ్యులు చిన్ని వెంకట దుర్గారావు వైఎస్ఆర్‌సిపికి గుడ్‌బై చెప్పి ఆదివారం ఉదయభాను నివాసంలో జనసేనలో చేరారు. వీరిని పార్టీ కండువాలతో ఉదయభాను స్వాగతించారు. కాగా విజయదశమి సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని నవాబుపేట, ముండ్లపాడు, మంగొల్లు గ్రామాల్లోని అమ్మవారి మండపాలను సందర్శించిన ఉదయభాను భక్తిప్రపత్తులో పూజలు చేశారు.

### డిజిటల్ స్టూడియో ప్రారంభించిన ఎంఎల్ఏ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**



జగ్గయ్యపేట పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహ ప్రాంతంలోని జెమ్మిచెట్టు వద్ద తెలుగుదేశం పార్టీ నేత, కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు ఏర్పాటుచేసిన ఏసి డిజిటల్ స్టూడియోను ఆదివారం ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీచైర్మన్ శ్రీరాం సుబ్బారావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నేతలు, కౌన్సిలర్లు శ్రీరాం చినబాబు, పేరం సైదేశ్వరరావు, గొట్టె నాగరాజు, సూర్యదేవర రాంప్రసదు, దువ్వాల రామకృష్ణ, పూసల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మంగళగిరి కబడ్డీ లీగ్ - 2024 పోటీలు

**మంగళగిరి,అక్టోబర్ 13,ప్రభాతవార్త :**



విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో జరుగుతున్న మంగళగిరి కబడ్డీ లీగ్ పోటీలు శనివారం రాత్రితో విజయవంతంగా ముగిసాయి.మంగళగిరి బిఎండబ్ల్యూ షోరూమ్ పక్కనగల మైదానంలో గత నాలుగురోజులుగా ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో నిర్వహించిన రాష్ట్రస్థాయి పురుషులు,మహిళల కబడ్డీ పోటీలు ఆధ్యంతం ఉత్కంఠభరితంగా జరిగాయి.మొదటి రోజు నుంచి క్రీడాకారులు తమ ఆట తీరుతో,నైపుణ్యంతో క్రీడా ప్రేమికులను అలరించారు.ఉమ్మడి 13జిల్లాలనుండి 336మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు.నాలుగోరోజు ముందుగా సెమీ ఫైనల్స్ నిర్వహించిన అనంతరం ఫైనల్స్ నిర్వహించారు.గెలుపొందిన విజేతలకు లైట్లు తీసేసి సెల్ ఫోన్ లైట్లతో వీక్షకులు అభినందనలు తెలిపారు.పురుషుల విభాగం ఫైనల్ మ్యాచ్‌లో కృష్ణా జట్టుపై తూర్పు గోదావరి జట్టు 15=18తేడాతో గెలుపొందింది.ద్వితీయ స్థానం కృష్ణ,తృతీయస్థానం గుంటూరు జట్లు కైవసం చేసుకున్నాయి.మహిళా విభాగం ఫైనల్ మ్యాచ్‌లో కృష్ణా జట్టుపై విజయనగరం జట్టు 8-31తేడాతో గెలుపొందింది.ద్వితీయ స్థానం కృష్ణా,తృతీయస్థానం చిత్తూరు జట్లు కైవసం చేసుకున్నాయి.మహిళా,పురుషుల విభాగంలో కృష్ణాజిల్లా ద్వితీయ స్థానం కైవశం చేసుకుంది.గెలుపొందిన విజేతలకు టిడిపి,జనసేన,బిజేపి నాయకులు ట్రోఫీలు,నగదు బహుమతులు ప్రధానం చేశారు.మంత్రి లోకేష్ స్ఫూర్తితో కబడ్డీ పోటీలకు ఈవెంట్ స్పాన్సర్స్‌గా మురళీకృష్ణ యార్లగడ్డ వ్యవహరించారు.పురుషుల విభాగంలో ప్రధమస్థానంలో నిలిచిన తూర్పు గోదావరి జట్టుకు నగదు బహుమతి కింద రూ.1లక్ష రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ సహకారంతో అందజేశారు.ద్వితీయ స్థానం సాధించిన కృష్ణ జట్టుకు రూ.75వేలు,రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య సహకారంతో అందజేయగా,తృతీయస్థానం సాధించిన గుంటూరు జట్టుకు రూ.50వేల నగదు గద్దె శ్రీనివాసరావు జంపాల సుబ్బారావు సహకారంతో అందించారు.మంగళగిరిని క్రీడా హబ్‌గా చేయడంతోపాటు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించడమే మంత్రి లోకేష్ లక్ష్యమన్నారు.మంగళగిరి ని దేశంలోనే అగ్రస్థానంలో ఉంచడానికి మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నట్లు నందం అబద్దయ్య,పోతినేని శ్రీను తదితరులు తెలిపారు.

## అలరించిన భక్తి సంగీత విభావరి

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 13,ప్రభాతవార్త :**



గుంటూరు తిరుపతి బృందావన్‌గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీదేవి శరన్నవరాత్ర ముగింపు సందర్భంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో అన్నమయ్య కళావేదికపై మహతీస్వరసుధ భక్తి సంగీత విభావరి వ్యవస్థాపక అధ్యక్షురాలు పత్రి నిర్మల ఆధ్వర్యంలో జరిగింది. గాయనీ గాయకులు స్టాలిన్‌బాబు, రసూల్‌బాబు, వీరరాఘవ, కృష్ణప్రసాద్, రమాదేవి, ప్రద్యుమ్న, జరీన, లాలిత్య, ముకుంద ప్రేమ, సువర్ణవిద్య, సాహిత్య, విజయశ్రీ, నాగపల్లవిలు అలనాటి సినీగీతాలను శ్రావ్యంగా ఆలాపించారు. కీబోర్డుపై రవిబాబు, తబలపై వెంకట్, ప్యాడ్స్ ప్రసాదు వాయిద్య సహకారాన్ని అందించారు. బి.కృష్ణప్రసాద్ వా ్యఖ్యానంతో కార్యక్రమాన్ని మదన్మోహన్ నిర్వహించారు. తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, గుళ్ళపల్లి రాఘవేంద్రరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలుతగుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ ఆధ్వర్యంలో కళాకారులను ఘనంగా సత్కరించారు. పద్మావతి కళ్యాణవేదికపై సత్సంగ సభ్యులచే లలితా సహస్రనామ పారాయణ నిర్వహించారు.

## శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం 46వ వార్షికోత్సవ సభ వాగ్గేయకారుల సంగీత మహోత్సవాలు ప్రారంభం

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 13,ప్రభాతవార్త :**

స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణకిశోర్ ఆధ్వర్యంలో సంఘం 46వ వార్షికోత్సవ సభ వాగ్గేయకారుల సంగీత మహోత్సవాలు ప్రారంభమయ్యాయి.

## అమరావతి నిర్మాణం మహత్తర లక్ష్యం

**గుంటూరు విద్య,అక్టోబర్ 13,ప్రభాతవార్త :**



అమరావతి నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోడీ శంఖుస్థాపనచేసి ఈ విజయదశమికి 9ఏళ్ళ కాలం పూర్తయింది. ఈ 9ఏళ్ళలో ఏ లక్ష్యం కోసం రైతులు భూములు త్యాగం చేశారో. నాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్దితో పనిచేశాయో ఆ అమరావతి నిర్మాణం కొకు కుల, మత వర్గ రాజకీయాలకు అతీతంగా, రాష్ట్ర ప్రజలంతా సమిష్టిగా కృషి చేయడం జరిగిందని డాక్టర్ మాదాల శ్రీనివాస్ తెలిపారు. విధి వశాత్తు అనంతర కాలంలో రాష్ట్రంలో వైసీపి అధికారంలోనికి వచ్చాక అమరావతి నిర్మాణంపై నీలినీడలు కమ్ముకున్నాయన్నారు. కానీ అమరావతి మహిళలు రైతులు, రైతు కూలీలు, దళిత, ముస్లీ మైనార్టీచ వర్గాలు రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర వ్యాప్త సానుభూతి పరుల మద్దతుతో 1631రోజులు చారిత్రాత్మక ఉద్యమం కొనసాగించి అమరావతిని కాపాడుకోవడం జరిగిందని వెల్లడించారు. నేడు అభివృద్ధి కాముకులైన ఎన్‌డిఏ పార్టీల కూటమి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోనికి రావడం హర్షనీయమన్నారు. ఒక తల్లి నవమాసాలు మోసి పండంటి బిడ్డకు జన్మనిచ్చిన విధంగా మనమంతా అమరావతిని 9సంవత్సరాలుగా కడుపున పెట్టుకొని కాపాడుకుంటున్నామని గుర్తుచేశారు. ఇప్పుడు మన కష్టఫలితం మనకు దక్కాలంటే మనమంతా అదే స్ఫూర్తితో సంయమనంతో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి కార్యాచరణను కులమత వర్గ రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుక్కెళ్ళ వలసిన అవసరం ఉందన్నారు. మనమంతా కలసి ఒక్కటిగా ముందుకు కదలి రాగల రెండు సంవత్సరాల్లో ఈ మహత్తర లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ పవిత్ర విజయదశమి రోజు దీక్షాబద్దులు కావాల్సిందిగా మనవి చేస్తున్నానని డాక్టర్ మాదల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ముగిసిన వీణా అవార్డ్స్ జాతీయ నాటిక...నాటకోత్సవాలు

- ఉత్తమ ప్రదర్శనలుగా స్వేఛ్ఛ నాటకం...చిగురుమేఘం నాటిక
- విజేతలకు బంగారు వీణలు

**తెనాలి, అక్టోబరు 13 (ప్రభాతవార్త)**



నాటక కళా రంగానికి తెనాలి పట్టణానికి ఉన్న అనుబంధ నేపధ్యంలో దసరా ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా, కళల కాణాచి వేద గంగోత్రి సంస్థల సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన వీణ అవార్డ్స్ చతుర్ధ జాతీయ నాటిక, నాటకోత్సవాల పోటీలు, బహుమతి ప్రధాన సభతో ఘనంగా ముగిశాయి. రామకృష్ణ కవి కళాక్షేత్రం వేదికగా శనివారం రాత్రి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ సభకు, కళల కాణాచి సంస్థ ప్రధాన కార్యదర్శి గోపరాజు విజయ్ అధ్యక్షత వహించగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కళల కాణాచి సంస్థ వ్యవస్థాపకులు సినీ మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా, వేద గంగోత్రి సంస్థ అధ్యక్షులు వరప్రసాద్‌ల సమక్షంలో న్యాయ నిర్ణేతలుగా విజేతలను ప్రకటించారు. నాటకోత్సవాలలో ప్రాధాన్యతను సమక్షంలో న్యాయ నిర్ణేతలు విజేతలను ప్రకటించారు. నాటకోత్సవాలలో ప్రాధాన్యతను సంతరించుకున్న సాంఘీక పద్యనాటకాలకు ప్రదర్శనా పారితోషికంతో పాటుగా నటీ నటులకు వ్యక్తిగత బహుమతులు అందజేశారు. ఇక సాంఘీక నాటకాల విభాగంలో విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారి స్వేచ్ఛ నాటకం ఉత్తమ ప్రదర్శనగా, బంగారువీణ, 60వేలు నగదును కైవసం చేసుకోవడంతో పాటుగా ఉత్తమ దర్శకుడు ఉత్తమ నటుడు ఉత్తమ రచనగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా చైతన్య కళా స్రవంతి విశాఖ ఉక్కు నగరం వారి మంత్ర నగరి నాటకం రజిత వీణను దక్కిచుకుంది. అదే విధంగా మంత్రనగరి నాటకంలో ప్రతినాయకుడు పి.రామారావు ఉత్తమ ప్రతినాయకుడుగా 27వ మైలురాయి నాటకంలో సురభి ప్రభావతి ఉత్తమ నటిగా అవార్డులు అందుకున్నారు. ఇక సాంఘీక నాటికల విభాగంలో ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ దర్శకత్వం ఉత్తమ నటుడు అవార్డులు అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి చిగురు వేఘం నాటికకు లభించాయి. ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారి నా శత్రువు నాటికకు రజితవీణ లభించింది. నాటికల విభాగంలో ఉత్తమ నటి అవార్డు, నిశి నాటిక ద్వారా సురభి లలితకు లభించింది. మరి కొందరు నటులు జ్యూరీ అవార్డులు అందుకున్నారు. ఉత్తమ సంగీత దర్శకులుగా లీలామోహన్, సాంఘీక పద్య నాటక విభాగంలో గంగోత్రి పెదకాకాని వారి అష్టమ వసువు నాటకానికి ఆరాధ్యుల ఆదినారాయణ ఉత్తమ సంగీత దర్శకుడు అవార్డును అందుకున్నారు. సభలో తొలుత వక్తలు తమ ప్రసంగాల ద్వారా నాటక కళా రంగానికి కళల కాణాచి సమస్థ వ్యవస్థాపకులు సినీ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్ వేద గంగోత్రి ఫౌండేషన్ అధ్యక్షులు వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో పద్మశ్రీ యడ్ల గోపాలరావుకు బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి జాతీయ రంగస్థల పురస్కారాన్ని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రధానం చేశారు. సత్కార గ్రహీత గోపాలరావు తమ స్పందనను వ్యక్తం చేస్తూ బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రితో తమ నాటక రంగ అనుభవాలను పంచుకున్నారు. పద్మశ్రీ అవార్డ్ అందుకున్నపుడు లభించిన ఆనందం కంటే సుబ్రహ ్మణ్యశాస్త్రి జాతీయ రంగస్థల పురస్కారం అందుకోవడం ఓ మంచి అనుభూతి లభించిందని అన్నారు. ఇదే క్రమంలో ప్రేక్షకుల కోరికపై గోపాలరావు ఆలపించిన పద్యాలు ఆహుతులను అలరించాయి. నిర్వాహకులు అవార్డ్‌తో పాటుగా 25వేలు నగదు రూపంగా అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్ఐ బాబు ఆర్ వడ్లమూడి కళాకారుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బుర్రా జయలక్ష్మీ, ఆరాధ్యుల ఆదినారాయణ, గరికపాటి సుబ్బారావు, అయినాల మల్లేశ్వరరావు, గోపరాజు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సాయిబాబా మృతి పేద వర్గాలకు తీరనిలోటు

**వేమూరు అక్టోబరు 13 (ప్రభాతవార్త) :**

ఢిల్లీ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మృతి పేద, బడుగు, బలహీన వర్గాలకు తీరని లోటని కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు చేబ్రోలు బోడియ్యా పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. ఢిల్లీ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న సాయిబాబా గ్రీన్ హార్ట్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా, ఆదివాసి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రొఫెసర్ సాయిబాబాకు మావోయిస్టులతో సంబంధం అంటగట్టి అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపింది అన్నారు. అంగవైకల్యం కలిగిన సాయిబాబాను అనారోగ్యం పాలు చేశారని ఆరోపించారు. ప్రొఫెసర్ సాయిబాబా చుండూరు మండలం ఆలపాడు గ్రామానికి మంచి సత సంబంధాలు ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. సాయిబాబా మృతి పట్ల కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు కనపర్తి సత్తయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మాలమహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగరాజు

**వేమూరు అక్టోబరు 1 (ప్రభాతవార్త)**



మాల మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వేమూరు గ్రామానికి చెందిన బుస్సా నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు నాగరాజును మాలమహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మాలమహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు ఉత్తర్వులు జారీ చేశారు. నియామకపత్రాన్ని బాపట్ల జిల్లా నగరం మండలం సజ్జావారిపాలెంలో జరిగిన మాలల చైతన్య సదస్సులో నాగరాజుకు అందించారు. ఈ సందర్భంగా మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ నాగరాజు మాలల తరపున చేస్తున్న పోరాటం అనిర్వచనీయమని అందుకే ఆయన్ను మాలమహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు తెలిపారు. బుస్సా నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవిలో నియమించిన మాలమహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావుకు మరియు జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉన్నది పెద్ద బాధ్యత అని దానిని అంతకరణ శుద్దితో నిర్వర్తిస్తామని తెలిపారు. మాలలకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి న్యాయం పోరాటం చేస్తానని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి చైతన్యలిటిల్స్ రూ2.5లక్షల చెక్‌ను లోకేష్‌కు అందచేత

**చిలకలూరిపేట, అక్టోబర్13, ప్రభాతవార్త:**



వరదబాదితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి పట్టణంలోని చైతన్య లిటిల్స్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందచేసిన రూ2.5లక్షలను చెక్కు రూపాంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు స్కూల్ డైరక్టర్ ఈదర వెంకట గిరీష్‌బాబు అందచేశారు.

## గోదావరి ఆంధ్రా కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్‌ను ప్రారంబించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,అక్టోబర్13,ప్రభాతవార్త**



పట్టణంలోని గబ్బిటివారి వీధినందు నూతనంగా ఏర్పాటుచేసిన గోదావరి ఆంధ్రా కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ బ్యాంక్‌ను మాజీమంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగన్ ఐదేళ్లపాలన, చేశామంటున్న అభివృద్ధికి రోడ్లే సాక్ష్యం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల,ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం నాలుగు నెలల పాలనకు సంబందించి మాజీ సియం జగన్ చేసిన వ్యాఖ్యలను మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి ఖండించారు. ప్రజలు జగన్‌ను పాతాళానికి పడేసినా ఇంకా తానేదో చేశానంటున్న జగన్ ప్రగాల్భాలకు వేలకోట్లమేర గుంతలు పడిన, ధ్వంసమైన రోడ్లే సాక్ష్యమని ప్రత్తిపాటి చురకలు వేశారు. ఇదేనా ప్రజలకు జగన్‌చేసిన మేలు అని ఎద్దేవా చేశారు. మండలంలోని కనపర్రు గ్రామంనుంచి ఇర్లపాడులోని కేంద్రీయ విద్యాలయం వరకు రూ 40లక్షలతో నిర్మించే రహదారికి శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. దీనికి నిధులు కూడా ఇప్పటికే మంజూరయ్యాయని ప్రత్తిపాటి తెలిపారు. త్వరతగతిన పనుల చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఏ ప్రభుత్వం ఉన్నా రోడ్ల నిర్వహణ, నిర్మాణం, విస్తరణకు కనీస నిధులు కేటాయించేవారు కాదని, వాటికి కూడా మంగళం పాడిన ఘనుడు జగన్‌రెడ్డి అని ప్రత్తిపాటి విమర్శించారు. ఈ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కిలోమీటర్ల రోడ్లు ఇప్పుడు కనీసం గుంతలు పూడ్చే కార్యక్రమం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. పెద్ద ఎత్తున కొత్త రోడ్ల నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని, ఉపాధి హామీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో త్వరలోనే వాటన్నిటికి ఒక పరిష్కారం చూపించాల్సి ఉందని ప్రత్తిపాటి తెలిపారు. ఈనెల 14వతేది నుంచి 20వ తేదివరకు నిర్వహించనున్న పల్లెపండుగ కార్యక్రమంలో ఇదే తరహాలోని గ్రామీణ సమస్యలెన్నింటినో తీర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, మండల టిడిపి నాయకులు గట్టినేని రమేష్, ఎంపిపి తలతోటి రాణి, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## విజయదశమి సందర్బంగా శివాలయంలో ప్రత్యేకపూజలలో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట,అక్టోబర్13,ప్రభాతవార్త**



పట్టణంలోని చౌత్రా సెంటర్‌నందు వేంచేసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత ఉమామహేశ్వర దేవస్థానంనందు విజయదశమి పండుగ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో ఉన్న అమ్మవారిని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి శరత్‌కుమార్ వేదాశ్వీరచనాలను అందచేశారు. అమ్మవారికి రాజశేఖర్ శేషవస్త్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ వెంట కొప్పురావూరి నాగేశ్వరరావు, మాజేటి నరేంద్ర, పమిడి శ్రీనివాస్, సాతులూరి కోటి, ఇమ్మడి జానకీపతి, ఈశ్వర్‌రెడ్డి, పెన్నా సాంబశివరావు, బషీర్, మహబుల్లాలు పాల్గొన్నారు.

## పల్లె దశతిరిగేలా పల్లె అభివృద్ధి పండుగ

**: జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ**

**చిలకలూరిపేట,అక్టోబర్13,ప్రభాతవార్త**



గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో నిర్వీర్యమైన పల్లెలను ప్రగతిబాట పట్టించేందుకు, గ్రామ పంచాయితీలను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వంలోని గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ సిద్ధమయ్యారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాత్మాగాంధి కలలు కన్న గ్రామాలను సాకారం చేసుకునేందుకు నడుం బిగించిందని, అందులో బాగంగానే ఈనెల 14నుంచి పల్లెపండుగ పేరుతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనుందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13,324 గ్రామాలలో ఒకేసారి ఈ పల్లెపండుగను నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. కృష్ణ జిల్లా కంకిపాడులో నిర్వహించే పల్లెపండుగ వారోత్సవాలలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పాల్గొననున్నారని బాలాజీ తెలిపారు. ఈ పల్లెపండుగ కార్యక్రమంలో బాగంగా గ్రామాలలో కనీస అవసరాలైన రోడ్లు, మురుగు కాలువలు, త్రాగునీరు వంటి సమస్యలు పరిష్కారం కానున్నాయని తెలిపారు. దీనితో పల్లెల రూపురేఖలు మారనున్నాయని బాలాజీ పేర్కొన్నారు.

## డాక్టర్ ఎం.వి.రెడ్డి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



డాక్టర్ ఎం.వి.రెడ్డి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఇస్లాంపేటలోని శ్రీ గిరి మున్సిపల్ యు.పి.స్కూల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ క్యాంప్‌లో హాస్పటల్ ఎం.డి. డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి, డాక్టర్ ఎల్.సృజన, వారి సిబ్బంది పాల్గొన్నారు. కంటి పరీక్షలను నిర్వహించారు. సీజనల్‌గా వచ్చే వ్యాధులకు సంబంధించి సూచనలు చేశారు. అదే విధంగా కంటి ఇబ్బందులకు సంబంధించి చుక్కల మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. పరీక్షల అనంతరం కొంత మందికి కంటి పొరలు, నీటి కాసులు, కాట్రాక్ట్ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ఎం.వి.రెడ్డి కంటి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీతో పాటు అన్ని రకాల హెల్త్ ఇన్సూరెన్స్‌ల ద్వారా క్యాష్‌లెస్ శస్త్ర చికిత్సలను నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ ఎల్.సృజన తెలిపారు. క్యాంప్‌లో సుమారు 160 మంది పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగిందని డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి, డాక్టర్ ఎల్.సృజనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పల్నాడు విజ్ఞాన కేంద్రం సభ్యులు సహకారం అందించారని వైద్యులు తెలియజేశారు.

## నేటి నుండి పల్లె పండుగ వారోత్సవాలు

**అమృతలూరు, అక్టోబర్ 13, ప్రభాత వార్త**

పల్లె పండుగ వారోత్సవాలు సందర్భంగా ఈ నెల 14 నుండి 20వ తేది వరకు మండలంలోని వివిధ గ్రామల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ ఒక ప్రకటనలో తెలిపారు. అమృతలూరులో 14వ తేది, బోడపాడు ప్యాపర్రులో 15వ తేది, ఇంటూరులో 16న, కూచిపూడిలో 17న, గోవాడలో 18న, మూల్పూరు, పెదపూడిలో 19వ తేది గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో జరిగే పల్లె పండుగ వారోత్సవాల్లో మండల స్థాయి అధికారులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడిఓ కోరారు. 14న అమృతలూరు గ్రామంలో జరిగే పల్లెపండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీమంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు హజరౌతున్నట్లు అధికారులు తెలిపారు.

## బాపట్ల జిల్లా కేంద్రం మార్పు అనేమాట ప్రజలు జీర్ణించుకోలేనిది

- బాపట్ల అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తా

**బాపట్ల,అక్టోబర్13,ప్రభాతవార్త:**



బాపట్ల జిల్లా కేంద్రం మార్పు అనే మాట ప్రజలు జీర్ణించుకోలేని దని మాజీ ఉపసభాపతి కోన రఘుపతి అన్నారు. ఆదివారం అమెరికా పర్యట ముగించుకొని బాపట్లకు కుటుంబ సభ్యులతో విచ్చేసి మాజి శాసన సభ్యులు కోనా రఘుపతికి వైసిపి కార్యకర్తలె రైల్వే స్టేషన్ నుంచి బారీ ర్యాలి నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వివలేకరుల సమావేశంలో ఆయన ,ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బాపట్ల జిల్లా కేంద్రం మార్పు నిద్రపట్టలేనిదన్నారు. బాపట్లలో వైసిపి ప్రభుత్వంలో మెడికల్ కళాశాల మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు నిలిచిపోవటం దారుణం అన్నారు. ఎంతో క్లిష్టమైన పనులను వైసిపి ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధికోసం మంజూరు చేశామని తెలిపారు. బాపట్ల ప్రజలతో కలసి జిల్లా కేంద్రం మార్పు మెడికల్ కళాశాల పనులు నిలిపివేత పై ప్రజలతో పోరాటం చేయటానికి సిద్దంగా ఉన్నామన్నారు. స్థానిక శాసన సభ్యులు నిస్వార్థంగా ఆలోచించి బాపట్ల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. 45శాతం ఓటు బ్యాంకు ఉన్న వైసిపి పార్టీని ఎవరూ ఎమి చేయలేరని బాపట్ల నియోజకవర్గంలో బలమైన కార్యకర్తలు వైసిపి పార్టీకి అండగా ఉన్నానన్నారు. ఒడిపోవడానికి కారణాలు ఏమైన మరలా తిరిగి పార్టీ పుంజుకుంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైసిపి కన్వీనర్‌లు కోకి రాఘవరెడ్డి, కాగిత సుధీర్ బాబు, ఏడుకోండలు, నారపరెడ్డి, ఎంపిపి హరిబాబు, వనజ, గవిని కృష్ణమూర్తి, సీతారామిరెడ్డి, రామరాజు, మండల ఉపాధ్యాక్షులు సుబ్బారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోన కళాక్షేత్రంలో వైభవంగా శరన్నవరాత్రులు


**బాపట్ల,అక్టోబర్13,ప్రభాతవార్త:**



పట్టణంలో కోన కళాక్షేత్రంలో దసర ఉత్సవ శరన్నవరాత్రులు పదిరోజులుగా వైభవంగా నిర్వహించారు. ఆదివారం శ్రీలలిత త్రిపుర సుందరి పీటం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రీతికరమైన ఛండీసప్త సేతి మంత్ర ఉత్సవం నవగ్రహ, లక్ష్మీగణపతి రుద్రసహిత చండీహోమం నిర్వహించారు. అనంతరం పూజలు అందుకున్న అమ్మవారి లడ్డుపాట రూ.23వేలకు పెనుమత్స శివాజిరాజు దక్కించుకున్నారు. అనంతరం 1000మంది భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్ స్వామి, పంగులూరి కౌండిన్య, కేశవాచార్యులు, లింగారావు, వక్కలగడ్డ బాలాజీ, కోట్రా శినివాసరావు, ఉప్పాల హరికృష్ణ, పి శివన్నారాయణ, జీవిఎన్ కృష్ణసాయి, దర్శి ప్రశాంత్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రొంపిచర్ల మండలంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన

**రొంపిచర్ల, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



రొంపిచర్ల మండలంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. బుచ్చిపనపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విజయదశమి సంబరాల్లో ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొన్నారు. గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు హాజరైన ఆయనకు ఘనంగా గ్రామస్తులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ ఊరేగింపు సంప్రదాయంగా ప్రతి ఏడాది నిర్వహించటం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోలాటం ప్రదర్శనం మంచిగా అకట్టుకోందన్నారు. దసరా పర్వదిన ప్రజలందరికీ ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలన్నారు. గ్రామంతో పాటు నియోజక వర్గంలోని రైతులు, వ్యాపారులు తమ వృత్తులలో ఆర్థికంగా సంతోషంగా ఉండే విధంగా అమ్మవారిని ప్రార్థించటం జరిగిందన్నారు. దసరాను పురస్కరించుకుని గ్రామాలకు తరలి వచ్చిన వారు క్షేమంగా తిరిగి ఉద్యోగాలకు వెళ్లాలని, ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ నాయకులు, భక్తులు ఉన్నారు.

## వాసవి అన్నదాన సత్రంలో అన్నదానం

**నకరికల్లు, అక్టోబరు 13 ప్రభాతవార్త**



ఇస్సపాలెం గ్రామంలోని వాసవి అన్నదాన సత్రంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నదానం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమానికి బత్తుల మురళి అధ్యక్షత వహించారు. ఆర్యవైశ్య ప్రముఖులు కపలవాయి విజయకుమార్, మిట్టపల్లి రమేష్, వీఎస్‌పి సాంబశివరావు, ఊర భాస్కరరావులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. ఆర్యవైశ్యులనుద్దేశించి ఎమ్మెల్యే డా.అరవిందబాబు మాట్లాడుతూ వాసవి అన్నదాన సత్రం సేవ కార్యక్రమాలను అభినందించారు. 250మంది వరకు ప్రతి అదివారం అన్నదానం ఏర్పాటు చేయటం సంతోషమని తెలిపారు. మహంకాళి అమ్మవారి దేవస్థానం ఎంతో మహిమ కల్గిన ఆలయం కావటంతో పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ఆదివారం దర్శనం, మొక్కులు చెల్లించేందుకు భక్తులు వస్తారని తెలిపారు. వారికి అవసరమైన భోజనం అందించే కార్యక్రమం మంచి సేవ అన్నారు. కమిటి సభ్యులు, దాతలు ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో నిర్వహించాలని, వారకి తమవంతు ప్రోత్సాహం ఉంటుందని ఎమె ్మల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే ్య డాక్టర్ చదలవాడ అరవిందబాబును కమిటి సభ్యులు ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ప్రముఖులు మిట్టపల్లి కోటేశ్వరరావు, చేగు వెంకటేశ్వరరావు, చీతిరాల గురుపెద్దన్న, మద్ది రామబ్రహ్మానందరావు, వనమా సాంబశివరావు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## గుంటూరుకు నూతన ఆర్టీసీ సర్వీసులు ప్రారంభం

**నకరికల్లు, అక్టోబరు 13 ప్రభాతవార్త**



నరసరావుపేట–గుంటూరుకు నూతన సర్వీస్‌లను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమానికి డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి అధ్యక్షత వహించారు. జిల్లా ఆర్టీసీ అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. నూతన సర్వీస్‌ల ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే డా.అరవిందబాబు మాట్లాడారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేట డిపో నుండి నూతన సర్వీస్‌లు ప్రారంభం కావటం సంతోషంగా ఉందన్నారు. గుంటూరుకు ప్రజల రాకపోకలు పెరిగాయని అందుకు తగిన విధంగా ఆర్టీసీ బస్సు సర్వీస్‌లను పెంచటం జరిగిందన్నారు. గతంలో హైదరాబాద్‌కు సైతం సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్‌తో పాటు అవసరాలకు తగిన విధంగా వివిధ రూట్లకు సర్వీస్‌లు ఏర్పాటు చేసుకోవటం నూతన ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత చేసామన్నారు. గత పాలకులు ఆర్టీసీని పూర్తిగా నష్టాలలో ఉంచింతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం సంస్థను పూర్తిగా లాభాల బాటలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు, వృద్ధులకు, దివ్యాంగులకు రాయితీలను ఇచ్చే ఆర్టీసీ సంస్థను ప్రజలు ఆదరించి సురక్షిత ప్రయాణం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. తొలుత ఎమ్మెల్యేకు ఆర్టీసీ డిఎం బత్తుల వీరాస్వామి ఘనంగా స్వాగతం పలికారు.

## అన్నప్రసాద సేవతో ముగిసిన దసరా ఉత్సవాలు

**తెనాలి, అక్టోబరు 13 (ప్రభాతవార్త)**



దసరా ఉత్సవాలలో విజయ దశమివేళ అమ్మవారు నిజరూప దర్శనంలో వివిధ కూడళ్ళలోని ఆలయాల్లో పూజలందుకున్నారు. ఉత్సవాల ముగింపుగా ఆదివారం అన్నప్రసాద వితరణ సేవలు, అమ్మవారి నిమజ్జన సేవలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రామలింగేశ్వరపేట దేవీచౌక్‌లో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ఉత్సవాలు ముగింపు సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు విశేషంగా అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది భక్తులు అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించి అమ్మ అనుగ్రహానికి పాత్రులయ్యారు. కార్యక్రమాలను అన్నదాన సేవా సమితి అధ్యక్షులు చివుకుల శ్రీరామ్‌ప్రసాద్, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు టీవీఎస్ శాస్త్రి, కోశాధికారి బాలకృష్ణ, ఆహార్ సంస్థ నిర్వాహకులు ఉప్పల వరదరాజులు తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. అదే విధంగా శివాజీచౌక్ కాళీమాత ఆలయం వద్ద ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మడి రమేష్ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ సేవలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కమిటీ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# ‘హరిహర వీరమల్లు’ మొదటి గీతం విడుదల తేదీ ఖరారు



**ప్రాంతీయ భాషా** చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతికొద్దిమంది కథానాయకులలో పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా ‘హరిహర వీరమల్లు పార్ట్ -1 స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్ ’ అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రేక్షకులకు ప్రత్యేకమైన, మరపురాని థియేట్రికల్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రజా సేవకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చిత్రీకరణకు విరామం ఇచ్చిన పవన్‌కళ్యాణ్, ఇటీవలే తిరిగి చిత్రీకరణలో పాల్గొన్నారు. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్ర బృందం చిత్రీకరించింది. పవన్‌కళ్యాణ్‌తో పాటు 400-500 మంది ఆర్టిస్టులు పాల్గొంటే ఈ భారీ యుద్ధ సన్నివేశానికి యాక్షన్ దర్శకుని ప్రత్యేకంగా నియమించారు.

ఇప్పుడు, దసరా శుభ సందర్భంగా నిర్మాతలు చాలా ప్రత్యేకమైన వార్తను ప్రకటించారు. త్వరలోనే ఈ సినిమా నుంచి గీతం విడుదల కానుంది. పవన్‌కళ్యాణ్ అభిమానులతో పాటు తెలుగు సినీ ప్రియులు ఆనందపడే మరో విషయం ఏంటంటే తెలుగులో ఈ పాట స్వయంగా పవన్ పాడారు. ఈ గీతాన్ని ఇతర భాషల్లో ఇతర గాయకులుపాడారు. దసరా సందర్భాన్ని పురస్కరించుకుని నిర్మాతలు విడుదల చేసిన ఆసక్తికరమైన పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ తన ప్రత్యర్థులపై శక్తి త్రిశూలాన్ని ప్రయోగించినట్లు మూడు బాణాలను గురిపెట్టారు. ఈ పోస్టర్ చూశాక, ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద ట్రిపుల్ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాలనే లక్ష్యంతో తన అభిమాన నటుడు ఉన్నాడని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇక అక్టోబరు 14 నుంచి మళ్లీ చిత్రీకరణ మొదలవుతుందని, నవంబర్ 10 నాటికి మొత్తం చిత్రీకరణ పూర్తి అవుతుందని నిర్మాతలు తెలిపారు. సామ్రాజ్యవాదులు, అణచివేతదారులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం ఒకయోధుని అలుపెరగని పోరాటమే ఈ సినిమా అని నిర్మాత వెల్లడించారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు, యూనిమల్ ఫేమ్ బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలకపాత్ర పోషిస్తుండగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది. లెజెండ్ నటుడు అనుపమ్ ఖేర్, సచిన్‌ఖేడ్ ఖర్, కోట శ్రీనివాస్, తనికెళ్ల భరణి, మురళీశర్మ, అయ్యప్పశర్మ, సునీల్, నీహార్‌కపూర్, సుబ్బరాయ శర్మ, సుబ్బరాజు, కబీర్ దుహన్ సింగ్, నాజర్ రఘుబాబు, నర్రా శ్రీను, దలీప్ తాహిల్, అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడ తదితరులు ఈచిత్రంలో ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. పవన్‌కళ్యాణ్ అభిమానుల అంచనాలను దృష్టిలో ఉంచుకుని యువదర్శకుడు జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. అద్భుతమైన టీజర్‌తో పాటు, పవన్ అభిమానులు ఆనందించేలా ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లు ఇస్తూ సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడటంలో జ్యోతి కృష్ణ కీలకపాత్ర పోషించారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు మనోజ్‌పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళాదర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్‌లను రూపొందించారు. ప్రముఖ వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

# ప్రేక్షకుల అంచానాలు మించేలా ‘విశ్వంభర’

**మెగాస్టార్ చిరంజీవి,** వశిష్ట, యువి క్రియేషన్స్ ‘విశ్వంభర’ ప్రేక్షకులని మెగా మాస్ బియాండ్ యూనివర్స్‌లోకి తీసుకెళ్లిన విజువల్లీ స్టన్నింగ్ టీజర్. మెగాస్టార్ చిరంజీవి హూలీ యాంటిసిపేటెడ్ క్రేజీ సోషియో ఫాంటసీ ఎంటర్ టైనర్ ‘విశ్వంభర’. తన డెబ్యూ మూవీ బింబిసారతో బ్లాక్‌బస్టర్ అందించిన దర్శకుడు వశిష్ట ‘విశ్వంభర’ను అత్యంత ప్రతిస్టాత్మక ప్రాజెక్ట్‌గా తీర్చిదిద్దుతున్నారు. సక్సెస్ ఫుల్ నిర్మాణ సంస్థ యువ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది. మేకర్స్ ప్రామిస్ చేసినట్లుగా, దసరా సందర్భంగా మోస్ట్ అవైటెడ్ విశ్వంభర టీజర్ లాంచ్ చేశారు.

విజువల్ స్టన్నింగ్ టీజర్, మూవీ ప్రిమైజ్‌ని ప్రజెంట్ చేస్తూ ప్రేక్షకులని మెగా మాస్ బియాండ్ యూనివర్స్‌లోకి తీసుకెళ్లింది. మిస్టికల్ ల్యాండ్ స్కేప్‌లో చేపల ఆకారంలో ఉన్న పక్షులు ఆకాశంలో ఎగురుతూ, గర్జించే ఖడ్గమృగాలు, ఎగిరే గుర్రాలని విజువల్ వండర్‌గా ప్రజెంట్ చేస్తూ టీజర్ ఓపెన్ అయింది. ఒక దుష్ట శక్తి ఈ రాజ్యంలో అరాచకం సృష్టిస్తుంది. విశ్వాన్ని అలుముకొన్న ఈ చీకటి విస్తరిస్తున్నంత మాత్రాన వెలుగు రాదని కాదు. ప్రశ్నలు పుట్టించిన కాలమే సమాధానాన్ని సృష్టిస్తుంది. విర్రవీగుతున్న ఈ అరాచకానికి ముగింపు పలికే మహాయుద్ధాన్ని తీసుకొస్తుంది. అనే పవర్‌ఫుల్ వాయితో టీజర్ నెక్స్ట్ లెవల్‌లోకి వెళ్లింది. ఈ చీకటి అంతం చేయడానికి మునుపెన్నడూ లేని విధంగా ఒక లెజెండ్ వస్తారు. మెగాస్టార్ చిరంజీవి ఎగిరే గుర్రాన్ని స్వారీ చేస్తూ సూపర్ హీరోలా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడం అద్భుతమనిపించింది. టీజర్ చిరంజీవి బ్రెత్ టేకింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లను ప్రజెంట్ చేసింది. హనుమంతుని విగ్రహం తనికి మార్గనిర్దేశం చేసే డివైన్ పవర్‌ని సూచించింది.



డైరెక్టర్ వశిష్ట మునుపెన్నడూ చూడని అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టించాడు. చివరి పార్ట్, లార్డ్ హనుమాన్ విగ్రహం, చిరంజీవి పవర్‌ఫుల్ యాక్షన్ గ్రిప్పింగ్‌గా కట్ చేసిన టీజర్ పర్ఫెక్ట్ ఎండింగ్ ఇచ్చింది.

చిరంజీవి యంగ్ అండ్ చార్మింగ్ గా కనిపించారు. రీసెంట్ టైమ్స్‌లో మెగా స్టార్ బెస్ట్ ట్రాన్స్ ఫర్మేషన్ ఇది. ఫాంటసీ అడ్వెంటచర్‌కి తిరిగి వచ్చినప్పుడు స్రింగ్ స్కీన్ ప్రజెన్స్ కట్టిపడేసింది. యాక్షన్ సీక్వెన్స్‌లలో అదరగొట్టారు. యాంటి ముఖం చూపించనప్పటిక ఈ క్యారెక్టర్ బలమైన ఇంపాక్ట్ క్రియేటివ్ చేసింది ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ ప్రధాన కథానాయికలుగా నటిస్తుండగా, కునాల్ కపూర్ పవర్‌ఫుల్ పాత్ర పోషిస్తున్నారు. చోటానాయుడుబ్రెత్ టేకింగ్ సినిమాటోగ్రఫీ ఒక కొత్త స్టాండర్ట్‌ని సెట్ చేసింది. ఇమాజరీ యూనివర్స్‌ని విజువల్ వండర్ గా చూపించారు. ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎమ్ఎమ్ కీరవాణి అద్భుతమైన స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశారు. యువి క్రియేషన్ నిర్మాతలు వంశీకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పల పాటి ప్రొడక్షన్ వాల్యూస్ గ్లోబల్ సినిమాని మ్యాచ్ చేశాయి. విక్రమ్ రెడ్డి సమర్పిస్తున్నారు. టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ వశిష్ట మాట్లాడుతూ, టీజర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా వుంది. సినిమా అల్మోస్ట్ కంప్లీట్ అయిపోయింది. ఒక సాంగ్ బ్యాలెన్స్ వుంది. అది త్వరలోనే చేస్తాం. చాలా బిగ్ స్కేల్ ఉన్న సినిమా ఇది. ప్రీ ప్రొడక్షన్ చాలా సమయం తీసుకొని చేశాం. చిరంజీవితో వర్క్ చేయడం చాలా ఎక్సైటింగ్ ఫీలింగ్. ఆ ఫీలింగ్‌తోనే వర్క్ చేశాను. విశ్వంభర ప్రేక్షకులు, అభిమాను అంచనాలు మించేలా ఉంటుంది అన్నారు. నిర్మాత విక్రమ్ మాట్లాడుతూ, విశ్వంభర ఎప్పుడూ వస్తే అప్పుడే పండగ. రామ్‌చరణ్ కోసం దిల్‌రాజు అడగడంతో ‘విశ్వంభర’ విడుదల వాయిదా వేశాం. సినిమా షూటింగ్ కూడా అనుకున్న ప్రకారమే పూర్తయిందని అన్నారు

# ‘8వసంతాలు’ నుంచి క్యారెక్టర్ టీజర్ రిలీజ్



**మోస్ట్** సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హై- బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్ -రిచ్ మూవీలను రూపొందిస్తోంది. గోవా, ఖాట్మండు మోఫిల్మ్ ఫెస్టివల్స్‌లో రెండు సార్లు ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శకుల ప్రశంసలు పొంది ‘మను’తో దర్శకుడిగా డెబ్యూ చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బెస్ట్ మూవీ‘8 వసంతాలు’ నిర్మిస్తున్నారు. ఎమ్ఎడి ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ ఈ మూవీలో హీరోయిన్. ఇందులో ఆమెశుద్ధి అయోధ్య పాత్రలో కనిపించనుంది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో క్యూరియాసిటీని పెంచిన మేకర్స్ ఈ రోజు శుద్ధి అయోధ్య క్యారెక్టర్ టీజర్‌ను విడుదల చేశారు. ట్రైనింగ్ సెంటర్‌లో ఒక అమ్మాయి మార్షల్ ఆర్ట్ ట్రైనర్‌ని సవాలుగా చేయడంతో టీజర్ ప్రారంభమైంది.

ఆమె శుద్ధి అయోధ్య మార్షల్ ఆర్ట్ నైపుణ్యాల గురించి కాన్ఫిడెంట్‌గా చెబుతుంది. అతనికి ధైర్యం ఉంటే తనతో ఫైట్ చేయమని ఛాలెంజ్ చేస్తుంది. శుద్ధి అయోధ్య ఒక మార్షల్ ఆర్ట్ నిపుణురాలుగా పరిచయం అయ్యింది. సంతోషాలు, కన్నీళ్లు, విలువైన పాఠాలతో నిండిన మహిళ యొక్క ఎనిమిదేళ్ల ప్రయాణాన్ని ప్రజెంట్ చేస్తూ ఈ కథ ఉండబోతోంది.

ఫణీంద్ర నర్సెట్టి ఈ పాత్రను అద్భుతంగా రూపొందించారు. ఆమె ఎనిమిదేళ్ల కీలక దశలను హైలెట్ చేస్తూ ఆమె ప్రయాణాన్ని హార్ట్‌ఫుల్‌గా అందించారు. 19 ఏళ్ల నుంచి 27 ఏళ్ల వరకు ట్రాన్ఫర్ చెందే జర్నీ క్యాప్చర్ చేస్తూ అనంతిక సనీల్‌కుమార్ పెర్ఫార్మెన్స్ ఆకట్టుకుంది. ఈ జర్నీ వ్యక్తులు, భావోద్వేగాలు, అనుభవాలను ఎక్స్ ఫ్లోర్ చేస్తోంది. షీ ఈజ్ పొయెట్రి ఇన్‌ఎమోషన్ అనే ట్యాగ్‌లైన్‌కు టీజర్ యాప్ట్ అనిపించింది.

విశ్వనాథ్ రెడ్డి తన అద్భుతమైన సినిమాటోగ్రఫీ ద్వారా సినిమా ఎసెన్స్‌ని ప్రజెంట్ చేశారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ సోల్ కదిలించే స్కోర్ నెరెటివ్‌కి డెప్త్‌ని యాడ్ చేసింది.

నవీన్ యెర్నేని, వై. రవిశంకర్‌లు నిర్మిస్తున్నఈ సినిమా నిర్మాణ విలువలు టాప్ క్లాస్‌గా వున్నాయి. ఈ చిత్రానికి అరవింద్ మూలే ప్రొడక్షన్ డిజైనర్, శశాంక్ మాలి ఎడిటర్, బాబాసాయికుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

8 వసంతాలు షూటింగ్ పూర్తి కావస్తున్నందున మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లతో రాబోతున్నారు.

# ‘దో కమీనే’ సినిమా ప్రారంభం

టాలీవుడ్‌లో పలు సూపర్ హిట్ చిత్రాలను రూపొందించిన దర్శకుడు సముద్ర వారసులు అరుణ్ మహాశివ, రామ్ త్రివిక్రమ్ హీరోలుగా ‘దో కమీనే’ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. ‘షోలే’, ‘ఆర్‌ఆర్‌ఆర్’ కలిపితే ఎలా ఉంటుందో అలాంటి స్క్రిప్ట్‌తో ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రాన్ని హారిక సమర్పణలో చంద్ర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ చంద్ర పులుగుజ్జు నిర్మిస్తున్నారు. సముద్ర దర్శకత్వం వహిస్తున్నారు. తస్మయి, శ్రీరాధ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవంలో యాక్టర్స్ శ్రీకాంత్, సుమన్, దర్శకులు బిగోపాల్, ఎఎస్ రవికుమార్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి సుమన్ క్లాప్ నివ్వగా బి.గోపాల్ ఫస్ట్‌షాట్ డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా ..

డైరెక్టర్ వి సముద్ర మాట్లాడుతూ, పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా దో కమినే సినిమాను రూపొందిస్తున్నాం. నా మిత్రుడు చంద్ర ఈ సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. నవంబర్ 3వ వారం నుంచి దో కమీనే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. మా మూవీ రిలీజ్ అయ్యాక దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకుంటుందనే నమ్మకం ఉంది. అన్నారు.

నిర్మాత చంద్ర పులుగుజ్జు మాట్లాడుతూ, అందరికీ దసరా శుభాకాంక్షలు. మా చంద్ర క్రియేషన్స్ బ్యానర్‌లో దో కమీనే సినిమాను ఘనంగా లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. సముద్ర దర్శకత్వంలో ఒక మంచి మూవీతోమీ ముందుకు రాబోతున్నాం. మీ అందరి సపోర్ట్ కావాలని



కోరుతున్నామని అన్నారు.

హీరోయిన్ తస్మయ మాట్లాడుతూ, దో కమీనే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నాను. చాలా మంచి క్యారెక్టర్‌తో హీరోయిన్‌గా పరిచయం కావడం సంతోషంగా వుంది. అరుణ్, రామ్‌తో కలిసి నటించడం హ్యాపీగా వుంది. మీ అందరి సపోర్ట్ మా మూవీకి ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.

హీరో అరుణ్ మహాశివ మాట్లాడుతూ, హీరోగా నేను ఇండస్ట్రీకి రాగలనా అని అనుకునే వాడిని. చంద్రగారి ప్రొడక్షన్‌తో దో కమీనే సినిమా చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. చంద్రతోపాటు నాన్న సముద్రకి థాంక్స్ చెబుతున్నా. ప్రేక్షకులకుఏ అన్ని ఎలిమెంట్స్ అందించే సినిమా అవుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

నటి భవ్య మాట్లాడుతూ, దోకమినే సినిమాలో నటించే అవకాశం రావడం హ్యాపీగా వుది. అరుణ్, రామన, గీత, తస్మయి మేమంతా మంచి టీమ్‌లా వర్క్ చేయాలని అనుకుంటున్నాం. మీ బ్లెసింగ్స్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# ‘డియర్ కృష్ణ’ మూవీ పోస్టర్ లాంచ్



**పీఎన్‌బీ** సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ డియర్ కృష్ణ, పీఎన్ బలరామ్ రచయితగా, నిర్మాతగా ఈ సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు. ఈ కథకు దినేష్ బాబు డైలాగ్స్, స్కీన్ ప్లే, దర్శకత్వం వహించారు. అక్షయ్ హీరోగా పరిచయం అవుతున్న డియర్ కృష్ణ చిత్రంలో ప్రేమలు చిత్రం ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తున్నారు. వీరితో పాటు ఐశ్వర్య కూడా హీరోయిన్‌గా నటిస్తున్నారు. రియల్ ఇన్స్‌డెంట్స్‌ను ప్రేరణగా తీసుకొని పీఎన్ బలరామ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రాసుకున్నారు. హృదయాన్ని బరువెక్కించే ఓ విషాద సంఘటన, శ్రీకృష్ణున్నే నమ్మే ఒక భక్తుడు ఆ భారం అంతా ఆయనపై వేశారు. డాక్టర్లే ఏం చేయలేమన్న పరిస్థితుల్లో ఒక మిరాకిల్ జరిగింది. ఇలాంటి అద్భుతమైన కథ ఇతి వృత్తమే డియర్ కృష్ణ సినిమా సబ్జెక్ట్. నమ్మలేని నిజాలు కాదు. ఎవరూ ఊహించినలేని స్కీన్ ప్లే రాసిన ఆ భగవంతుడు శ్రీ కృష్ణుని దయతో ఈ సినిమా నిర్మించినట్లు పీఎన్ బలరామ్ పేర్కొన్నారు. ఈ చిత్రంలో ఎంతోమందికి స్ఫూర్తి ఉంటుంది అని, ఇదే సమయంలో యూత్ ఆకట్టుకునే అన్ని కమర్షియాల్ హంగులు ఈ సినిమాలో ఉన్నాయని, నేటితరం అభిరుచికి తగ్గట్టుగానే ఈ కథను తెరకెక్కించినట్లు డైరెక్టర్ దినేష్ బాబు తెలిపారు. ఈ దసరా సందర్భంగా డియర్ కృష్ణ పోస్టర్ లాంచ్ చేయడం ఆనందంగా ఉందని మేకర్స్ వెల్లడించారు. త్వరలోనే మంచి ఆప్డేట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# ఎపి సిఎం చంద్రబాబుకు కోటి రూపాయల చెక్‌లను అందజేసిన మెగాస్టార్ చిరంజీవి



**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా ఈ రోజు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలతో వరదలు సంభవించి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సినీ పరిశ్రమ తమ వంతుగా ప్రభుత్వానికి మద్దతుని ప్రకటిస్తూ విరాళాలను అందజేసింది. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న ప్రతీ సారి సినీ పరిశ్రమ నుంచి తనవంతు మద్దతుగా చిరంజీవి అండ్ ఫ్యామిలీ తెలియజేస్తుందనే సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి, ఆయన తనయుడు రామ్‌చరణ్ కలిసి తెలుగు రాష్ట్రాలకు తలో కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా చంద్రబాబుని కలిసి చిరంజీవి తన యాభై లక్షల రూపాయల చెక్‌తో పాటు, రామ్‌చరణ్ యాభైలక్షల రూపాయచెక్‌ను .. మొత్తం కోటి రూపాయల చెక్‌లను అందజేశారు.

# నందమూరి బాలకృష్ణ, బోయపాటి బిబి4 అక్టోబర్ 16న గ్రాండ్ ఓపెనింగ్

**గాడ్ ఆఫ్ మాసెస్** నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్‌లను పూర్తి చేసి ఇండియన్ సినిమా కాంబినేషన్‌లతో ఒకటిగా నిలిచారు. అత్యధిక వసూళ్ల రాబట్టి సింహా, లెజెండ్, అఖండ చిత్రాలతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్‌లను అందించిన తర్వాత ఈ మ్యాసీవ్ ఎపిక్ కాంబో మళ్లీ చేతులు కలిపింది.

బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో బిబి4 చిత్రం ఎన్‌బికె పుట్టిన రోజు సందర్భంగా అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ‘లెజెండ్’ నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట 14 రీల్స్ బ్యానర్‌పై బిబి4 ప్లస్ బ్యానర్‌పై బిబి4ని భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. ఎం తేజస్విని నందమూరి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

అక్టోబర్ 16న బిబి4 గ్రాండ్ లాంచ్ ఈవెంట్ జరగనున్నట్లు దసరా శుభ సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. లాంచింగ్ రోజు సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేయనున్నారు.

బిబి4 అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో, హై బడ్జెట్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా తెరకెక్కనుంది. బిబి4 ఇప్పటి వరకు బాలకృష్ణ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ.

నటీనటులు : గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ.

సాంకేతిక సిబ్బంది : రచన, దర్శకత్వం : బోయపాటి శ్రీను, నిర్మాతలు : రామ్ ఆచంట, గోపీ ఆచంట, బ్యానర్ : 14 రీల్స్ ప్లస్, ప్రజెంట్స్ : ఎం తేజస్విని నందమూరి, పీఆర్వో : వంశీ-శేఖర్, మార్కెటింగ్ : ఫస్ట్‌షో .

# లాంఛనంగా ప్రారంభమైన ‘నా నిరీక్షణ’

**పికాక్ మూవీ మేకర్స్** మీద పి. సంతోష్ రెడ్డి నిర్మాణంలో అమర్ దీప్ హీరోగా, లిపి గణేష్ కల్లపు హీరోయిన్‌గా సాయి వర్మ దాట్ల దర్శకత్వంలో రాబోతోన్న చిత్రం ‘నా నిరీక్షణ’. దసరా సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు గ్రాండ్‌గా జరిగాయి. నా నిరీక్షణ మూవీ పూజా కార్యక్రమాలకు దిల్‌రాజు, సురేష్‌బాబు, రాజా రవీంద్ర వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

సురేష్ బాబు ఆశీస్సులతో ఈ చిత్రం పూజా కార్యక్రమాలు గ్రాండ్‌గా జరిగాయి. ముహూర్తపు సన్నివేశానికి దిల్‌రాజు క్లాప్ కొట్టగా.. రాజా రవీంద్ర స్క్రిప్ట్ అందజేశారు. నిర్మాత గణపతి రెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. అనంతరం సురేష్ బాబు మాట్లాడుతూ.. నా నిరీక్షణ చిత్రానికి ఆల్‌ది బెస్ట్ తెలిపారు.

డైరెక్టర్ సాయి వర్మ దాట్ల మాట్లాడుతూ, ‘దసరా పండగ అయినా మా టీంను ఆశీర్వదించేందుకు వచ్చిన సురేష్ బాబు, దిల్‌రాజు, రాజా రవీంద్రకి థాంక్స్. సినిమా కథ గురించి ఇప్పుడే చెప్పలేను కానీ ఓ మంచి చిత్రాన్ని అయితే తీస్తున్నాను’ అని అన్నారు.

అమర్ దీప్ మాట్లాడుతూ, హీరోగా ఇది నా రెండో చిత్రం. బిగ్ బాస్ తరువాత సెలెక్ట్ చేసుకున్న ఫస్ట్ స్క్రిప్ట్ ఇది. దర్శక, నిర్మాతలు ఈ మూవీ మీదే ఏడు నెలలు పనిచేశారు. వారి వల్లే ఈ మూవీ ఇక్కడి వరకు వచ్చింది. నన్ను నమ్మి ఇంతమంచి అవకాశం ఇచ్చిన వారికి థాంక్స్’ అని అన్నారు.



లిపి గణేష్ కల్లపు మాట్లాడుతూ, ఇది నా రెండో చిత్రం ఇంత మంచి పాత్రను తనకు ఇచ్చిన నిర్మాతలకు థాంక్స్. ఆడియెన్స్ మా సినిమాను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.

చైతన్య వర్మ మాట్లాడుతూ, మా చిత్రాన్ని ఆశీర్వదించేందుకు వచ్చిన సురేష్ బాబు, దిల్‌రాజు, రాజా రవీంద్రకి థాంక్స్. ఇదివరకు నన్ను హిట్, ఝాన్సీ, సరెండర్ వంటి సినిమాల్లో చూశారు. ఈ చిత్రంలో నాకు మంచి పాత్ర లభించింది. మా చిత్రాన్ని ఆడియెన్స్ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ చిత్రానికి తిరుమలేష్ బండారు మాటలు అందిస్తుండగా.. వి. రవికుమార్ కెమెరామెన్‌గా పని చేయనున్నారు. శేఖర్ చంద్ర సంగీత సారథ్యంలో ఈ మూవీ రానుంది.

నటీనటులు : అమర్‌దీప్ చౌదరి, చైతన్య వర్మ, లిపి గణేష్ కల్లపు, రమ్య ప్రియ తదితరులు.



తమన్న

14-10Pg5.qxd:14-10Pg5.qxd 01/01/01 7:00 AM Page 1



# మాజీ మంత్రి, ఎన్సీపినేత సిద్ధిఖీ హత్య

### కుమారుని కార్యాలయంలో ఉండగా కాల్పులు జరిపిన దుండగులు

### ఆస్పత్రిలో చికిత్సపొందుతూ సిద్ధిఖీ మృతి

### తామే హత్య చేసినట్లు ప్రకటించిన లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్

### ఇద్దరు నిందితుల అరెస్టు



**ముంబయి, అక్టోబరు 13:** ఎన్సీపీ అజిత్‌వర్గం సీనియర్‌నాయకుడు సీనియర్ నేత సల్మాన్‌ఖాన్ స్నేహితుడు బాబా సిద్ధిఖీని హతనయచేసింది తామేనని లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌ప్రకటించింది. సిద్ధిఖీని శనివారం సాయంత్రం ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా పలువురు దుండగులు ఆతడిపై కాల్పులకు పాల్పడ్డారు. వెంటనే ఆయన్ను లీలావతి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

ఈకేసులో అరెస్టు అయిన హరియా నాకు చెందిన కర్నైల్‌సింగ్, యుపికి చెందిన ధర్మరాజ్ కశ్యప్ అనే ఇద్దరు నిందితులు తాము లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌కు చెందిన వారమని వెల్లడించినట్లు ఇప్పటికే పోలీసులు తెలిపారు. మూడో నిందితుడయిన యూపికి చెందిన శివ కుమార్‌ను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. సిద్ధిఖీని హత్యచేయడానికి నిందితులు కొన్ని నెలలుగా ప్రణాళికలు రచించారని, ఆయన కు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సిద్ధిఖీ నివాసం, కార్యాలయాలపై నిఘా పెట్టారని తెలిపారు. ఈ హత్య చేసినందుకుగాను ఒక్కొక్కరికి బిష్ణోయ్‌గ్యాంగ్ రూ.50వేల అడ్వాన్స్, మారణాయుధాలు ఇచ్చినట్లు తమ విచారణలో తేలినట్లు ముంబయి పోలీసులు తెలిపారు. బాంద్రా ఈస్ట్‌లోని షూటింగ్ స్పాట్‌లో వీరు సుమారు నెలరోజుల పాటు రెకీ నిర్వహించినట్లు చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో బాలివుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్‌ఖాన్ ఇంటివద్ద కాల్పులఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ఇది ట్రైలర్ మాత్రమే ముందుంది అసలు సినిమా అంటూ ఆనాడు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ పోస్టుపెట్టారు. తాజా ఘటన నేపథ్యంలో సల్మాన్ ఇంటివద్ద భద్రతను కూడా రెట్టింపు చేసారు. 15రోజుల క్రితమే బాబాకు ప్రాణహాని ఉందని ఆతడి సన్నిహితులు చెప్పడంతో ఆయనకు వైకేటగిరీ భద్రత కల్పించినట్లు పోలీసులు తెలిపారు. భద్రత ఉన్న నాయకుడికే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రతిపక్షనేతలు ఆందోళన వ్యక్తం చేసారు.

ఎన్సీపీనేత సిద్ధిఖీ హత్యఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ హత్యచాలా బాధాకరమైన అంశమని ఈ విషాద సమయంలో ఆయన కుటుంబసభ్యులకు మద్దతుగా ఉంటామని, మహారాష్ట్రలో శాంతిభద్రతలు పూర్తిగా విచ్ఛిన్నం అయ్యాయని ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

# కమలా హ్యారిస్ ఆరోగ్యం భేష్



### ఉపాధ్యక్షురాలి వ్యక్తిగత వైద్యుని ధ్రువీకరణ

**వాషింగ్టన్, అక్టోబరు 13:** అమెరికా ఉపాధ్యక్షురాలు డెమొక్రాట్ల అధ్యక్ష అభ్యర్థి కమలా హ్యారిస్ ఆరోగ్యంభేష్ అని అధ్యక్షురాలిగా విధులు నిర్వర్తించేందుకు ఫిట్‌గా ఉన్నారని ఆమె వైద్యుడు జాషువా సిమన్స్ వెల్లడించారు. హారిస్ దేశాధ్యక్షురాలిగా పనిచేసేందుకు శారీరకంగా మానసికంగా ఫిట్‌గానే ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు హారిస్ మెడకిల్ హిస్టరీ ప్రస్తుత స్థితికి సంబంధించి రెండుపేజీల లేఖను విడుదలచేసారు. యుఎస్ ఆర్మీ కల్నల్ ఫిజిషియన్ అయిన డాక్టర్ సిమన్స్ తాను మూడున్నరేళ్లుగా హ్యారిస్‌కు వైద్యుడుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. 59ఏళ్ల కమలా హ్యారిస్ ఆరోగ్యంగాచురుకైన జీవన శైలిని కొనసాగిస్తున్నారని ఆలేఖలో వివరించారు. తన విధులను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఫిట్‌నెస్ ఆమె కలిగి ఉన్నారన్నారు. కమలా హ్యారిస్‌కు అలర్జీ సమస్య ఉందని దీనికోసం ఆమె అలెర్జీ ఇమ్యునోథెరఫీ చేయించు కుంటున్నారన్నారు. కొన్నేళ్లుగా ట్రంప్ తన ఆరోగ్యానికి సంబంధించి పరిమితంగానే సమాచారం విడుదల చేస్తూ వస్తున్నారు. జులైలో తనపై హత్యాయత్నం జరిగినపుడు చెవికి బుల్లెట్ గాయం అయిన తర్వాతకూడా చాలా తక్కువ సమాచారమే ఇచ్చారు. ఈ నేపథ్యంలో తనవైద్యుడు రిలీజ్‌చేసిన లేఖను హ్యారిస్ ప్రచార అస్త్రంగా ఉపయోగించుకుని తన ప్రత్యర్థి ట్రంప్‌ను మరింత ఇరకాటంలోకి నెట్టే అవకాశంఉంది.



# ఖర్గే కుటుంబానికిచ్చిన ఐదెకరాలు తిరిగి ఇచ్చేందుకు నిర్ణయం

### కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తున్న ముడా స్కాం

**బెంగళూరు, అక్టోబరు 13:** కర్ణాటకలో ముడా స్కాం ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే కుటుంబం కీలక నిర్ణయం తీసుకుంది. ఖర్గే కుటుంబానికిచెందిన సిద్ధార్థ విహార్‌ట్రస్ట్‌కు గతంలో కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియాస్ డెవలప్‌మెంట్‌బోర్డు కేటాయించిన ఐదు ఎకరాల భూమిని తిరిగిఇచ్చేయాలనినిర్ణయించుకున్నారు. ప్రస్తుతంముడా స్కాంపై విచారణజరుగుతున్న నేపథ్యంలో ఖర్గే కుటుంబం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. రాహుల్ ఖర్గే నేతృత్వంలోని సిద్ధార్థ విహార్‌ట్రస్టుకు గతంలో కర్ణాటక ప్రభుత్వం బగలూరులోని హైటెక్ డెఫెన్స్ అండ్‌ఏరోస్పేస్ పార్క్ హార్డ్‌వేర్ సెక్టార్‌లో ఐదు ఎకరాలబూమిని మంజూరు చేయడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. ప్రభుత్వం అధికార దుర్వినియోగంచేస్తోందని బిజెపినేత అమిత్ మాలవీయ విమర్శించారు. కర్ణాటక ప్రభుత్వం ఐదెకరాల భూమిని సిద్ధార్థ విహార్ ట్రస్టుకు కేటాయించింది. ట్రస్ట్‌లో కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే ఆయన అల్లుడు రాధాకృష్ణ, కుమారుడు రాహుల్ ఖర్గే మొదలైనవారు ట్రస్టీలు. ఈస్థలం కేటాయింపుల్లో అవకతవకలు అవినీతిజరిగిందని ఆరోపిస్తూ దినేష్ కల్లహల్లి అనే వ్యక్తి కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్‌గెహ్లోత్‌కు అధికారికంగా ఫిర్యాదుచేసారు. కాగా ఈ విషయంపై కర్ణాటక పరిశ్రమల శాఖమంత్రి ఎంబిపాటిల్ మాట్లాడుతూ రాహుల్ ఖర్గే దరఖాస్తుప్రకారం అర్హతలు పరీక్షించిన తర్వాతనే మెరిట్ ఆధారంగా భూమిని కేటాయించినట్లు వెల్లడించారు. కర్ణాటక రాజకీయాల్లో ఇపుడు ముడా స్కాం ప్రకంపనలు రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ స్కాంలో చిక్కుకున్న సీఎం సిద్ధరామయ్యపై తాజాగా ఈడీ మనీలాండరింగ్‌కేసు నమోదుచేసిన సంగతి తెలిసిందే.

# ఆర్జీకర్ వైద్యులకు పెరుగుతున్న మద్దతు

### మరో 77 మంది డాక్టర్లు మూకుమ్మడి రాజీనామాకు హెచ్చరిక

**కోల్‌కత్తా, అక్టోబరు 13:** ఆర్జీకర్ ఆసుపత్రి వైద్య కళాశాలలో వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటన పశ్చిమబెంగాల్‌ప్రభుత్వాన్ని కుదిపేస్తున్న సంగతి తెలిసిందే. బాధితురాలికి న్యాయంచేయాలంటూ జూనియర్ వైద్యులుచేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు అపూర్వమద్దతు లభిస్తోంది. ఇప్పటికే ఆర్జీకర్ ఆసుపత్రి సహా పలు ప్రభుత్వ ఆసుపత్రులకు చెందిన సుమారు 200 మందికిపైగా సీనియర్ వైద్యులు తమ సంఘీభావం ప్రకటించి మూకుమ్మడి రాజీనామాలుచేయగా తాజాగా మరో 77 మంది వైద్యులు అందుకు సిద్ధం అయ్యారు. ఈ మేరకు కల్యాణ `జెఎన్‌ఎం ఆసుపత్రికి చెందిన 77 మంది వైద్యులు పశ్చిమ బెంగాల్ ఆరోగ్యవర్సిటీ రిజిస్ట్రార్‌కు పంపిన ఈమెయిల్‌లో తమ నిర్ణయాన్ని వెల్లడించారు. ఈనెల 14వ తేదీవరకూ అంటే సోమవారం వరకూ గడువు ఇచ్చామని ఈలోగా డిమాండ్లు పరిష్కరించకపోతే తమ విధులు నిలిపివేస్తామని హెచ్చరించారు.

జూనియర్ డాక్టర్ల నిరవధిక నిరాహార దీక్షకు సంఘీభావం తెలపడంతోపాటు వారి ఆరోగ్యం క్షీణిస్తుండటంపై ఆందోళన వ్యక్తంచేస్తూ ఈనిర్ణయం తీసుకున్నట్లు వైద్యులు రిజిస్ట్రార్‌కు పంపిన ఈమెయిల్‌లో వెల్లడించారు. అలాగే పనిచేసే చోట తాము ఎదుర్కొంటున్న మానసిక ఇబ్బందులు ప్రస్తుత పరిస్థితుల్లో పనిచేయలేకపోవడం వెనుక ఉన్న కారణాలను సైతం ప్రస్తావించారు. జూనియర్ వైద్యుల డి మాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసారు. బాధితురాలికి న్యాయంచేయడంతో పాటు ఆరోగ్య కార్యదర్శి ఎన్ఎస్ నిగంను తక్షణమే తొలగించడంపనిచేసే చోట భద్రతా చర్యలు తీసుకోవడం వంటి డిమాండ్లను అక్టోబరు 14లోగా పరిష్కరించాలని లేదంటే అధికారికంగా తాము మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు.

ఇదే అంశంపై ఇప్పటికే పలు వురు వైద్యులు మూకుమ్మడి రాజీనామాలు పంపించగా అవి చెల్లవని ప్రభుత్వం ప్రకటించింది. సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా వ్యక్తిగతంగా వైద్యులు రాజీనామాలు చేయాలని సూచించింది.

# ప్రపంచదేశాల్లో మార్పును తెచ్చేనేత మోడీ

### ఆయన నాకు అత్యంత సన్నిహిత స్నేహితుడు: తన తాజా పుస్తకంలో బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్





**లండన్, అక్టోబరు 13:** బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ భారత ప్రధాని నరేంద్రమోడీ గురంచి ఓ పుస్తకంలో రాసిన పలు విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ప్రపంచ దేశాల్లో మార్పును తీసుకువచ్చే ఉన్నతమైన వ్యక్తిగా మోడీని ఆయన అభివర్ణించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇటువంటి నేత ఎంతో అవసరమని పేర్కొన్నారు. కాగా ఈ పుస్తకం త్వరలో యుకెలో విడుదల కానుంది. 'అన్‌లీష్‌డ్' పేరిట బోరిస్ జాన్సన్ రాసిన పుస్తకంలో ఆయన తన రాజకీయ జీవితం గురించి ప్రస్తావిస్తూ ప్రధాని మోడీతో సమావేశమైన వివిధ సందర్భాల గురించి వివరించారు. మోడీతో తన మొదటి సమావేశం గురించి రాస్తూ ఆయనను కలిసినప్పుడు తాను అలౌకిక భావనకు గురవుతానని పేర్కొన్నారు. తనకున్న అత్యంత సన్నిహిత మిత్రుల్లో మోడీ ఒకరని తెలిపారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా-వాణిజ్య ఒప్పందాలకు ఆయనే పునాది వేశారన్నారు. '2022లో నేను పలు వివాదాల్లో చిక్కుకున్నాను. వీటిపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. కానీ.. రిషి సునాక్ నాకు ద్రోహం చేశారు. ఆయన కారణంగానే సొంత పార్టీ నేతలు కూడా నాకు దూరమయ్యారు' అని బోరిస్ జాన్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక తన మాజీ భార్య మెరీనా వీలర్ సిక్కు వారసత్వ కుటుంబానికి సంబంధించిన వారని ఆయన వెల్లడించారు. ఇదే పుస్తకంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై బోరిస్ చేసిన సంచలన ఆరోపణలు ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. నెతన్యాహు ఓసారి తన వ్యక్తిగత బాత్‌రూమ్‌ను ఉపయోగించారని ఆ తర్వాత అందులో మాటలు వినే పరికరాలు అమర్చి ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. తాను బ్రిటన్ విదేశాంగమంత్రిగా ఉన్నప్పుడు ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్తలు నెలకొంటున్న వేళ ఈ విషయం కీలకంగా మారింది.

# మైసూరు దసరా వేడుకల్లో 'వజ్రముష్టి కళగ' ప్రత్యేకం



**బెంగళూరు, అక్టోబరు 13:** కర్ణాటకలోని రాచనగరి మైసూరు దసరా ఉత్సవాలకు దేశవ్యాప్తంగా ఎంతో పేరుంది. దాదాపు 400 యేళ్ల చరిత్ర వీటి సొంతం. ఈ యేడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలను తిలకించేందుకు దేశ విదేశాల నుంచి వేలాది మంది పర్యాటకులు తరలివచ్చారు. మైసూరు దసరా వేడుకల్లో 'వజ్రముష్టి కళగ' అనే సంప్రదాయ కుస్తీపోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పురాతన కాలం నుంచి ఆచారంగా వస్తున్న 'వజ్రముష్టి కళగ' పోటీల్లో జెట్టి వర్గానికి చెందిన వారు పాల్గొంటారు. మైసూరు రాజభవనం ప్రాంగణంలో నిర్వహించే ఈ పోటీల్లో.. తమ పోరాట నైపుణ్యాలను ప్రదర్శించారు.

మైసూరు, బెంగళూరు, చామరాజనగర్, చెన్నపట్న ప్రాంతాలకు చెందిన నలుగురు నైపుణ్యం కలిగిన మల్లయోధుల మధ్య ఈ పోరు సాగుతుంది. దీఇన మూలాలు మహాభారత కాలంలో ఉన్నాయి. అప్పట్లో శ్రీకృష్ణుడు ఈ పోటీలు నిర్వహించినట్లు ఇతిహాసాలు చెబుతున్నాయి. అయితే, ప్రస్తుతం ఇది రాష్ట్రంలోని రాజ కుటుంబాల్లో ఓ సంప్రదాయంగా మిగిలిపోయింది. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం గజరాజులతో జంబూ సవారీ నిర్వహించారు. ఈ యేడాది అక్టోబరు 3న ప్రారంభమైన దసరా ఉత్సవాలు సంబూ సవారీతో ముగిశాయి.

మైసూరు దసరా ఉత్సవాలు ప్రథమంగా క్రీ.శ. 1610లో ఆరంభమయ్యాయని, వడయార్ పాలకులు ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారని చరిత్ర చెబుతోంది. క్రీ.శ.1659లో ఆనాటి దొడ్డ దేవరాజు చాముండేశ్వరి దేవాలయాన్ని పునరుద్ధరించి, కొండపైకి వెళ్లటానికి మెట్లు నిర్మించినట్లు శాసనాల్లో లిఖితమైంది. ఈ ఉత్సవాల్లో చాముండేశ్వరీదేవిని తొమ్మిది అవతారాలలో అలంకరించి పూజలు చేయడం అనవాయితీ. చారిత్రక ఆధారాలను బట్టి చాముండేశ్వరి పుణ్యక్షేత్రాన్ని 12వ శతాబ్దంలో హోయసల పాలకులు నిర్మించారు. ఈ ఆలయ గోపురాన్ని దాదాపు 17వ శతాబ్దంలో విజయ నగర పాలకులు నిర్మించారట. 1659లో మూడువేల అడుగుల కొండ శిఖరానికి వెయ్యి మెట్లతో మార్గాన్ని ప్రారంభించారు. మైసూరు సామ్రాజ్యాన్ని పరిపాలించిన ముస్లిం పాలకుడు హైదర్‌అలీ చాముండేశ్వరి అమ్మ వారికి అనేక ఆభరణాలు, వస్త్రాలు సమర్పించారని, ఈ సంప్రదాయాన్ని ఆయన కుమారుడు టిప్పుసుల్తాన‌న కూడా కొనసాగించారని చరిత్ర కథనం. నవరాత్రి ఏడో రోజు చాముండీదేవి ఆలయానికి సకల ఆభరణాల్ని అలంకరించటం సంప్రదాయం. ఆ రోజు రాత్రి నుంచి 12 రోజులు సర్వాభరణాలతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరిస్తారు. భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకే కాకుండా, సంగీత, సాహిత్య, సాంస్కృతిక సంప్రదాయాలకు కూడా ఈ దసరా ఉత్సవాలు వేదికలవుతాయి.

# ఇజ్రాయెల్‌కు సాయం చేస్తే మాపై దాడి చేసినట్టే

### అమెరికా మిత్ర దేశాలకు ఇరాన్ హెచ్చరిక



**టెహ్రాన్, అక్టోబరు 13:** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఎప్పుడు, ఎలాంటి ఉపద్రవం వచ్చిపడుతుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకున్నారు. ఈ తరుణంలో అమెరికా మిత్రదేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా గానీ ఇజ్రాయెల్‌కు సాయం చేస్తే ఇరాన్‌పై దాడికి పాల్పడినట్లేనని, అలాంటి పరిస్థితులే ఎదురైతే టెహ్రాన్ కూడా తీవ్రంగా స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతిస్తున్న నేపథ్యంలో దాని మిత్ర దేశాలకు ఇరాన్ ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. సాయం చేసే ముందు.. ఆ తర్వాత చోటు చేసుకోబోయే పరిణామాలను కూడా తెలుసుకోవాలని హితవు పలికింది. తమ శత్రుదేశానికి సహకరిస్తే.. తమే దాడి చేసినట్లుగానే భావిస్తామని, అందుకు ప్రతిచర్యగా టెహ్రాన్ కూడా దాడులు ఉద్ధృతం చేస్తుందని ఇరాన్ స్పష్టం చేసింది. హెజ్‌బొల్లాపై విచక్షణారహితంగా దాడులు చేస్తూ.. ఆ సంస్థకు చెందిన కీలక నేతలను హతమార్చిన ఇజ్రాయెల్‌పై దాడికి దిగినట్లు ఇటీవల ఇరాన్ ప్రకటించింది. ఇన్నాల్లూ హమాస్, హెజ్‌బొల్లాకు పరోక్షంగా సాయం చేస్తూ వచ్చిన ఇరాన్.. ప్రత్యక్ష యుద్ధంలోకి దిగేసరికి ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్న అగ్రదేశం అమెరికా, ఇరాన్‌ను కట్టడి చేసేందుకు ఆ దేశంపై ఆంక్షలు విధించింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడికి ప్రతిస్పందనగా, ఇరాన్‌కు నిధులు వచ్చే మార్గాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇరాన్‌కు చెందిన పెట్రోలియం, పెట్రోకెమికల్ రంగాలపై యుఎస్ ఆంక్షలు పెంచినట్లు ట్రెజరీ డిపార్టుమెంట్ తెలిపింది. ఈ క్రమంలోనే 16 సంస్థలను, 17 నౌకలను బ్లాక్ ప్రాపర్టీగా గుర్తించినట్లు వివరించింది. ఇవి నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీకి మద్దతుగా ఇరానియన్ పెట్రోలియం, పెట్రోకెమికల్ ఉత్పత్తులను రవాణా చేస్తున్నట్లు ఆరోపించింది.



# ఉత్తరాఖండ్‌లో రైల్వేట్రాక్‌పై సిలిండర్


**డెహ్రాడూన్, అక్టోబరు 13:** రైలు ప్రమాదాలే లక్ష్యంగా ఇటీవల వరుసగా వెలుగుచూస్తున్న ఘటనలు తీవ్ర అందోళన కలిగిస్తున్నాయి. ఉత్తరఖాండ్‌లోని రూర్కీ సమీపంలో రైల్వే ట్రాక్‌పై ఎల్పీజీ సిలిండర్‌కనిపించడం కలకలం రేపింది. వెంటనే గూడ్స్‌రైలు లోకోపైలట్ అప్రమత్తం కావడంతో ప్రమాదం తృటిలో తప్పింది. ఉత్తర రైల్వే సిపిఆర్ఓ అధికారి వివరాల ప్రకారం లలాండౌర్, ధంధేరా స్టేషన్లమధ్య ఉదయం 6.35 గంటలకు ఈఘటన వెలుగు చూసింది. గూడ్స్ రైలు స్టేషన్ సమీపానికి వస్తుండగా లోకోపైలట్ పట్టాలపై ఎల్పీజీ సిలిండర్ ఉండటాన్ని గమనించారు. వెంటనే అధికారులను అప్రమత్తం చేసారు. సిలిండర్‌ను ఘటనా స్థలానికి దూరంగా తీసుకెళ్లిపరి శీలించగా అది ఖాళీది అని తేలింది. స్థానిక పోలీసులు జీఆర్‌పి అధికారులు కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంబించారు. ఇటీవల ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్; రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల్లో ఇలాంటి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. యుపిలోని లలిత్‌పూర్‌లో రైల్వే ట్రాక్‌పై ఇనుపరాడ్లను ఉంచి రైలుపట్టాలు తప్పించేందుకు ప్రయత్నించిన నిందితుడిని పోలీసులు అరెస్టుచేసారు. అలాగే కాన్పూర్‌లోని రైలుపట్టాలపై గ్యాస్ సిలిండర్‌ను గుర్తించడంతో పెద్దప్రమాదం తప్పింది. మధ్యప్రదేశ్‌లోని బుర్హన్‌పూర్‌లో ఆర్మీసిబ్బందితో ఉన్న రైలును పేల్చేందుకు కుట్రలుజరిగాయి. రైల్వేట్రాక్‌పై ఉంచిన పేలుడు పదార్థాలు అధికారులు గుర్తించారు. గుజరాత్‌లోని బొటాడ్‌లో పట్టాలపై ఇపుపముక్కను ఉంచిన ఇద్దరు వ్యక్తులను అధికారులు అరెస్టుచేసారు. వరుస ఘటనల నేపథ్యంలో లోకోపైలట్లు అప్రమత్తంగా ఉండటంతో ప్రమాదాలనునివారించగలిగారు. ఆర్పీఎఫ్, జీఆర్‌పి పోలీసులు రైల్వేట్రాక్‌లపై నిఘా పెంచారు.

# చెత్తకుప్పలో పడిన చిన్నారిని దత్తత తీసుకున్న ఎస్ఐ దంపతులు

**ఘజియాబాద్, అక్టోబరు 13:** తల్లి ఒడిలో బోసి నవ్వులుకురిపిస్తూ ఇంటికి కళగా ఉండే పసికందు చెత్తకుప్పలో గుక్కపట్టి ఏడుస్తుండటం అందరినీ కలిచివేసింది. ఘజియాబాద్‌లో ఈచిన్నారి ఏడ్పులు విన్న వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకుని చిన్నారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసుల సంరక్షణలో ఉన్న చిన్నారి కుటుంబీకుల ఆచూకీకోసం ఎన్ని ప్రయత్నాలుచేసినా వివరాలు రాలేదు.

దీనితో చిన్నారిపరిస్థితినిచూసి చలించిన సబ్ ఇన్‌స్పెక్టర్ పుష్పేంద్రసింగ్ దంపతులు దత్తతతీసుకోడానికి ముందుకు వచ్చారు. 2018లో తమకు వివాహం అయినా ఇప్పటికీ పిల్లలులేరని, విజయదశమినాడు స్వయంగా దుర్గమ్మే ఈ చిన్నారి రూపంలో తమ ఇంటికి వచ్చిందని సంతోషించారు. చిన్నారి దత్తతకోసం ఎస్ఐ ఆతడి భార్య రాశి చట్టప రమైన ప్రక్రియను ప్రారంభించారని ఇన్‌స్పెక్టర్ అంకిత్‌చౌహాన్ తెలిపారు. ప్రస్తుతం శిశువు ఆ దంపతుల సంరక్షణలోనే ఉందని తెలిపారు.

# 16న జమ్ముకాశ్మీర్ సిఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణం



**శ్రీనగర్, అక్టోబరు 13:** జమ్ముకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా ఈనెల 16న ముఖ్యమంత్రిగా మళ్లీ ప్రమాణ స్వీకారంచేయనున్నారు. బుధవారం తానుప్రమాణం చేయనున్నట్లు స్వయంగా అయనే చెప్పారు. గడచిన ఆరేళ్లుగా రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్ముకాశ్మీర్ అధికరణం రద్దయిన తర్వాత జరిగిన తొలిసారిఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌ల కూటమి భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీనికితోడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలు కూడా నేషనల్ కాన్ఫరెన్స్‌కు మద్దతివ్వడంతో ఎన్సీకి మద్దతుపెరిగింది. గతంలో ప్రతి కార్యాచరణ కూడా ఫ్యాక్స్‌ద్వారానే అమలయ్యేదని, ప్రభుత్వం ఏర్పాటు కూడా ఫ్యాక్స్‌ద్వారానే ప్రయత్నించారని, ఫ్యాక్స్‌మెషిన్ పనిచేయనిపక్షంలో మాకు ఇతర ప్రణాళికలున్నాయని ఆయన అన్నారు. ఇపుడు జమ్ముకాశ్మీర్‌లో మౌలికవనరులు మెరుగుపరుచుకోవాల్సిన `అవసరం ఉందని ముందు మనం క్రికెట్ స్టేడియంను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. దసరా, ఆదివారం శెలవులు కావడంతో సోమవారం ముఖ్యమంత్రి ప్రమాణ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తిచేస్తామని అన్నారు. అన్నీ అనుకూలించి దైవానుగ్రహం ఉంటే బుధవారం ప్రమాణస్వీకారం జరుగుతుందని అన్నారు. శ్రీనగర్‌లోని క్రికెట్‌స్టేడియంలో లెజెండ్స్ లీగ్‌క్రికెట్ టోర్నీ వీక్షించిన సందర్భంగా ఒమర్ మీడియాతోమాట్లాడారు. 2018లో ప్రభుత్వం ఏర్పాటులో ఫ్యాక్స్‌మెషిన్ ప్రహసనంపై ప్రశ్నించిన మీడియాకు ఆయనవిచిత్రంగా జవాబిచ్చారు. ప్రతి అంశం కూడా ఫ్యాక్స్ ద్వారానే జరిగేదని, ప్రభుత్వం ఏర్పాటుకూడా ఫ్యాక్స్ ద్వారానే జరిగిపుడు ఒకవేళ ఫ్యాక్స్ పనిచేయకపోతే మాకు ఇతరత్రా ప్లాన్లు ఉన్నాయని అన్నారు.

# దుర్గాపూజమండపం వద్ద కాల్పులు: నలుగురికి తీవ్ర గాయాలు



**పాట్నా, అక్టోబరు 13:** దుర్గాపూజా మండపం వద్ద కాల్పుల ఘటన దుమారం రేపింది. బైక్‌లపై వచ్చిన దుండగులు విచక్షణా రహితంగా కాల్పులుజరిపారు. ఈ సంఘటనలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ మండపం వద్దకు చేరుకున్నారు. బీహార్‌లోని భోజ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం తెల్లవారుజామున అర్వాలోని దుర్గాపూజా పాండల్‌వద్దకు గుర్తుతెలీని వ్యక్తులు రెండు బైకులపై వచ్చారు. అక్కడున్నవారిపై గన్స్‌తో కాల్పులుజరిపి పారిపోయారు. దీనితో అక్కడున్న స్థానికులు భయపడి పరుగులుతీసారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే పాండల్‌వద్దకు చేరారు. కాల్పుల్లో గాయపడిన వారిని 19 ఏళ్ల అర్మాన్ అన్సారీ, 26 ఏళ్ల సునీల్‌కుమార్ యాదవ్, 25 ఏళ్ల రోషన్‌ఖుమార్, సిపాహి కుమార్‌గా గుర్తించారు. అర్మాన్ వీపు, సునీల్ ఎడమచేయి, రోషన్ కుడిమోకాలికింద, సిపాహి నడుముపై కాల్పుల గాయాలయ్యాయి. వీరిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అం దిస్తున్నారు. మరోవైపు కాల్పుల ప్రాంతంనుంచి రెండు బుల్లెట్‌క్యాట్రిడ్జ్‌లను పోలీసులు రికవరీచేసారు. కేసునమోదుచేసి నిందితులను గుర్తించేందుకు ఆప్రాంతంలోని సిసిటివి ఫుటేజిలు పరిశీలన చేస్తున్నారు. దుర్గాపూజ మండపం వద్ద కాల్పులు ఎవరు ఎందుకు జరిపారన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఇజ్రాయెల్‌పై 9/11 తరహా దాడులకు హమాస్ కుట్రలు

**బీరూట్, అక్టోబరు13:** ఇజ్రాయెల్‌పై గత ఏడాది అక్టోబరు ఏడో తేదీనాటి దాడికి ముందే ముంబయి 9/11 తరహా భారీ దాడులుచేయాలని కుట్రలు పన్నిందని కొత్త ప్రచారం వెలుగులోకి వచ్చింది. ఈమేరకు అంతర్జాతీయ పత్రికలు కథనాలుప్రచురించాయి. హమాస్ రాజకీయ సైనిక విభాగాలు రెండేళ్లుగా వరుసగా జరిపిన సమావేశాల మినిట్స్‌లో ఈప్లాన్లు పొందుపరిచి ఉన్నాయి. ఈమేరకు ఇరాన్ అధికారులతో హమాస్ నేత యాహ్యాసిన్వార్ సంభాషణలను కూడా గుర్తించారు. వీటిని ఐడిఎఫ్ బలగాలు ఆంగ్లపత్రికలకు అందించాయి. ఒక అమెరికా పత్రిక ఈ పది సమావేశాల మినిట్స్‌ను ప్రచురించింది. సిన్వార్‌తోపాటు ఆతడి సోదరుడు వమ్మద్ డెయిఫ్, మార్వన్ ఇస్సా వీటికి హాజరయ్యారు. ఇజ్రాయెల్‌పై దాడులకు రైల్వేలు, బోట్లు, గుర్రపు బగ్గీలను వినియోగించాలని వారుప్లాన్‌చేసారు. 2021లో అలీఖమేనీ సహా ఇరాన్ కీలక నాయకులను సిన్వార్‌కలిసినట్లు తేలింది. అదనపు ఆర్థిక మద్దతుతోపాటు సైనిక సాయం కూడా కోరారు. ఖుడ్స్ చీఫ్ ఇస్మాయిలీ ఖానీతో ఆతడు సంప్రదింపులు జరిపినట్లు తేలింది. హమాస్‌వద్ద ఇజ్రాయెల్‌లోని వివిధ ప్రాంతాలకు సంబంధించి 17వేల ఫోటోలు లభించాయి. వీటినిడ్రోన్లు, శాటిలైట్లు తీసినట్లు తెలుస్తోంది కొన్నింటిని సామాజిక మాధ్యమాల నుంచి సేకరించింది. టెల్ అవీవ్‌లోని 68 అంతస్తులభవనం మోషె అవివ్ ఇజ్రాయిల్ టవర్‌పై దాడులుచేసి నేలమట్టం చేయాలని హమాస్ దళాలు కుట్రలు పన్నినట్లు తేలింది.

# బాలికలకు కత్తులు పంపిణీ చేసిన బిజెపి ఎమ్మెల్యే మిథిలేష్ కుమార్

**పాట్నా, అక్టోబరు 13:** అమ్మాయిలను తాకిన దుర్మార్గులచేతులు నరకాలని బిజెపి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విజయదశమి సందర్భంగా బాలికలకు కత్తులను ఆయన పంపిణీచేసారు. అలాగే పలు దుర్గా పూజా మండపాలవద్దకూడా కత్తులను పంచారు. బీహార్‌లోని సీతామర్హి జిల్లాలో ఈసంఘటన జరిగింది. విజయదశమి వేడుకల సందర్భంగా సీతామర్హి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే మిథిలేష్‌కుమార్ ఒకదుర్గామాతా పూజామండపం వద్ద ఆయుధలు, గన్స్, కత్తులకు ఆయుధపూజ నిర్వహించారు. కాలేజి, స్కూలు పిల్లలకు కత్తులను పంపిణీచేసారు. ఏ దుర్మార్గులయినా మన సోదరీమణులను తాకడానికి ధైర్యంచేస్తే వారిచేతులను ఈ కత్తితో నరకాలని బిజెపిఎమ్మెల్యే మిథిలేష్‌కుమార్ పిలుపునిచ్చారు. దుర్మార్గుల చేతులు నరికే సామర్థ్యాన్ని మన సోదరీమణులు కలిగి ఉండాలి. అవసరమైతే నేను మీరంతా కూడా దీనిని చేయాలి. మన సోదరీమణులపై చెడు ఉద్దేశం ఉన్న దుర్మార్గులందరినీ నాశనం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ దిశగా తాను చేస్తున్న కార్యాచరణకు ప్రజలు మద్దతు ఇవ్వాలని మహిళలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. మరోవైపు నవరాత్రుల సందర్భంగా పలు దుర్గామాతా పూజా మండపాలను బిజెపి ఎమ్మెల్యే మిథిలేష్ కుమార్ సందర్శించారు. రామాయణం పుస్తకంతోపాటు కత్తులను పలు వురికి పంపిణీచేసారు. ఈవిడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బిజెపి ఎమ్మెల్యే వైఖరిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.



శ్రీకాళహస్తిలో అమ్మవారి పారువేట ఉత్సవంలో పాల్గొన్న జిసి చంద్రశేఖర్ ఆజాద్

## శ్రీకాళహస్తిలో ముగిసిన దసరా మహోత్సవాలు

**శ్రీకాళహస్తి, అక్టోబరు 13 ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలో గత పదిరోజులుగా నిర్వహించిన దసరా మహోత్సవాలు ముగిసాయి. శనివారం రాత్రి ఉత్సవాలు ముగియగా ఆ రోజు రాత్రి అమ్మవారి 'పారువేట ఉత్సవాన్ని' ఈ ఏడాది శోభాయామానంగా నిర్వహించారు. మొదటి సారి పట్టణంలో ఉత్సవంతోపాటు ఆలయ ఇఒ ఎస్ వి చంద్రశేఖర్ ఆజాద్ వారి సిబ్బందితో పాల్గొనటం తో ప్రజల ప్రసంశలందుకున్నారు. ఉత్సవాలకు ఈ ఏడాది ఆయన అత్యంత ప్రాధాన్యత కల్పించారు. కాగా ఆదివారం కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసి శాంతి అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారు, ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయం, సంతమైదానంలోని అంకాళమ్మ ఆలయం, కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారు భాస్కరపేటలోని నల్లగంగమ్మల అమ్మవారు, ఉప్పువీధి, బజారువీధుల్లో వెలసిన వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. కాగా వేడాం గ్రామంలో వెలసిన దక్షిణకాళికాదేవి ఇక కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో విశేష అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పారువేట ఉత్సవంలో ఇఒ ఎస్ వి చంద్రశేఖర్ ఆజాద్‌తో పాటు డిప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ శ్రీహరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్‌లు పాల్గొనటం ప్రత్యేకంగా మారింది.



రణస్థలం సీహెచ్‌సీ ఆసుపత్రి, సర్వే చేస్తున్న శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ సురేఖ

## రణస్థలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సర్వే

### ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌పై ప్రశంసల వెల్లువ



**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 13 ప్రభాతవార్త :** డిగ్రీ కళాశాల మంజూరు కొరకు సుమారు 20ఏళ్లుగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు. డిగ్రీ కళాశాల లేకపోవడం వలన ఈ నియోజవర్గానికి చెందిన విద్యార్థులంతా సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యాభాసం చేయాల్సి వస్తుంది. ఇలా ఎన్నో ఏళ్లుగా నియోజవర్గ ప్రజల కల త్వరలో సాకారం కానుంది. రణస్థలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ సురేఖ ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుతో కలిసి ఫీజుబిలిటీ సర్వే చేశారు. దింతో రణస్థలంలో డిగ్రీ కళశాల వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభం కానుందని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు. అలాగే రణస్థలం సీహెచ్‌సీ ఆసుపత్రి 30పడకల ఆసుపత్రిగా సేవలందిస్తుంది. ఈ ఆసుపత్రి త్వరలో 100పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా సేవలందించేందుకు సిద్ధం కానుంది. సీహెచ్‌సీ ఆసుపత్రి ప్రాంతీయ ఆసుపత్రిగా గుర్తింపు పొందితే ఈ నియోజకవర్గ ప్రజలకే కాకుండా పక్క జిల్లా అయిన విజయనగరం జిల్లాలో కొన్ని మండలాల ప్రజలకు వైద్య సేవలు అందే అవకాశం ఉంది. ఇలా ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రజల చిరకాల కల నెరవేరుతుండటంతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును నియోజకవర్గ ప్రజలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ఇఆర్ అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ నిత్యం ప్రజలతో ఆయన మమేకమై ప్రజా సమస్యల పరి ష్కారానికి కృషి చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఆయనపై అభినందనలు కురిపిస్తున్నారు. ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఆయన కృషి చేయడంతో పాటు ప్రతీ గ్రామాన్ని ఆయన సం దర్శించి సమస్యలను తెలుసుకొని అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేయడంతో నియోజకవర్గ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## జగన్‌పై కోపాన్ని లడ్డూపై చూపించారు: సిపిఐ నారాయణ

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌పై ఉన్న కోపాన్ని లడ్డూపై చూపించారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం రాజ్యాంగానికి విరుద్ధం రాజకీయంగా ఆర్ఎస్ఎస్‌కు ఉపయోగపడిందని తెలిపారు. మద్యంలో హోల్‌సేల్ లిక్కర్ మాఫియాగా జగన్ దోచుకున్నాడు ఇపుడు టీడీపీ, వైసీపీ సిండికేట్‌గా ఏర్పడి ఆరాచకం చేయబోతున్నారన్నారు. మద్యాన్ని ఆదాయ వనరుగా చూడకూడదు. ప్రభుత్వం మారింది అప్పుడు నల్లగడ్డం, ఇపుడు తెల్లగడ్డం వచ్చిందని తెలిపారు. ప్రత్యేక హోదా గురించి చంద్రబాబు మాట్లాడకుండా సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని అన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉచిత ఇసుక ఎక్కడా దొరకడం లేదని విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతల అహంభవం వల్లే సులభంగా విజయం సాధించాల్సిన హర్యానాలో ఆ పార్టీ ఓడిపోయిందన్నారు. జాతీయ రహదారుల సర్వీస్ రోడ్డు కోసం రైతులు భూములు ఇచ్చారని తెలిపారు. ఆ రైతులు తమ పొలాలకు వెళ్లకుండా రోడ్డుకు గోడ కడుతున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఏపీలో కూడమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలే అయింది చంద్రబాబు దగ్గర మాయలు, మంత్రాలు లేవు అపుడే కూటమి ప్రభుత్వం హడావిడి చేయడం కరెక్ట్ కాదని నారాయణ పేర్కొన్నారు.

## మద్యం టెండర్ దారులకు జెసి ప్రభాకర్‌రెడ్డి మాస్ వార్నింగ్



### మండలానికి 15 శాతం వాటా ఇవ్వాల్సిందే

### తాడిపత్రి అభివృద్ధే మా లక్ష్యం

**అనంతపురం, అక్టోబరు 13 ప్రభాతవార్త బ్యూరో:** మాజీ మంత్రి, సీనియర్ నేత జేసి దివాకర్‌రెడ్డి సోదరుడైన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి మద్యం టెండర్ దారులకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు మండలానికి చెందిన పలువురు మద్యం టెండర్‌దారులను హెచ్చరిస్తూ మాస్ వార్నింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం టెండర్ దక్కించుకున్న వారు ఎవరైనా 15పైసలు వాటా నిధులు ఆదాయంలో మండలానికి ఇవ్వాల్సిందే. ఇందుకు మేము ఎలాంటి పెట్టుబడి పెట్టం. 20పైసలు వాటా డబ్బులు జేసి ప్రభాకర్‌రెడ్డికి ఇవ్వాల్సిందే..ఇందుకైతే ఎంతనా పెట్టుబడి పెడతాం. ఇందుకు ఎన్ని కోట్లైనా పెట్టుబడి ఇస్తాం, ఇష్టానుసారం ఇతర నియోజకవర్గం వారు కూడా ఎట్లా టెం డర్లు దాఖలు చేస్తారు, రేయ్..ఊర్లు వదలాల్సిందే.. మీరో మేమో తేల్చుకుందామంటూ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి ఒక వీడియో ద్వారా హెచ్చరికలు జారీ చేయడం చర్చనీ యాంశంగా మారింది.

**గతంలో ఇసుక సరఫరాలో కూడా జెసి మాస్ వార్నింగ్ :** తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి కొద్ది నెలల క్రితం గుండెకు సంబంధించి హైదరాబాద్‌లో చికిత్సలు చేసుకుని వైద్యుల సూచనల మేరకు నెలన్నరపాటు హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకున్నారు. ఈ మధ్యనే హైదరాబాద్ నుంచి తాడిపత్రికి వచ్చారు. జేసి ప్రభాకర్‌రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నప్పుడు ఒకవైపు విశ్రాంతి తీసుకుంటూనే మరోవైపు రెండు వీడియోల ద్వారా ఇసుకను అక్రమంగా సరఫరా చేసే సొంత పార్టీలోని టిడిపి స్థానిక నాయకులకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. తాడిపత్రి నియోజకవర్గంలో పెన్నా నది నుంచి ఎవరూ అక్రమంగా ఇసుకను తరలించరాదని, అలా తరలిస్తే చర్యలు తప్పవని జేసిబిలు, లారీలను సీజ్ చేయి స్తానని అప్పట్లో జేసి ప్రభాకర్‌రెడ్డి వీడియో సందేశం ద్వారా చేసి హెచ్చరికలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. ఈ విధంగా హెచ్చరికలు చేసినప్పటికీ ఇసుక అక్రమరవాణా జరుగుతుండటంతో తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి తాడిపత్రి టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట స్థానిక పోలీసు అధికారుల చర్యలను నిరసిస్తూ ధర్నా చేసిన విషయం తెలిసిందే.

# బతికి ఉండగానే చంపేస్తారా?

### వైద్యులు, రక్షక భటుల నిర్లక్ష్యంతో నరకయాతన అనుభవించిన కుటుంబ సభ్యులు

### రెండు రోజుల తర్వాత బతికున్నాడని సమాచారం, నాలుగు రోజులైనా రోగికి సర్జరీ చేయని వైనం



**నెల్లూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త-వైద్యం:** ప్రమాదానికి గురై బతికున్నప్పటికీ మనిషి మరణించినట్లు, రెండు రోజుల తర్వాత బతికున్నట్లు చెప్పి బాధితుడి కుటుంబ సభ్యులకు తీరని వేదన మిగిల్చిన సంఘటన పోలీసులు, డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల జరిగింది. ఈ సంఘటన నెల్లూరులో చోటు చేసుకుంది. వివరాలు పరిశీలిస్తే బేజార్ల మండలం మామిడూరుకు చెందిన రెబ్బాడితే గాని దొర్కాదని నిరుపేద కుటుంబం 41 ఏళ్ల షేక్ రఫీది. ఆయనకు భార్యతో పాటు 6వ తరగతి, 8వ తరగతి చదివే ఇద్దరు ఆడ పిల్లలు సంతానం. కుటుంబ పోషణకై భార్య, బిడ్డలను సొంత గ్రామంలోనే వదిలి కొడవలూరు మండలం రాజుపాలెంలో దాబా హోటల్‌లో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 10వ తేదీ గురువారం సాయంకాలం గుర్తు తెలియని కారు ఆయనను దాబా సమీపంలో రోడ్డు దాటుతుండగా ఢీకొట్టింది. దీంతో ఆయన రోడ్డుపై పడిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు 108 ద్వారా నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి క్షతగాత్రుడిని తరలించారు. పోలీసులు వచ్చి పరిశీలించారు. బాధితుడి జేబులో ఉన్న ఫోన్ నెంబర్ల ఆధారంగా అదే రోజు బాధితుడు రఫీ మృతి చెందారని ఆయన భార్యకు సమాచారం ఇచ్చారు. డాక్టర్లు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కొడవలూరు పోలీసులు తెలపడమే కాకుండా ఆయన ఫోటోను సైతం కుటుంబ సభ్యులకు వాట్సాప్ ద్వారా పంపించారు. దీంతో కన్నీరు మున్నీరై రఫీ భార్య తన తమ్ముడు ఇమ్రాన్‌భాషకు ఫోన్ చేసి సమాచారం తెలిపింది.

దూర ప్రాంతంలో జేసీబీ డ్రైవర్‌గా పని చేస్తున్న ఇమ్రాన్‌భాష శుక్రవారం మధ్యాహ్నానికి కొడవలూరు పోలీసు స్టేషన్‌కు వెళ్లాడు. తన భావకు ఎలా యాక్సిడెంట్ అయిందని పోలీసులనుఅడిగి సమాచారం తెలుసుకున్నాడు. పోలీసులు కేసును విచారిస్తున్నామని మీ భావ మృతదేహం మార్చురీలో ఉందని చెబుతూ ఆసుపత్రికి వెళ్లి మీ భావ మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రికి వెళ్లి ఏమి చేయలేమని భావించిన ఇమ్రాన్ తన భావ గ్రామం మామూడూరుకు వెళ్ళాడు. శనివారం ఉదయం అక్కడ అంత్యక్రియలు ఏర్పాటు చేయసాగారు. పామియానాలు తెప్పించారు. వాటిని వేసే క్రమంలో ఉన్నట్లుండి ఫోన్ వచ్చింది. రఫీ బ్రతికే ఉన్నాడని, కళ్లు తెరిచాడని ఫోన్ ద్వారా సమాచారం ఉంది. క్షతగాత్రుడైన రఫీ భార్యతో పాటు బంధువులు భావమరిది జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. రఫీ వార్డులోనే ఉన్నాడు. బ్రతికే ఉన్నాడు. అసలు మృతి చెందలేదు. మార్చురీకి తరలించలేదు. అయినా డాక్టర్, పోలీసుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందినట్లు మార్చురీకి తరలించినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోయారు. రఫీను చూసిన భావ మరుదులు, భార్య ఒక్క సారిగా కంటతడి పెట్టారు. ఆయన భాగా మాట్లాడుతున్నాడు. బతికున్న మనిషిని చంపేస్తారా అంటూ ప్రశ్నిస్తున్నప్పటికి అక్కడున్న నర్సులు సమాధానం ఇవ్వలేదు. తమకు తెలియకుండా తప్పిందమన్నారు. పైగా ఆయన వచ్చినప్పుడు సీరియస్‌గా ఉన్నది. బ్రతుకుతాడనుకోలేదు. ఇప్పుడు వేగంగా కోలుకున్నాడని తెలుపుతూ తప్పించుకున్నారు. డాక్టర్ల నిర్లక్ష్యం, అరకొర వైద్యం క్షతగాత్రుడు రఫీకి గురువారం సాయంకాలం ప్రమాదం జరిగింది. అదే రోజు పెద్దాసుపత్రికి 108 ద్వారా పోలీసులు తరలించారు. అక్కడ అత్యవసర విభాగంలో ప్రాథమికంగా చికిత్స చేశారు. అనంతరం జనరల్ సర్జికల్ వార్డులోకి తరలించారు. శనివారం మాత్రమే ఎక్స్‌రే తీశారు. అప్పటి దాకా రెండు రోజుల పాటు ఆయనను పట్టించుకోలేదు. ఎక్స్‌రే చూసి కాలు తొడ జాయింట్ భాగంలో విరిగిపోయిందని డాక్టర్లు తెలిపారు. ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. అంతే కాకుండా ఎముకలు,కీళ్ల విభాగానికి చెందిన కేసుగా మార్చుతామని చెప్పారు. ఆదివారం సాయంకాలానికి సైతం మార్చలేదు. ఆ విభాగానికి ఆపరేషన్ చేయాలంటే ఎన్ని రోజులు ఆగాలి? కాలు తొడ జాయింట్ భాగంలో విరిగి నాలుగు రోజులు కావస్తున్నా ఆయనకు ఆపరేషన్ చేయలేదు. ఇటు జనరల్ సర్జరీ వారు పట్టించుకోలేదు. ఇటు కేసును ఆర్థోపెడిక్ విభాగానికి అప్పగించలేదు. దీంతో రోగి కదలలేక నరక యాతన అనుభవిస్తున్నాడు. వైద్యం కోసం ఆ నిరుపేద కుటుంబం ఎదురు చూస్తోంది. బతికున్న మనిషిని లేదని చెప్పి తమ కుటుంబానికి ఎలాగు మానసిక క్షోభ మిగిల్చారని ఇకనైనా తమకు వేగంగా నాణ్యమైన వైద్యం అందించాలని ఆ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

**విచారణ చేయిస్తా:** డాక్టర్ సిద్ధానాయక్, పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ బతికున్న మనిషిని మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పుతున్నారు చెప్పారు. ఎక్కడ లోపం జరిగిందో, కనుక్కుంటా, ఇప్పుడే తన దృష్టికి ఈ విషయం వచ్చింది. విచారణ చేయిస్తా ప్రమాదానికి గురైన వ్యక్తికి అత్యవసర విభాగంలో మంచి వైద్యం అందించాం. సత్వరమే పూర్తి స్థాయి వైద్యం అందించి రోగికి న్యాయం చేయిస్తా. విచారణలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినట్లు తేలితే వారిపై తగిన చర్యలు తీసుకుంటానని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

# కనులపండువగా తెప్పోత్సవం



నగరోత్సవంలో భక్తులను అనుగ్రహిస్తున్న స్వామి అమ్మవార్లను తెప్పోత్సవానికి పల్లకీపై తీసుకెళుతున్న దృశ్యం

### ఎరుపెక్కిన బెజవాడ, దారులన్నీ ఇంద్రకీలాద్రివేపే



తెప్పోత్సవంలో విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** దసరా ఉత్సవాల్లో శ్రీ అమ్మవారి చివరి అంకం తెప్పోత్సవం శనివారం జరిగింది. ఆదిదంపతుల జలవిహారం కనుల పండువగా నిర్వహించారు. తెప్పోత్సవంలో విహరిస్తూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. దసరా ఉత్సవాల్లో చివరిరోజైన విజయదశమి పర్వదినాన శనివారం జరిగిన పూర్ణాహుతి అనంతరం సాయంత్రం సంధ్యాకాలంలో నగర విహారం గా శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లను పవిత్ర కృష్ణానదిలో తెప్పోత్సవానికి పల్లకీపై తీస్కెళ్ళి అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆసనాలపై వేంచేపు చేశారు. అనంతరం మేళ తాళాలు, మంగళవాయిద్యాలు , వేదమంత్ర పఠ నాలనడుమ మూడుమార్లు కృష్ణానదిలో జల విహారం జరిగింది. భక్తుల జయజయధ్వనుల నడుమ చల్లని సాయంసంధ్యాకాలం జరిగిన ఈ తెప్పోత్సవంతో దసరా ఉత్సవాలు పరిపూర్ణ మయ్యాయి.

**పెరిగిన భవానీల రద్దీ:** ఇక దసరా ఉత్సవాలు ముగిసినప్పటికి భవానీల రద్దీ ఏమాత్రం తగ్గకపోగా పెరిగింది. అంతకంతకు పెరుగుతున్న భవానీలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు కమాండ్‌కంట్రోల్ రూంలో పరిస్థితిని అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు రద్దీ తగ్గించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షలాదిగా తరలి వస్తున్న భవానీల రద్దీతో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. భవానీలకు ఎప్పటికప్పు మంచినీరు, వేడిపాలు అం దిస్తున్నారు. భోజనవసతి ఏర్పాటు చేస్తున్నారు. ఇక నూతనంగా నిర్మించిన కనకదుర్గాఫ్లైఓవర్ సైతం భవానీలతో నిండి పోవడంతో నగరమంతా ఎరుపు మయయింది. కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఎప్పటి కప్పుడు పరిస్థితిని సమీక్షిస్తు న్నారు.



భవానీల రద్దీతో నిండిన దుర్గమ్మ ఆలయం, క్యూలైన్లు

**దుర్గమ్మవారికి రు.10లక్షల విలువైన బంగారు హారం:** దుర్గమ్మవారికి నెల్లూరు జిల్లాకుచెందిన పంకజ్‌రెడ్డి, సరిత దంపతులు రు.10లక్షల విలువైన బంగారు హారం శనివారం ఇఒ కెవెస్ రామారావుకు అందించారు.



దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలకు పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రొ.జిఎన్ సాయిబాబా కన్నుమూత

>> జిఎన్ సాయిబాబా (54) హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంలో బాధపడుతున్నారు. అంతర్గత రక్తస్రావం, పొత్తికడుపులో వాపుతో బాధపడుతున్న ఆయనకు బిపి పడిపోయి ఎంత ప్రయత్నించినా కోలుకోలేకపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. సాయిబాబా మరణంలో ధాతృత్వాన్ని నిరూపించుకొంటూ రెండు కళ్లను ఎల్వీ ప్రసాద్, మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రులకు సమర్పించారు. అభిమానుల సందర్శనార్థం మౌలాలిలోని నివాసంలో భౌతికకాయం ఉంచారు. సోమవారం భౌతికకాయాన్ని గాంధీ ఆస్పత్రికి ఇవ్వనున్నారు. నక్సల్స్‌లో సంబంధాలు, దేశంపై యుద్ధం చేస్తున్నారన్న ఆరోపణలతో 2014లో ఆయన్ను మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. 2017లో గడ్చిరోలి సెషన్స్‌కోర్టు జీవితఖైదు విధించింది. సుమారు 9ఏళ్ల నాగపూర్ జైలులోనే శిక్ష అనుభవించి ఇటీవలే మార్చి 5న ముంబయ్ హైకోర్టు తీర్పుమేరకు నిర్దోషిగా విడుదలయ్యారు. జైలులో ఉన్న సమయంలోనే అనేక అనారోగ్య సమస్యలు ఎదు ర్కొన్నారు. రచయితగా, మానవహక్కుల కార్యకర్తగా గుర్తింపు పొందదిన సాయిబాబా స్వస్థలం ఏపిలోని అమలాపురం. 1967లో ఒక పేద రైతు కుటుం బంలో జన్మించిన ఆయనకు చిన్నవయస్సులోనే పోలియోసోకి రెండుకాళ్లూ పూర్తిగా దెబ్బతిన్నాయి. వీల్‌ఛైర్‌కే పరిమితమైన సాయిబాబా ఢిల్లీ విశ్వ విద్యాలయం ఆంగ్ల ప్రొఫెసర్‌గా పనిచేశారు.

**సాయిబాబా మరణం సమాజానికి తీరనిలోటు : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

మానవహక్కుల ఉద్యమనాయకుడు ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా మరణం సమాజానికి తీరనిలోటు అన్నారు. సాంబశివరావు, రాష్ట్రసమితి సభ్యులు కలకొండ కాంతయ్య, అనిల్, టిపిఎఫ్ నాయకుడు రవిచంద్రలు ఆదివారం సాయంత్రం ఆయన సతీమణి వసంతను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయిబాబా మరణించినా ఆయన స్ఫూర్తి సమాజాన్ని తట్టిలేపుతుందని, సమాజంపట్ల పూర్తి అవగాహన కలిగి చాలామందిని రాజకీయంగా చైతన్యపరిచారన్నారు. సాయిబాబాపై తప్పుడు కేసులు పెట్టడం అన్యాయమని, ఆయన మరణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు.

**ఎన్ని సవాళ్లు ఎదురైనా పోరాటం ఆపలేదు : తమిళనాడు సీఎం స్టాలిన్**

సాయిబాబా ఎన్ని సవాళ్లు ఎదురైనా పోరాటం ఆపలేదన్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అణగారిన వర్గాలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా గళం వినిపించారని, తన స్వేచ్ఛకు, ఆరోగ్యానికి ముప్పువాటిల్లినా అవిశ్రాంతం పోరాడారని, పౌరహక్కుల పోరాటానికి తీరనిలోటని, హక్కులను కాపాడేందుకు చూపిన ధైర్యసాహసాలు చిరస్థాయిగా నిలుస్తాయని, ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు : సిపిఎం**

సాయిబాబా మృతిపట్ల సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. ఈమేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఓ ప్రకటన విడుదల చేసూత కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా దేశద్రోహం నేరంమోపి 90శాతం అంగవైకల్యంతో ఉన్న సాయిబాబాను ఉపా చట్టంకింద సుదీర్ఘకాలం జైలులో నిర్బందించిందని మండిపడ్డారు. భాజాపా విధానాలకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సాయిబాబా దళిత, గిరిజన, వికలాంగుల హక్కుల నేతగా, విద్యావేత్తగా పేరొందారని, ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోని పేర్కొన్నారు.

**సాయిబాబా అకాల మరణం బాధాకరం : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

ప్రజాహక్కుల ఉద్యమకారుడు జీఎన్.సాయిబాబా అకాల మరణం చాలా బాధాకరమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ అన్నారు. దేశంలోని ప్రజా ఉద్యమాలకు సాయిబాబా మరణం తీరనిలోటని ఆయన కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అత్యధిక అప్పుల్లో తెలంగాణ వాసులే టాప్ నంబరు 2లో ఆంధ్రప్రదేశ్

### నాబార్డు ఆల్ ఇండియా ఫైనాన్షియల్ సర్వే వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** దేశంలోనే అత్యధికంగా అప్పుల్లో ఉన్నది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వాసులేనని నాబార్డ్ (నేషనల్ అగ్రికల్చర్, రూరల్ డెవలప్‌మెంట్ బ్యాంక్) ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇంక్లూజన్ సర్వే వెల్లడించింది. మొదటి స్థానంలో తెలంగాణ ఉండగా, రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. ఇందులో తెలంగాణ 92 శాతం, ఆంధ్రప్రదేశ్ 86 శాతం కుటుంబాలు అప్పుల్లో ఉన్నాయి. ఈ మేరకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించిన సర్వేలో వీటి వివరాలను వెల్లడించింది. తెలంగాణలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,29,599 రూపాయల చొప్పున అప్పు ఉన్నట్లు పేర్కొంది. ఇదే నివేదికలో జాతీయ సగటు 90,372 రూపాయలుగా ఉంది. రాష్ట్రంలో అప్పుల్లో ఉన్న కుటుంబాల సంఖ్య 79 శాతం నుండి 92 శాతానికి పెరిగింది. ఈ క్రమంలో జాతీయ సగటు 52 శాతంగా ఉంది. అలాగే తెలంగాణలో ఒక్కో కుటుంబంలో సగటు సభ్యుల సంఖ్య 3.8 నుండి 4.1 కి చేరినట్లు తెలిపింది.

ఇదే నాబార్డు 2016-17 సంవత్సరంలో విడుదల చేసిన సర్వేలో ఈ సంఖ్య 3.8గా ఉంది. ఇదే ఆంధ్రప్రదేశ్‌లో అయితే 3.5 నుండి 3.7కు చేరింది. ఈ క్రమంలో జాతీయ సగటు 4.3గా ఉంది. కాగా వ్యవసాయ రుణాలు తీసుకున్న కుటుంబాలు 73 శాతం ఉండగా, అదే క్రమంలో జాతీయ సగటు 42 శాతంగా ఉంది. ఈ విషయంలో ఎపి, టిజి తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.

# ఆర్థిక కష్టాల్లో విజయ డెయిరీ

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఆర్థిక కష్టాల్లో విజయ డెయిరీ కొట్టుమిట్టాడుతోంది. ప్రధానంగా 246 కోట్ల రూపాయల వ్యయంతో రావిర్యాలలో నిర్మించిన విజయ డెయిరీ మెగా యూనిట్ నిర్వహణ కష్టాలు పెద్ద తలనొప్పిగా పరిణమించాయి. నీటి సౌకర్యం లేకపోవడంతో ఈ ప్లాంటును నడిపించేందుకు అవసరమైన నీటి కోసం నెలకు 80 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు తెలియవచ్చింది. మరో పక్క ఈ విజయ యూనిట్‌లో వినియోగించే విద్యుత్‌కు నెలకు కోటి రూపాయలకు పైగా బిల్లులు చెల్లించాల్సి వస్తోంది. అంతేకాకుండా యూనిట్ స్థాపనకు తీసుకొచ్చిన రుణం తాలూకూ కిస్తీలు, వాటి వడ్డీలు వచ్చే నెల నుండి చెల్లించాల్సి ఉంటుంది. ఈ రుణాల నిమిత్తం నెలకు 2 కోట్ల రూపాయల వరకూ చెల్లించడం తప్పనిసరి కానుంది. ఇక ప్లాంటు నిర్వహణ, సిబ్బంది వేతనాలు తదితర వాటికి అదనంగా ఖర్చు పెట్టాలిన వస్తోంది. లాలాపేట్‌లోని విజయ డెయిరీ రోజుకు 4.5 లక్షల లీటర్ల పాలను ఉత్పత్తి చేసి మార్కెట్‌కు పంపుతుండగా, దీన్ని నడుపుతూనే రావిర్యాల యూనిట్ ద్వారా రోజుకు 5 నుండి 8 లక్షల లీటర్ల పాల ఉత్పత్తులు తయారు చేసే అంచనాలతో ఏర్పాటు చేసినా, ఇప్పటి వరకూ కేవలం 3 లక్షల లీటర్ల ఉత్పత్తులను మాత్రమే తయారు చేస్తుండటంతో సంస్థలకు నష్టాలు పెరుగుతున్నాయని అధికారులే అంగీకరిస్తున్నారు.



ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు జ్ఞాపికను అందజేస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, చిత్రంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, విజయలక్ష్మి

# సింగరేణి బాధితులకు న్యాయం చేస్తాం

## నాణ్యత లేకుంటే కాంట్రాక్టర్లు బ్లాక్ లిస్ట్‌లోకే

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## డిసిఎంచే రూ.25కోట్ల విలువైన ఆర్‌అండ్‌ఆర్ పనులు

## సత్తుపల్లి బ్లాస్టింగ్ బాధిత ప్రాంతాల సందర్శన

**సత్తుపల్లి-ప్రభాతవార్త:** కిష్టారం ఓపెన్‌కాస్ట్ గనివల్ల సర్వస్వం కోల్పోయిన జగన్నాథపురం గ్రామ గిరిజనులకు మండలంలోని చెరుకుపల్లి సమీపంలో 18 ఎకరాల విస్తీర్ణంలో రూ.25 కోట్ల అంచనాలతో సింగరేణి సంస్థ 165 మందికి సకల సౌకర్యాలతో నిర్మించిన ఇళ్లు- బడి-గుడి-చర్చి-కమ్యూనిటీహాల్ తదితర పనులను సత్తుపల్లి ఎంఎల్‌ఎ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సింగరేణి సిఎండి బలరాంనాయక్ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దసరా పర్వదినాన ప్రారంభించారు. ఓపెన్‌కాస్ట్ కోసం త్యాగం చేసి, అన్నీ వదలుకుని గ్రామం నుంచి తరలివెళ్లిన వారికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి కింద ఒక్కొక్కరికి 2 కుంటల స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.7.75 లక్షల చొప్పున సింగరేణి సమకూర్చడంతో, ఇళ్లు నిర్మించుకున్నారు. ఇట్టి నిర్మాణాల తీరును డిప్యూటి సిఎం భట్టి, సిఎండి బలరాం నాయక్, ఎంఎల్‌ఎ రాగమయి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపెన్‌కాస్ట్ ప్రభావం మూలంగా, బాంబ్ బ్లాస్టింగ్స్ వల్ల సత్తుపల్లి లోని ఎన్‌టిఆర్‌నగర్, కిష్టారం, రేజర్ల, వెంగళరావునగర్ కాలనీల్లో దెబ్బతింటున్నాయని, ఇళ్ల పరిస్థితులను భట్టి దృష్టికి తీసుకువెళ్లడంతో, వెంగళరావునగర్ బాధితులను ఎంఎల్‌ఎ, సిఎండిలతో కలిసి భట్టి పరిశీలించారు. ఈ ఇళ్ల పక్కనే జెవిఆర్ ఓసి ఉండటంవల్ల గత పదేళ్లకుపైగా బాంబ్ బ్లాస్టింగ్స్ వల్ల ఇళ్లు దెబ్బతినడంతో, నానా ఇబ్బందులు పడుతున్నామని బాధితులు వాపోయారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో డి సిఎం భట్టి మాట్లాడుతూ, బొగ్గుకోసం గనుల్లో వాడుతున్న బాంబుల వల్ల దెబ్బతిన్న ఇళ్ల వాళ్లందరికీ న్యాయం చేస్తామన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాం తాలను ఆదుకోవాలని గతంలో సింగరేణి వారికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ ప్రాంతంలో సింగరేణి వల్ల ఇబ్బందులు పడుతున్నామని, ఎంఎల్‌ఎ రాగమయి తన దృష్టికి తీసుకువచ్చారని, భట్టి వివరించారు. తాను ఈ బాధలన్నీ ఈరోజున స్వయంగా చూసి నొచ్చుకున్నానన్నారు. మళ్లీ సింగరేణి వారికి ఇప్పుడే ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేస్తున్నానని చెప్పారు.

**కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టండి**

సింగరేణిలో పనులు చేసి అసంతృప్తిగా వదిలేసిన వారిని నాణ్యతలేని పనులు చేసిన కాంట్రా క్టర్లను, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని అవసరమైతే అరెస్ట్‌లకు కూడా సిద్ధపడాలని భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యానికి సూచించారు. ఆర్‌ఓ ప్లాంట్ నిర్మించి, పట్టించుకోని వారిపైనా క్రమశిక్షణా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి పనులు ప్రారంభించి వస్తున్న భట్టిని మార్గమధ్యంలో కిష్టారం గ్రామంలో టిప్పర్‌అండ్‌లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రావి నాగేశ్వరరావు బృందం ఆపి, తమ లారీలకు బొగ్గు లోడింగ్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం ఇచ్చారు. సింగరేణి వారికి చెప్పి తగిన న్యాయం చేస్తానని భట్టి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంఎల్‌ఎ రాందాస్‌నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టాదయానంద్ విజయ్‌కుమార్, ఎఎంసి ఛైర్మెన్ దోమా ఆనంద్, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ళ అప్పారావు, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ తోట సుజనారాణి, ఎజిఎం సివిల్ రామకృష్ణ, ఎస్‌సి సివిల్ రవికుమార్, ప్రాజెక్ట్ అధికారులు ఎంవి నరసింహారావు, ప్రహ్లాద్, అధికారులు అనధికారులు ఇందులో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఎవరికీ అనుకూలంగా లేదు

## ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం ఇచ్చిన తీర్పులో చాలాఅంశాలు ఉన్నాయని, తీర్పు పట్ల చాలా సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎవరికీ అనుకూలంగా లేదని,పశ్నించుకుంటే భవిష్యత్తులో రిజర్వేషన్లకే ప్రమాం పొంచి ఉందని అన్నారు. ఆదిలాబాద్‌లో మాలల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు అందరూ ఐక్యంగా పని చేయాలని,. మాలల్లో ఉన్న సంఘాలన్నీ ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. అందరు కలిసి ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమని అన్నారు. రాజకీయాల్లో రాణించాలంటే మాలల సత్తా ఏంటో చూపించాలని అన్నారు. ఎస్సీల పట్ల ఇంకా వివక్ష ఎందుకు ఉందో అర్థం కాదని, ఈ వివక్ష పోవాలంటే ఎస్సీల పిల్లలంతా ఉన్నత చదువులు చదవాలని అన్నారు. ఎస్సీ కాలనీలు ఊళ్లకు చివరన ఉంటాయని, అక్కడ రోడ్లు కానీ,డ్రైనేజీలు కానీ సక్రమంగా ఉండవని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీల లభివృద్ధికి ఎవరూ ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నూరు నియోజక వర్గంలో ఎస్సీ కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నానని, తన సొంత నిధుల్లో 25శాతం వరకు ఎస్సీ కాలనీల అభివృద్ధికే కేటాయిస్తున్నామని వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

# చెట్టును ఢీకొన్న ద్విచక్ర వాహనం.. ఇద్దరు మృతి



**కరకగూడెం, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లోని మద్దెలగూడెం డబుల్ బెడ్స్ సమీపంలో మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొని ఇద్దరు మృతి చెందారు. మృతులు మడకం భద్రు(60) హిమ్లాదేవ (27)స్థానిక ఎస్సై ఏ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం మాదనగూడెం గ్రామానికి చెందిన మడకం భద్రు, దంతెవాడ జిల్లా పరా కాకడి గ్రామానికి చెందిన హిమ్లా దేవ శనివారం ద్విచక్ర వాహనంపై రేగళ్ల గ్రామం నుండి వీరాపురం క్రాస్‌రోడ్డు వైపు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. కేసు నమెదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# నెహ్రూ ఆలోచనలను దెబ్బతీయాలని చూస్తోన్న బిజెపి

## ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** బిజెపి నెహ్రూ ఆలోచలను చంపేయాలని చూస్తుందని కాంగ్రెస్ ఎంపి మల్లు రవి అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నెహ్రూ సైంటిఫిక్ ఆలోచనలను దెబ్బకొట్టాలని బిజెపి భావిస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నిశ్శబ్ద విప్లవ నాయకుడు అన్నారు. తమిళనాడులో కరుణానిధి, జయలలితను విప్లవనాయకులు అంటారు. సిఎం రేవంత్‌రెడ్డిని కూడా విప్లవ నాయకుడు అని పిలవాలన్నారు. ప్రక్షాళన, ప్రత్యామ్యాయం లేకుండా మూసీ సుందరీకరణ చేయడం సాధనయం కాదని మాకు తెలుసునన్నారు. ప్రతిపక్షాల దగ్గర మేము పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. బిజెపి నాయకులు ఏడు లక్షల కోట్లు అప్పులు తెచ్చి తెలంగాణాకు ఏమి చేశారని చెప్పాలి. సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను అభివృద్ధి చేయడం కోసం పగలు, రాత్రి కష్టపడుతున్నారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలబెట్టాలని కంకణం కట్టుకున్నారు అన్నారు. యువకుల కోసం స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకొచ్చింది. రాజ్యాంగ విలువల్ని కాపాడింది సిఎం రేవంత్ అన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాయాలని చేసేది బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు అన్నారు. హైడ్రా, మూసి వలన ప్రజలకు తాత్కాలికంగా ఇబ్బందులు ఉంటాయి.బిఆర్‌ఎస్ హయాంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిందన్నారు. 10 సంవత్సరాలలో ఐదు వేల పాఠశాలలు మూతపడ్డాయన్నారు. రాష్ట్రంలో 28 నియోజకవర్గలలో అంతర్జాతీయంగా ప్రమాణాలతో ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

# ప్రైవేటు వర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తాం

## ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రీతం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ప్రైవేటు యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రీతం అన్నారు. గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలను చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. కేజీ టూ పిజి ఉచిత విద్య అందిస్తామని గత ప్రభుత్వం ప్రజల చెవులలో పువ్వులు పెట్టింది. గత పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయింది. విద్యావ్యవస్థ రూ.21,292 కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు స్వాగతిస్తున్నాయన్నారు. గత పది సంవత్సరాలలో స్కూల్, హాస్టళ్లలో కనీస వస్తువులు లేకుండా అధ్వాన్నంగా మురికి కూపాలుగా మారాయన్నారు.తొమ్మిది నెలల్లో ఆ మురికి కుపాలను కాంగ్రెస్ ప్రభుత్వం కడిగేసిందన్నారు

# పదేళ్లలో పాశవిక పాలన కొనసాగింది

## బిసి కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10 సంవత్సరాలు పాశవిక పాలన కొనసాగిందని బిసి కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. బిఆర్‌ఎస్ హయాంలో ఆగిపోయిన అభివృద్ధి నిర్లక్ష్య ధోరణికి సిఎం రేవంత్‌రెడ్డి చరమగీతం పాడుతున్నాడు అన్నారు.ఉన్నత కుటుంబాలతో సమానంగా పేద, విద్యార్థులకు విద్యను అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా గురుకులాల స్థాపన జరుగుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో రేవంత్‌రెడ్డి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విద్యా, వైద్య రంగం గత ప్రభుత్వంలో నిర్వీర్యం అయ్యాయి. 10 సంవత్సరాలలో ఐదు వేల పాఠశాలలు మూతపడాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి అన్ని నియోజకవర్గాలలో గురుకులాలను నిర్మిస్తాం అన్నారు. ఎస్సీ, ఎస్టీ బిసి మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

# ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం తగదు..

# ఎక్కడా ఉల్లంఘనలు జరగలేదు

## బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్‌బాబు కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ సహా, ఇతర నియామకాలు రాజ్యాంగ బద్ధంగానే జరిగాయని అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఎక్కడా ఉల్లంఘనలు జరగలేదన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం తగదన్నారు.

కాగా బిఆర్‌ఎస్ ఎమెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా, అతనికి ఇటీవల ప్రభుత్వ చీఫ్ విప్ పదవి ఇచ్చారు. దీనిపై హరీశ్‌రావు స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అయితే హరీశ్‌రావు వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. కెసిఆర్ హయాంలో హరీశ్‌రావు శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఉన్న సమయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని, అప్పుడు రాజ్యాంగం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేలను ఒక్కొ క్కరిగా బిఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారని విమర్శిం చారు. అన్ని అంశాలనను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే మండలి చైర్మన్,స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. సంప్రదాయ ప్రకారమే ప్రతిపక్ష సభ్యుడికి పిఏసీ చైర్మన్ పదవి ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. వ్యవస్థలను అనవసరంగా రాజకీయాల్లోకి లాగుతున్నారని, హరీశ్‌రావు మంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిఆర్‌ఎస్‌లోకి ఎలా చేర్చుకున్నారని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. అనర్హత పిటీషన్ల అంశం న్యాయస్థానం పరిధిలో ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# ప్రభుత్వ చీఫ్‌విప్‌గా మహేందర్‌రెడ్డి నియామకం రాజ్యాంగ విరుద్ధం

## మీడియాతో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** రాష్ట్రంలో రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారని, శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్‌గా పట్నం మహేందర్‌రెడ్డి నియామకం ఇందుకు మరో ఉదాహరణ అని మాజీ మంత్రి,బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. బిఆర్‌ఎస్ నుంచి ఎన్నికైన మహేందర్‌రెడ్డిని ప్రభుత్వ చీఫ్ విప్‌గా నియమించడ రాజ్యాంగ విరుద్దమని, కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తోందని ఆక్షేపించారు. ఆదివారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. మండలిలో బిల్‌పాస్ చేయించడం, ప్రభుత్వ బిజినెస్ జరిగేలా చూడటం చీఫ్ విప్ బాధ్యత అని, మహేందర్‌రెడ్డి ఇప్పుడు ఎవరికి విప్ ఇస్తారని ప్రశ్నించారు. ఆయన అధికార పార్టీ సభ్యులకు విప్ ఇస్తారా? లేక ప్రతిపక్ష పార్టీ సభ్యులకు విప్ ఇస్తారా? అని అడిగారు. బిఆర్‌ఎస్‌కు కూడా మండలిలో విప్ ఉంటారని, సభకు హాజరు,బిల్లుపై ఓటింగ్ సమయంలో బిఆర్‌ఎస్ విప్ కూడా పార్టీ సభ్యులకు విప్ ఇస్తారని హరీశ్‌రావు వివరించారు. ఇప్పుడు బిఆర్‌ఎస్ విప్ ప్రభుత్వ చీఫ్ విప్‌కు కూడా విప్ ఇస్తారని పేర్కొన్నారు.

చీఫ్ విప్ ఇప్పుడు బిఆర్‌ఎస్ విప్ ప్రకారం నడుచుకుంటారా? అని ఆయన ప్రశ్నించారు. పిఏసీ చైర్మన్ విషయంలో కూడా ఇలాగే వ్యవహరించారని గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు సంబంధం లేదు అన్నారని, ఇప్పుడు బిఆర్‌ఎస్‌కు చెందిన మహేందర్‌రెడ్డికి ప్రభుత్వ చీఫ్ విప్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. మహేందర్‌రెడ్డిపై చైర్మన్ వద్ద ఇప్పటికే అనర్హత పిటీషన్ పెండింగ్‌లో ఉందని, పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే ప్రభుత్వ చీఫ్ విప్‌గా చైర్మన్ బులెటిన్ ఇచ్చారని తెలిపారు. మహేందర్‌రెడ్డిపై అనర్హత పిటీషన్‌కు ఇంతకు మించిన ఆధారం ఇంకా ఏం ఉంటుందని ప్రశ్నించారు. చైర్మన్ ఇచ్చిన బులెటిన్ అనర్హత పిటీషన్‌కు మరింత బలం చేకూర్చిందని, ఆ బులెటిన్‌ను కూడా అనర్హత పిటీషన్‌లో సాక్ష్యంగా చేరుస్తామని హరీశ్‌రావు చెప్పారు. ఎమ్మెల్సీ హోదాలోనే ఆగస్టు 15, సెప్టెంబర్ 17న మహేందర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారని పేర్కొన్నారు. ఇతర పార్టీల వారిని మంత్రివర్గం లోకి తీసుకోరాదని రాజ్యాంగంలో ఎక్కడా లేదని హరీశ్‌రావు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

# కొడంగల్‌పై సిఎం రేవంత్‌రెడ్డి సవతితల్లి ప్రేమ



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

## ఫార్మా కంపెనీలపై పోరాటం ఆగదు

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డికి తన స్వంత గ్రామంపై ఉన్న మమకారం తనకు ఓట్లేసి గెలిపించిన కొడంగల్ ప్రజలపై లేదని, కొడంగల్‌పై సవతితల్లి ప్రేమ చూపిస్తు న్నాడని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన కొడంగల్‌లో పర్యటించి ప్రజలు, కార్యకర్తలు, నాయకులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మధు సూదన్‌యాదవ్ నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తన స్వంత గ్రామం వంగూర్ మండలం కొండారెడ్డి పల్లిలో సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టు మం జూరీతో పాటు రూ.350 కోట్లు మంజూరీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ ఎందుకు సోలార్ విద్యుత్ ప్రాజెక్టును మంజూరీ చేయ లేదని ప్రశ్నించారు. స్వంత గ్రామంపై ఉన్న శ్రద్ద కొడంగల్‌పై ఎందుకు చూపడం లేదన్నారు. సోలార్ విద్యుత్ ప్రాజెక్టు విషయంలో ఎంతో ఆశతో ఉన్న కొడంగల్ ప్రజల ఆశలపై సీఎం నీళ్ళు జల్లాడని ఆరోపించారు. సీఎం ఇప్పటికైనా కొడంగల్ నియోజకవర్గంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టును మంజూరు చేసి ఉచిత విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు.మరోపక్క ఫార్మ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న రైతులకు మద్దతుగా తాను పాదయాత్ర చేపడితే తనను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఫార్మ కంపెనీల కోసం ఇబ్రహీంపట్నం,మహేశ్వరంలో 14వేల ఎకరాలను గత ప్రభుత్వం తీసుకోగా వాటిని మరుగున పడేసి దుద్యాల మండలంలో ఫార్మ కంపెనీల ఏర్పాటుకు సంసిద్ధం కావడం సరికాదన్నారు.ఫార్మ కంపెనీలతో పోల్యూషన్ కారణంగా రైతుల పంటలు దెబ్బతిని నష్టం వాటిల్లే ప్రమాద ముందని, కొత్తూర్ సమీపంలో గల న్యాట్ ఫార్మ కంపెనీతో జరుగుతున్న ఇబ్బందులే నిదర్శనమన్నారు. ఫార్మా కంపెనీలకు బదులుగా ఐటీ, టెక్స్‌టైల్స్ కంపెనీలను ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత యవతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి ఊసే ఎత్తడం లేదని అన్నారు.రైతుభరోసా ఎందుకు ఇవ్వడం లేదని,రూ.4వేల పింఛన్, కళ్యాణలక్ష్మీ తులం బంగారం ఏమైందని,రైతులకు పూరి స్థాయిలో రుణామాఫీ కాలేదని,దీపావళిలోపు రైతు భరోసా,రైతులందరికి రుణమాఫీ చేయాలని లేని పక్షంలో బీఆర్‌ఎస్ అద్వర్యంలో ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రావు, కుర్వ మధు, మధు సూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,డాక్టర్ నవాజ్ పాల్గొన్నారు.

# సనాతన ధర్మంతో కుటుంబ వ్యవస్థ బలోపేతం

## రాష్ట్రీయ సేవికా సమితి జిల్లా ప్రముఖ్ జ్యోతి

## రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న జడ్జి కన్నయ్యలాల్



**ములుగు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** సనాతన ధర్మం కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తుందని, శ్రీరాముని చరిత్ర అన్నదమ్ములు, తల్లి బిడ్డలు, భార్య భర్తల బంధం తెలుపుతుందని రాష్ట్రీయ సేవికా సమితి జిల్లా ప్రముఖ్, ఉపాధ్యాయురాలు వాంకుడోతు జ్యోతి అన్నారు. ప్రపంచ దేశాలకు భారత దేశం ఓ ప్రయోగశాల అని, విదేశీ సంస్కృతి విచ్ఛిన్నమవుతున్న దేశాల్లో భారత సంస్కృతి, సంప్రదాయాలు చుక్కానిగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగు లోని సాధన స్కూల్ సమీపంలో ధర్మజాగరణ సమితి ఉత్సవ సమితి అధ్యక్షుడు గండ్రకోట కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణాసుర వధ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వాంకుడోతు జ్యోతితో పాటు ముఖ్య అతిథిగా ములుగు జిల్లా సీనియర్ జడ్జి టి. కన్నయ్యలాల్ హాజరై రావణ బొమ్మకు నిప్పు పెట్టారు. ఆమె మాట్లాడుతూ, దేశ సంస్కృతిని కాపాడుకోవడం కోసం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న దేశంలో పాశ్చాత్య సంస్కృతి ఆనవాళ్ళతో నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. హైందవ ధర్మం, శాస్త్రీయ తను మేలవించుకొని ఉంటుందని, ప్రతి విషయంలో సైన్స్ కనిపిస్తుందని తెలిపారు. సమాజంలో స్త్రీలను గౌవరించడం నేర్చుకోవాలని, చిన్ననాటి నుంచి పిల్లలకు నేర్పాలన్నారు. తల్లి. చెల్లి, భార్య, కూతురు ఇలా వారి మధ్య బేధాలను తెలియజేస్తూ సోదర భావంతో మెలిగేలా చూడాలన్నారు. ములుగు జిల్లాకు చెందిన బీట్ బాక్సర్ పొన్నం రాణా ప్రతాప్, బొమ్మతో మిమిక్రీ చేసిన ప్రతీక్, మ్యూజిక్ డైరెక్టర్ పూర్ణాచారి, రేలా విజయ్‌తో పాటు, కూచిపూడి నృత్యాలు ఆటాపాటా భక్తులను అలరించాయి. కార్యక్రమంలో సిఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్ రావు, శాశ్వత కమిటీ సభ్యులు బండారి రఘు, కన్నోజు సునీల్, కొండి రవీందర్ 70 మంది శాశ్వత ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నేడు సచివాలయంలో దివ్యాంగుల ప్రత్యేక పోర్టల్‌ను ఆవిష్కరించనున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** వికలాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లను తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని రానుంది. vikalangulajobportal.telangana.gov.in పోర్టల్‌లో నిరుద్యోగ వికలాంగులు నమోదు చేసుకుంటే ప్రైవేటు కంపెనీలలో వారికి తగిన ఉద్యోగం కల్పించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. యూత్4జాబ్స్ స్వచ్ఛంద సంస్థలో కలిసి ఆన్‌లైన్‌పోర్టర్‌లోను ప్రభుత్వం రూపొందించింది.

# జలవిద్యుత్ డైరెక్టర్‌గా సచ్చిదానందం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణ జల విద్యుత్ (హైడల్) డైరక్టర్‌ను రాష్ట్ర సర్కార్ నియమించింది. జల విద్యుత్ డైరక్టర్‌గా ఎం సచ్చిదానందానికి బాధ్యతలను కట్టబెడుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ టిజి జెన్కో సిఎండి రోనాల్డ్ రోస్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సచ్చిదానందం జెన్కో డైరక్టర్‌గా కొనసాగుతున్నారు. ఈ నేపధ్యంలో జల విద్యుత్‌కు కొత్త డైరక్టర్ నియమితులయ్యేంత వరకూ ఆ బాధ్యతల్లో కొనసాగాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నేవీ రాడార్‌కు రేపే భూమిపూజ

## ఆ నిర్మాణం పర్యావరణానికి చేటు తెస్తుందంటున్న స్థానికులు

**పూడూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** జనజీవన స్రవంతిని దిగమింగే నేవీ రాడార్ స్టేషన్ మాకొద్దంటూ వికారాబాద్ జిల్లా పూడూరు దామగుండం అడవిలో వివిధ రాజకీయ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇటీవల నిరసనలు వ్యక్తపరిచినా ప్రభుత్వం మాత్రం తన పని తాను చేసుకుపోతోంది. దేశరక్షణ కోసం ఇక్కడ నేవీరాడార్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు గతంలో కేంద్రం ప్రకటించగా, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ రాడార్‌స్టేషన్ ఇక్కడ నిర్మిం చడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు అడవికి ఎలాంటి ప్రమాదం లేదని వాదిస్తూ నిర్మాణానికి టేకులబీడు తాండ సమీపంలో భూమి పూజ చేసేందుకు అధికార యంత్రాంగం ఈ నెల 15న మూహూర్తాన్ని ఖరారు చేసింది. ఈ శంకుస్థాపన కార్యక్రమాల ఏర్పాట్లను ఆదివారం నేవీ అధికా రులతో కలిసి పరిశీలించేందుకు ఇక్కడికి వచ్చిన డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి పనులను ప్రారంభించేందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తోపాటు సిఎం రేవంత్‌రెడ్డి తదితరులు వస్తున్నట్లు తెలి పారు. అయితే ఈ రాడార్ స్టేషన్ రేడియేషన్ వల్ల ఈ ప్రాంతంలోని చుట్టు ప్రక్కల గ్రామాల్లోని జనాలతోపాటు మూగజీవాల మనుగడ కష్టమేనని పలు ప్రజాసంఘాలు భయాందోళనలు వ్యక్తపరుస్తున్నాయి. దీనితోపాటు 2900 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుచేసే నేవీరాడార్ స్టేషన్ వల్ల అడవిలోని 12 లక్షల చెట్లను నరకడంతో ఇక్కడ నివసించే వేలాది పక్షులు, జంతువులు నశించి పోయే ప్రమాదం ఉందని అటవీ సంరక్షణ, జంతుప్రేమికులు ఆరోపిస్తున్నారు.



# గీసుకొండ పోలీస్‌స్టేషన్‌లో పరకాల పంచాయితీ!

## ఏకంగా సిఐ కుర్చీలోనే బైఠాయించిన మంత్రి కొండా సురేఖ

## మళ్లీ రచ్చకెక్కిన కొండా-రేవూరి మధ్య వర్గపోరు

## కొండా వర్గీయులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త:** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఇలాకాలో మంత్రి కొండా సురేఖ ఏకంగా గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో పంచాయితీ చేసిన సంఘటన ఇది. పోలీస్‌స్టేషన్‌లో మంత్రి పంచాయితీ ఏమిటని అసంతృప్తి వ్యక్తమైంది. మంత్రి అయితే ఏకంగా పోలీస్‌స్టేషన్‌లో పంచాయితీ పెట్టడంపై రాజకీయ వర్గాల్లో తీవ్రచర్చకు దారితీసింది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ మధ్య వర్గపోరు రోజురోజుకు అగ్గి రాజేసు కుంటుంది. గతంలో తమ కార్యకర్తలకు పదవులు అప్పగించడం లేదని, తమ ప్రమేయం లేకుండానే వేరే వ్యక్తులను నియమిస్తున్నారని కొండా సురేఖ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగానే మరోసారి పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో తమ వర్గానికి సంబంధించిన వ్యక్తులపై దాడిచేసి పోలీసులతో వేధింపులకు గురిచేశారని కొండా వర్గీయులు ఆందోళన బాటపట్టారు. ఈ సందర్భంగా గీసుకొండలోని ధర్మారం గేటువద్ద గంటకుపైగా ధర్నా నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఫొటో లేదని ఆ వర్గీయులు మంత్రి కొండా వర్గంపై దాడి చేసినట్టుగా పోలీసులు చెబుతున్నప్పటికీ ఇదంతా ఆ పథకం ప్రకారం నేను చేశానంటూ కొండా వర్గీయులు చెబుతున్నారు. భవానీ మాల వేసుకున్న కొంతమంది కొండా వర్గీయులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి చితక బాదారని పోలీసులపై ఆరోపణలు రావడంతో విషయం తెలుసుకున్న మంత్రి కొండా సురేఖ హుటాహుటిన గీసుకొండ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక డిసిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే గీసుకొండ ఎసిపిని, సిఐని రిలీవ్ చేయాలని పోలీస్‌స్టేషన్‌కు తన వర్గీయులతో కొండా సురేఖ ఆందోళన బాటపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో బైఠాయించారు. దీంతో కొండా వర్గీయులు భారీ సంఖ్యలో పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. గీసుకొండలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.

14-9pg10exV.qxd:14-9pg10exV.qxd 01/01/01 8:54 AM Page 1





# ఐటీఎఫ్ ఓపెన్‌లో సెమీస్‌కు రష్మిక

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ (ఐటీఎఫ్) మైసూర్ ఓపెన్‌లో తెలంగాణ యువ టెన్నిస్ ప్లేయర్ శ్రీవల్లి రష్మిక సెమీ ఫైల్లోకి దూసుకెళ్లింది. మహిళల సింగగిల్స్ క్వార్టర్స్‌లో రష్మిక 6-2, 6-3తో నిట్టూరు ఆకాంక్షపై అద్భుత విజయం సాధించింది. ఆది నుంచే తనదైన జోరు కనపరచిన రష్మిక ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. మిగిలిని మ్యాచ్‌ల్లో రియా భాటియ 0-6, 6-3, 7-5 తో స్మృతి బాసిన్‌పైన, జెస్సీ అనె 6-4, 6-0తో పూన ఇంగ్లేపైన, లక్ష్మి ప్రభ 6-4, 2-1తో ఎలెనాపై గెలిచి ముందంజ వేశారు.

# శ్రీలంకపై న్యూజిలాండ్ సూపర్ విక్టరీ





**ఢిల్లీ:** మహిళల టీ20 వరల్డ్ కప్-2024లో భాగంగా శ్రీలంకపై న్యూజిలాండ్ సూపర్ విక్టరీ కొట్టింది. షార్జా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 115 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బౌలర్లు పొదుపుగా బౌలిండగ్ చేసి లంకేయులను కట్టడి చేశారు. దీంతో శ్రీలంక బ్యాటర్లలతో చమారీ ఆటపట్టు 35 పరుగులతో టాస్ స్కోరర్‌గా నిలువగా, విష్మి గుణరత్నే 15 బంతుల్లో 8 పరుగులు, హర్షిత సమర విక్రమ 29 పరుగుల్లో 18 పరుగులు, కవిష దిల్హరి 9 బంతుల్లో 10 పరుగులు, అనుష్క సంజీవని 7 బంతుల్లో 5 పరుగులు, నిలాక్షి డిసిల్వ 11 బంతుల్లో 14 పరుగులు, అమా కాంచన 9 బంతుల్లో 10 పరుగులు చేసి ఘోరంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో అమేలియా కెర్ 2 వికెట్లు, లీగ్ క్యాస్పెరెక్ 2 వికెట్లు పడగొట్టగా, ఏడెన్ కార్సన్ 1 వికెట్ దక్కించుకుంది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్ బ్యాటర్లు జార్జియా ప్లిమ్మర్ 44 బంతుల్లో 53 పరుగులు, 4 ఫోర్లుతో అర్ధ సెంచరీ చేయగా, అమేలియా కెర్ 31 బంతుల్లో 34 పరుగులుచేసి నాటౌట్‌గాను, 3ఫోర్లతో ఇరువురు చెలరేగడంతో17.3 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి న్యూజిలాంట్‌జట్టు విజయ తీరాకు చేరింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో సుజీ బేట్స్ 22 బంతుల్లో 17 పరుగులు చేయగా, సోఫీ డివైన్ 8 బంతుల్లో 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. దీంతో న్యూజిలాండ్ జట్టు 17.3 ఓవర్లలో 2 వికెట్లు నష్టానికి 118 పరుగులు చేసి శ్రీలంకపై విజయం సాధించింది.

# రంజీ ట్రోఫీలో.. 663 పరుగులతో హిమాచల్

## తొలి ఇన్నింగ్స్‌లో భారీగా వెనుకబడిన ఉత్తరాఖండ్

**ఢిల్లీ:** రంజీ ట్రోఫీలో హిమాచల్‌ప్రదేశ్ దూసుకుపోతోంది. ఉత్తరాఖండ్‌తో జరుతున్న మ్యాచ్‌లో హిమాచల్‌ప్రదేశ్ జట్టులోని టాప్-4 బ్యాటర్లు సెంచరీలతో కదం తొక్కారు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన హిమాచల్‌ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌ను 3 వికెట్ల నష్టానికి 663 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. హిమాచల్ బ్యాటర్లు ప్రశాంత్ చోప్రా 383 బంతుల్లో 171 పరుగులు, 19 ఫోర్లుతోను, అంకిత్ కల్సి 270 బంతుల్లో 205 పరుగులు, 20 ఫోర్లుతో డబుల్ సెంచరీలు కొట్టగా, శుభమ్ అరోరా 178 బంతుల్లో 118 పరుగులు, 17 ఫోర్లు, 1 సిక్స్‌తోను, ఏకాంత్ సేన్ 124 పరుగుల్లో 101 పరుగులు, 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో సెంచరీలు చేసిన ఈ నలుగురు బ్యాటర్లు ధన్నాధన్ బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించారు. డబుల్ సెంచరీ చేసిన అంకిత్ కల్సితో పాటు, మయాంక్ డాగర్ 32 బంతుల్లో 56 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో క్రీజులో ఉన్నారు. ఉత్తరాఖండ్ బౌలర్లలో మయాంక్ మిశ్రా, స్వప్నిల్ సింగ్, యువరాజ్ చౌదరి తలో వికెట్ పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌ఉ ప్రారంభించిన ఉత్తరాఖండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది. కెప్టెన్ రవికుమార్ సమర్ద్ 21 పరుగులు చేసి ఔట్ కాగా, అవ్‌నీశ్ సుధా 24 పరుగులు, వైభవ్ బట్ 1 పరుగుతో క్రీజ్‌లోఉ న్నారు. రవికుమార్ వికెట్ వైభవ్ అరోరాకు దక్కింది. హిమాచల్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఉత్తరాఘండ్ ఇంకా 613 పరుగులు వెనకబడి ఉంది. కాగా హిమాచ్‌ల్‌ప్రదేశ్‌కు చెందని టాప్-4 బ్యాటర్లు సెంచరీలు,డబుల్ సెంచరీలు చేశారు. రంజీ ట్రోఫీ చరిత్రలో ఇలా జరగడం ఇదే రెండోసారి మాత్రమే. 2019 ఎడిషన్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లోగోవా టాప్-4 ఆగటాళ్లు సెంచరీలు చేశారు. నాడు అమోన్కర్ 160 పరుగులు, గోవెకర్ 160 పరుగులు, స్మిత్ పటేల్ 137 పరుగులతో నాటౌట్‌గా, అమిత్ వర్మ 122 పరుగులస్కోరును చేశారు. ఇప్పుడు అంతకన్నా ఎక్కువ పరుగులు చేసిన హిమాచల్‌ప్రదేశ్ బ్యాటర్లు చరిత్రలో రికార్డు క్రియేట్ చేశారు.



# మహిళల వరల్డ్ కప్ నుండి బంగ్లా ఔట్

## దక్షిణాఫ్రికా చేతిలో ఓటమితో ఇంటిదారి

**ఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచ కప్-2024 నుండి మరో జట్టు నిష్క్రమించింది, గ్రూప్-బి నుండి బాంగ్లాదేశ్ మహిళా జట్టు ఎలిమినేట్ అయింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఓడిపోవడంతో బంగ్లాదేశ్ ఇంటిదారి పట్టింది. ఈ గ్రూప్ నుండి ఇప్పటికే స్కాట్లాండ్ ఎలిమినేట్ అయింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. శోభన మోస్తరి 38 పరుగులు, నిగార్ సుల్తానా 32 పరుగులతో నాటౌట్‌గా ఒక మోస్తరు స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో మారిజన్ కాప్, డెర్క్‌సెన్, మ్లాబా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం స్వల్పలక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా తంజిమ్ బ్రిట్స్ 42 పరుగులతో రాణించడంతో 17.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. అన్నెకె బెష్ 25 పరుగులతో ఒక మోస్తరు స్కోరు చేసింది. బంగ్లాదేశ్ బౌలర్లలో ఫహిమా ఖాతూన్ 2 వికెట్లు పడగొట్టగా, రితే మ ఓనీ 1 వికెట్ దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో గెలుపు సాధించడంతో గ్రూప్-బి పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా అగ్ర స్థానానికి చేరుకుంది. ఇదే గ్రూప్‌లోని వెస్టిండీస్, ఇంగ్లండ్ మహిళా జట్లు రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.

# పాక్ చేతిలో భారత్ టీమ్ ఫ్యూచర్

## న్యూజిలాండ్‌పై దాయాది గెలిస్తేనే సెమీస్‌కు

## టి20 వరల్డ్ కప్‌లో హర్మన్ టీమ్‌కు క్లిష్ట పరిస్థితి

**ఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచ కప్‌లో టీమిండియా క్లిష్ట పరిస్థితిలో పడింది. ఈ వర్డ్ కప్ సెమీ ఫైనల్స్‌కు చేరాలంటే తమ చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్ తప్పనిసరిగా గెలిచి తీరాల్సి ఉంటుంది. రెండు రోజుల క్రితం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై పాకిస్థాన్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ ఓటమితో పాక్ జట్టు నెట్ రన్ రేట్ దారుణంగా పడిపోయింది. ఇది కాస్తా టీమిండియాకు ప్లస్ పాయింట్ అయింది. సెమీ ఫైనల్స్ రేసులో భాగంగా పాకిస్థాన్ జట్టు ఆస్ట్రేలియాపై ఓడిపోయి ప్రస్తుతం వరల్‌న కప్ పాయింట్ల పట్టికలో నెట్ రన్ రేట్ -0.488తో నిలిచింది. ఇక చివరి మ్యాచ్ గెలిచినా కూడా పాకిస్థాన్ సెమీ ఫైనల్స్‌కు చేరడం కష్టమే. కానీ ఇదే సమయంలో భారత్ మహిళా జట్టు సెమీ ఫైనల్స్‌కు చేరాలంటే తన చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్ విధిగా విజయం సాధిస్తేనే ఆ అవకాశం ఉంటుంది. పాకిస్థాన్ జట్టు తమ చివరి మ్యాచ్‌ను ఈ నెల 14వ తేదీన న్యూజిలాండ్‌తో తలపడనుంది. న్యూజిలాండ్ జట్టుకు కూడా ఈ మ్యాచ్చే కీలకం కానుంది. ఎందుకంటే శ్రీలంకపై న్యూజిలాండ్ గెలిస్తే మొత్తం 4 పాయింట్లతో టీమిండియాను అధిగమించి టీ20 ప్రపంచ కప్ పాయింట్ల పట్టికలో రెండో స్థానాని వచ్చే అవకాశాలు మెండుగా కన్పిస్తున్నాయి. ఇక భారత్ మహిళా జట్లు ఆదివారం నాడు జరిగిన తమ చివరి మ్యాచ్ ఆస్ట్రేలియాపై భారీ విజయం సాధిస్తే 6 పాయింట్లతో తిరిగి రెండో స్థానంలో కొనసాగుతుంది. ఇక ఓడడం వల్ల ఆస్ట్రేలియాకు వచ్చిన లాభం ఏమీ లేదు. ఇప్పటికే పాయింట్ల పట్టికలో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాకు పాయింట్లు పెరుగడం మినహా దాని వల్ల ఉపయోగం ఏదీ లేదు. అయితే ఇది గెలిచినా టీమిండియా సెమీ ఫైనల్స్‌కు వెళ్లడం ఖాయమని చెప్పే పరిస్థితీ లేదు. ఎందు కంటే ప్రస్తుతం జరుగుతున్న లీగ్ దశ చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలిచినా అది సెమీస్‌కు చేరే చాన్స్ లేదు. పాయింట్ల పట్టికలో ప్రస్తుతం పాకిస్థాన్ (మైనస్) -0.488 నెట్ రన్ రేటుతో 4వ స్థానంలో ఉంది. కానీ న్యూజిలాండ్ మాత్రం తన చివరిదైన ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో అది రెండో స్థానానికి చేరుకునే అవకాశం ఎక్కువగా ఉంది. ఇప్పటి వరకూ పాయిట్ల పట్టికలో న్యూజిలాండ్ (మైనస్) -0.050 నెట్ రన్ రేటుతో మూడవ స్థానంలో ఉండగా, తాజాగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ భారీ విజయం సాధించడంతో దాని నెట్ రన్ రేట్‌ను మైనస్ నుండి ప్లస్‌లోకి భారీగా పెంచుకుంది. ప్రస్తుతం న్యూజిలాండ్ నెట్ రన్ రేట్ 0.282కు చేరి మూడో స్థానంలోనే కొనసాగుతున్నా, భారత్ నెట్ రన్ రేట్‌కు దగ్గరగా చేరుకుంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో న్యూజిలాండ్ గెలిచినట్లయితే పాయింట్ల పట్టికలో నెట్ రన్ రేటు ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న టీమిండియా నెటర్ రన్ రేటు కంటే పెరిగి ఆ స్థానానికి చేరుకునే ఛాన్స్ పుష్కలంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఆస్ట్రేలియాపై టీమిండియా భారీ విజయం సాధించి తన నెట్ రన్ రేటును పెంచుకోవడంతో పాటు, ఇదే సమయంలో పాకిస్థాన్‌పై న్యూజిలాండ్ తప్పనిసరిగా ఓడిపోవాల్సి ఉంది.

# ఆర్థిక వ్యవస్థ పురోగతికి ఫండ్స్ కీలకం..

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** భారతదేశం మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ 1963లో పార్లమెంట్ చట్టం ద్వారా యూనిట్ ట్రస్ట్ ఆఫ్ఇండియా (యుటిఐ) ఏర్పాటుతో ప్రారంభమైంది. యుటిఐ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నియంత్రణ పర్యవేక్షణలో పని చేస్తుంది. 1978లో యుటిఐ ఆర్‌బిఐ నియంత్రణ నుంచి వేరు చేశారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నియంత్రణ, పరిపాలనా బాధ్యతలను చేపట్టింది. యుటిఐ ప్రారంభించిన మొదటి పథకం యూనిట్ స్కీమ్ 1964. 1988 చివరి నాటికి యుటిఐ నిర్వహణలో ఆస్తులు మొత్తం రూ.6,700 కోట్లుగా ఉన్నాయి. 1987లో ప్రభుత్వ రంగ బ్యాంకులు, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు మార్కెట్‌లోకి ప్రవేశించడంతో ప్రభుత్వ రంగ మ్యూచువల్ ఫండ్‌లు ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్ యుటిఐ ఎక్స్‌టెర్నల్ మొదటి మ్యూచువల్ ఫండ్. ఇది జూన్ 1987లో స్థాపించారు. తర్వాత కాన్ బ్యాంకు మ్యూచువల్ ఫండ్, పంజాబ్ నేషనల్ బ్యాంకు మ్యూచువల్ ఫండ్ 1989, ఎల్ఐసి కూడా తన మ్యూచువల్ ఫండ్‌ను జూన్ 1989లో ప్రారంభించింది. జిఐసి డిసెంబర్ 1990లో ప్రారంభించింది. 1993 చివరి నాటికి మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ ఎయుఎం రూ.47,004 కోట్లకు పెరిగింది. 1992లో సెబి ఏర్పడడం భారతీయ సెక్యూరిటీల మార్కెట్‌కు ఒక ముఖ్యమైన మైలురాయిగా మారింది. ఇది పెట్టుబడిదారులకు నియంత్రణ, రక్షణను అందిస్తుంది. 1993లో సెబి తన మొదటి మ్యూచువల్‌ఫండ్ నిబంధనలను ప్రవేశపెట్టింది. ఇది ప్రైవేట్ రంగ మ్యూచువల్ ఫండ్‌లను మార్కెట్లోకి ప్రవేశించడానికి అనుమతించింది. కొఠారి పయనీర్, తర్వాత ఫ్రాంక్లిన్ టెంపుల్టన్‌తో విలీనమైంది. ఇది జులై 1993లో నమోదు చేసిన మొదటి ప్రైవేట్ రంగ మ్యూచువల్ ఫండ్. ఇది భారతీయ పెట్టుబడిదారులకు మరింత విభిన్నమైన మ్యూచువల్ ఫండ్ ఆఫర్‌లను అందించింది. జనవరి 2003 నాటికి పరిశ్రమలో రూ.1,21,805 కోట్ల ఎయుఎం నిర్వహించే 33 మ్యూచువల్ ఫండ్‌లున్నాయి. యుటిఐ మాత్రమే రూ.44,541 కోట్లను నిర్వహిస్తోంది. ఫిబ్రవరి 2003 లో యూనిట్ ట్రస్ట్ ఆఫ్ఇండియా చట్టం రద్దుచేశారు. యుటిఐ రెండు సంస్థలుగా విభజించారు. సెబి నిబంధనల కిందకు వచ్చిన యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యుటిఐ మ్యూచువల్ ఫండ్ నిర్దిష్ట అండర్ టేకింగ్‌గా మారింది. ఈ దశలో అనేక ప్రైవేట్ సెక్టార్ ఫండ్స్ విలీనం కావడంతో పరిశ్రమలో గణనీయ మైన ఏకీకరణ జరిగింది. 2008-09 ప్రపంచ ఆర్థిక సంక్షోభం పరిశ్రమను ప్రతికూలంగా ప్రభావితం చేసింది. పెట్టుబడిదారుల నష్టాలకు దారితీసింది. 2009లో సెబి ప్రవేశ భారాన్ని రద్దు చేయడం పరిశ్రమను మరింత కష్టతరం చేసింది.





# రూ.58,711 కోట్లను ఉపసంహరించుకున్న ఎఫ్‌పిఐలు

**ముంబై, అక్టోబరు 13:** దేశీయ ఈక్విటీల్లో విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులను క్రమంగా తగ్గించుకుంటున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ వాతావరణం, ముడి చమురు ధరల పెరుగుదల ఒత్తిళ్ల మధ్య ఎఫ్‌పిఐలు పెద్ద ఎత్తున నిధులను దేశీయ మార్కెట్ల నుంచి ఉపసంహరించుకున్నారు. అక్టోబర్ ప్రారంభం నుంచి విక్రయాలే భారీగా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఎఫ్‌పిఐలు ఏకంగా రూ.58,711 కోట్లను వెనక్కి తీసుకున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఘర్షణ వాతావరణం మార్కెట్లో అనిశ్చితిని పెంచాయి. దీంతో ఎఫ్‌పిఐలు భారత్ మార్కెట్ పట్ల అప్రమత్తతో వ్యవహరిస్తున్నారు. మరోవైపు భౌగోళిక రాజకీయ సంక్షోభం మధ్య బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర అక్టోబర్ 10 నాటికి 79 డాలర్లకు చేరింది. ఇక చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయి. అలా అక్టోబర్ 1 నుంచి 11 మధ్య విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.58,711 కోట్లను వెనక్కి తీసుకున్నారు. దీంతో పెట్టుబడుల ఉపసంహరణ ఏకంగా తొమ్మిది నెలల గరిష్టానికిచేరింది. ఈ యేడాది జనవరిలో రూ.25,744 కోట్ల విలువైన పొజిషన్లను విక్రయించిన ఎఫ్‌పిఐలు, ఫిబ్రవరిలో రూ.1539 కోట్లు, మార్చిలో రూ.35,098 కోట్లు నికరంగా పెట్టుబడి పెట్టాయి. మళ్లీ ఏప్రిల్ నెలలో రూ.8,671 కోట్లు, మే నెలలో రూ.25,586 కోట్లు చొప్పున నిధులను వెనక్కి తీసుకున్నాయి.



# వాణిజ్యం

# సెకండ్ హ్యాండ్ కార్లకు పెరుగుతున్న డిమాండ్..

**ముంబై, అక్టోబరు 13:** దేశంలో కార్ల మార్కెట్ వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు చిన్న నగరాల్లో ఉపయోగించిన సెకండ్ హ్యాండ్ కార్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఈ కార్లకు 100శాతం లోన్, వారంటీ, సర్వీసింగ్ వంటి సౌకర్యాలతో వస్తాయి. సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్‌ను పర్యవేక్షించే సంస్థ మోర్డోర్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం, భారతదేశంలో ఉపయోగించిన కార్ల మార్కెట్ దాదాపు రూ.2.64 లక్షల కోట్లుగా ఉంది. ఇది రాబోయే సంవత్సరాల్లో 16శాతం వృద్ధితో దాదాపు రూ.5.34కు చేరుకుంటుంది. హ్యుండాయ్,మారుతి సుజుకి, రెనాల్ట్ కార్లు యూజ్డ్ కార్ మార్కెట్‌లో బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ మోడల్స్ అన్నీ హ్యాచ్‌బ్యాక్ కార్లు. చాలా మంది వినియోగదారులు హ్యుండాయ్ గ్రాండ్ ఐ10, మారుతి స్విఫ్ట్, బాలెనోలను కొనుగోలు చేయడానికి ఇష్టపడతారు. అయితే రెనాల్ట్ క్విడ్ కారుకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉపయోగించిన కార్ల కోసం పెరిగిన డిమాండ్ కారణంగా కొత్త కార్ల అమ్మకాలు మందగించాయని నివేదికలు చెబుతున్నాయి. అయితే ఉపయోగించిన కార్ల డిమాండ్‌ను చూసి ట్రెండ్ నిపుణులు ఆశ్చర్యపోయారు. కార్స్ 24 నివేదిక ప్రకారం, ఆగ్రా, కోయంబత్తూరు, నాగ్‌పూర్, వడోదర వంటి నగరాల్లో వాడిన కార్ల డిమాండ్ గత యేడాదితో పోలిస్తే 25 శాతం పెరిగింది. కారు డాక్యుమెంట్లు, కండిషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. ఛాసిస్, ఇంజిన్ నంబర్‌లు సరిపోతున్నాయో లేదో కూడా తనిఖీ చేయండి. మీరు బీమా పత్రాలు మొదలైన వాటిని కూడా తనిఖీ చేయవచ్చు. వీలైతే కారు ఫిల్టర్‌లను కూడా తనిఖీ చేయాలి. కారు పరిస్థితిని బాగా అర్థం చేసుకోవడానికి దాని పెయింట్, కండిషన్‌ను మాత్రమే తనిఖీ చేయడమే కాదు, కారు ఇంజిన్ మొదలైన వాటిని కూడా తనిఖీ చేయాలి. కారు ఇంజిన్ తనిఖీ చాలా ముఖ్యం. దీని కోసం మీరు మెకానిక్ సహాయం తీసుకోవచ్చు. సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేసే ముందు అది పాత కారు అని గుర్తుంచుకోవాలి. దాని ఇంజిన్‌లో కూడా సమస్యలు ఉండవచ్చు. అందుకే కొన్ని కిలోమీటర్లు డ్రైవింగ్ చేయడం ద్వారా కారును పరీక్షించడం అవసరం.



# ఐసిఐసిఐ క్రెడిట్ కార్డ్ కొత్త రూల్స్

**ముంబై, అక్టోబరు 13:** ఐసిఐసిఐ బ్యాంకు తన క్రెడిట్ కార్డు నియమాలలో గణనీయమైన మార్పులు చేసింది. వివిధ కార్డ్ కేటగిరీల్లో రివార్డు పాయింట్‌లు, లావాదేవీల రుసుములు, ప్రయోజనాల్లో ఈ మార్పులు ఉన్నాయి. కొత్త నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయి. బీమా, యుటిలిటీ బిల్లులు, ఇంధన సర్‌ఛార్జ్‌లు, కిరాణా కొనుగోళ్లపై ప్రయోజనాలను తగ్గించడమే కాకుండా విమానాశ్రయ లాంజ్‌లను ఉపయోగించడం కోసం ఖర్చు పరిమితిని కూడా ఐసిఐసిఐ బ్యాంకు రెట్టింపు చేసింది. కొత్త మార్పుల గురించి తెలియచేస్తూ ఐసిఐసిఐ బ్యాంకు తన క్రెడిట్ కార్డు కస్టమర్లను మెసేజ్‌లు పంపింది. క్రెడిట్ కార్డు వినియోగానికి సంబంధించి బ్యాంకు అనేక నిబంధనలను మార్చింది. క్రెడిట్ కార్డుల ద్వారా స్కూల్, కాలేజీ ఫీజులు చెల్లించే లావాదేవీల రుసుమును కూడా పెంచింది. కొత్త నిబంధనలు బ్యాంకు క్రెడిట్ కార్డులన్నింటికీ వర్తిస్తాయి. కొత్త నిబంధనల ప్రకారం, క్రెడ్, పేటీఎం, చెక్, మొబిక్విక్ వంటి థర్డ్ పార్టీ చెల్లింపు యాప్‌ల ద్వారా ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్ కార్డులను ఉపయోగించి పాఠశాల, కళాశాల ఫీజులు చెల్లించినట్లయితే, ఒకశాతం లావాదేవీ రుసుము వసూలు చేస్తారు. ఈ రుసుమును నివారించాలనుకుంటే నేరుగా పాఠశాల/కళాశాల వెబ్‌సైట్‌లో, పిఒఎస్ మెషీన్ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. బ్యాంకు లావాదేవీల రుసుములను పెంచడమేకాకుండా అనేక ప్రయోజనాలను తొలగించింది.



# ఉద్యోగులకు కార్లు..బైక్‌లు గిఫ్టులు

**చెన్నై, అక్టోబరు 13:** చెన్నైకి చెందిన ఓ సంస్థ ఉద్యోగులకు దసరా ధమాకా దక్కింది. కంపెనీ అభివృద్ధికి కృషి చేసిన ఉద్యోగులకు ఆ సంస్థ యాజమాన్యం ఏకంగా కార్లు, బైకులు బహుమతిగా అందచేసింది. చెన్నైకి చెందిన టీమ్ డీటెయిలింగ్ సొల్యూషన్స్ సంస్థ ఈ కీలక నిర్ణయాన్ని అమలు చేసింది. కంపెనీని మరింత విజయపథంలోకి నడిపించేలా ఉద్యోగులను ప్రోత్సహించేందుకు వారికి ఈ గిఫ్ట్‌లను అందించినట్లు టీమ్ డీటెయిలింగ్ సొల్యూషన్స్ సంస్థ తెలిపింది. 28 మందికి కార్లు, 29మంది ఉద్యోగులకు మోటార్ సైకిళ్లు అందించింది. కార్లలో హ్యుండాయ్, టాటా, మారుతి సుజుకి, మెర్సిడెస్ బెంజ్ కంపెనీలకు చెందినవి ఉన్నాయి. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ కన్నన్ మాట్లాడుతూ, కంపెనీని అభివృద్ధిలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో ఈ గిఫ్ట్‌లను అందించినట్లు తెలిపారు. ఉద్యోగులే తమకు విలువైన ఆస్తి అని చెప్పిన ఆయన, కంపెనీలో మొత్తం 180 మంది పని చేస్తున్నారని వెల్లడించారు. వారిలో చాలా మందికి కార్లు, బైక్ కొనుగోలు చేయాలన్న ఆశ ఉంటుందని, ఆ కల నెరవేర్చేందుకు వీటిని బహుమానంగా అందించినట్లు చెప్పారు. కంపెనీ అందించిన కార్లు, బైక్ కంటే ఇంకా మంచి వాహనం కొనుగోలు చేయాలని ఉద్యోగికి అనిపిస్తే మిగిలిన మొత్తం చెల్లించి కొనుగోలు చేసుకునే అవకాశాన్ని కూడా ఉద్యోగులకు కల్పించినట్లు తెలిపారు. వివాహ వేడుకకు సాయం కింద రూ.50వేలు చెల్లించే వాళ్లమని, ఈ యేడాది నుంచి ఆ మొత్తాన్ని రూ.లక్షకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. సాధారణంగా ఏ కంపెనీ అయినా సరే పండుగలు, వార్షికోత్సవాల కానుకగా కొంత మొత్తం బోనస్ ఇస్తుంది. మరికొన్ని కంపెనీలు అయితే స్వీట్స్‌తో సరిపెట్టే స్తాయి. అయితే చెన్నైలోని ఈ సంస్థ అందరిని ఆశ్చర్యపరుస్తూ కార్లు, బైక్‌లు అందించడాన్ని చూసిన ఇతర కంపెనీల ఉద్యోగులు తమకు కూడా ఇలాంటి భారీ బహుమతులు దక్కితే బాగుండనుకుంటూ టీమ్ డీటెయిలింగ్ సొల్యూషన్స్ సంస్థ నిర్ణయన్ని అభినందిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14